# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com






సంపుటి:13 | సంచిక:191 | బుధవారం | డిసెంబర్ 04, 2024 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :10 | వెలరూ 5/-

published from Vijayawada, Ananthapuramu, Kadapa Circulated at AndhraPradesh & Telangana


# ప్రెస్ క్లబ్ లను.. గబ్బు పట్టించారా.. పట్టిస్తున్నారా..?

(రామ మోహన్ రెడ్డి,సంపాదకులు)

ప్రెస్ క్లబ్ అనేది వార్తలను సేకరించి వాటిని ప్రజలకు అందించే వారికి వృత్తిపరంగా నిమగ్నమైన పాత్రికేయులు,పత్రికల పనిచేసేవారి కోసం ఏర్పాటు చేయబడ్డది.అంటే పాత్రికేయ వృత్తిలో ఉన్న ప్రతి ఒక్కరికి సభ్యత్వం కలిగి అక్కడ సభ్యులు గా చెలామణి అవుతూ ఎవరి కార్యక్రమాలు వారు చేసుకుంటూ సమాజ హితం కోసం పనిచేసే ఇదిలో ఒక భాగంగా చెబుతారు. కానీ ఇది ఫలానా వారికే మాకు ఇష్టమొచ్చినట్లు ఉంటాము ..మాకు అనుకూలం గా ఉన్నవారికే అంటే కుదరదు.ఎందుకంటే ప్రెస్ క్లబ్ అనేసి ఏ ఒక్కరి జాగీరు కాదు.ప్రజాస్వామ్య ములో ప్రతి వ్యవస్థ కు ఒక పద్ధతి ఎలా ఉంటుందో అదే పద్ధతి ఇక్కడ కూడా ఉంటుంది.ప్రపంచంలో ఉన్న అందరి లోపాలు ఎత్తి చూపి ఆదర్శ పురుషుల లాగా ఉన్న మనము మనలో ఉన్న లోపాలను కూడా సవరించుకుని ముందుకు వెళ్లాలన్నది సహజ న్యాయం.అయితే ఈ సహజ న్యాయం అన్నది వారి వారు సహచ రులకు మాత్రమే అంటూ ఇతరులకు అన్యాయం గురిచేసే స్థాయికి దిగజారి పోయి ఈ ప్రెస్ క్లబ్ లను గబ్బుపట్టించి గోడ మీద కూర్చుని గావుకేకలు వేస్తుంటే గమనిస్తున్న వారు గొడవలు చేసి స్థాయికి పాత్రికేయ వృత్తిని దిగజార్చి వేస్తున్నారు.




మిగతా 2లో

-అది అందరి సొత్తా..
కొందరి సొత్తా..
-కొందరిదేనని ఎందుకు
చెప్పలేక పోతున్నారు ..
-అందరిదీ అయితే అందులో
సభ్యత్వం ఎందుకివ్వలే..
-అనాధిగా అలవాటు పడ్డారుగా..
-అప్పుడంటే కొందరే
ఉన్నారు...కుమ్మేశారు..
-ఇప్పుడు అందరూ
ఉన్నారు...అన్యాయాలు
చూడలేకున్నారు..
-ప్రభుత్వమెందుకు
ఉదాసీనంగా ఉందో..
-ఈ నాయకులే ప్రభుత్వాన్ని
శాసిస్తున్నారా..
-మీటింగ్ లకు వెళ్ళొద్దని
బెదిరింపు లెందుకు..
-భయమా... లేక గుట్టు
బట్టబయలు అవుతుందనా..
-ఇంకెన్నాళ్లీ దాపరికం..
-ఇంకెంత కాలం ఈ అరాచకం..
-పరాయి పాలనలో ఈ పాట్లు
పడాల్సిందేనా..
-పొరుగు రాష్ట్రాల పెత్తనమే
ఉండాలా..
-ఏ ఇక్కడ పాలేగాళ్ళు
లేరా...అంత పౌరుషం లేదా..
-మీరేమి జర్నలిస్టులు రా
అయ్యా..
-ఇదేనా మీ జర్నలిజం ..
-ఛీ.. ఛీ.. ఏమిటీ ఈ
చీత్కారాలు...
-సిగ్గుపడండి ఇకనైనా..
-సర్దుబాటు చేసుకోండి ఇకపై...



## అమరావతి పనులకు మళ్లీ టెండర్లు... సర్కారు కీలక నిర్ణయం

అమరావతిలో ఆగిన పనులపై ఇంజినీర్లతో కమిటీ వేశామన్న మంత్రి నారాయణ

కమిటీ నివేదిక మేరకు పాత టెండర్లు రద్దు చేస్తున్నట్టు వెల్లడి

డిసెంబరు చివరి నాటికి కొత్త టెండర్లు పిలుస్తామని వివరణ

జనవరి నుంచి పనులు ప్రారంభం!

మూడేళ్లలో అమరావతి పూర్తయ్యేలా కార్యాచరణ

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- రాజధాని అమరావతి నిర్మాణానికి సంబంధించి, రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ కీలక ప్రకటన చేశారు. అమరావతి పనులకు మళ్లీ టెండర్లు పిలవాలని నిర్ణయించినట్టు వెల్లడించారు. అమరావతిలో ఆగిన పనులపై ఇంజినీర్లతో కమిటీ వేశామని చెప్పారు. కమిటీ నివేదిక మేరకు టెండర్లు రద్దు చేసి, మళ్లీ పిలిచేందుకు నిర్ణయం తీసుకున్నట్టు వివరించారు. మిగతా 2లో

## జల్ జీవన్ మిషన్ ఆలస్యం.. చంద్రబాబు ఆగ్రహం

-సీఎం చంద్రబాబు అధ్యక్షతన క్యాబినెట్ సమావేశం
-వివిధ ప్రభుత్వ పాలసీలకు మంత్రివర్గం ఆమోదం
-బియ్యం అక్రమ రవాణా అంశంపై చర్చ



2

సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఏపీ క్యాబినెట్ సమావేశం ముగిసింది. పలు రంగాల్లో ప్రభుత్వ విధానాలకు ఈ సమావేశంలో ఆమోదం తెలిపారు. ఏపీ మారిటైమ్ పాలసీ, టెక్స్ టైల్స్ గార్మెంట్ పాలసీ, ఐటీ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్స్ పాలసీ (4.0)లకు రాష్ట్ర మంత్రివర్గం పచ్చజెండా ఊపింది. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం, తాగునీటి శాఖ మంత్రి పవన్ కల్యాణ్ కూడా మాట్లాడారు. జల్ జీవన్ మిషన్ ను ఏపీ సద్వినియోగం చేసుకోవడంలేదని ఢిల్లీలో కూడా చెప్పుకుం టున్నారని వెల్లడించారు. అధికారుల ఉదాసీనత వల్లే ఈ పథకం ఆలస్యమవుతోందని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి నారా లోకేశ్ కూడా ఈ పథకంపై స్పందించారు. ఇది అందరికీ చేరువయ్యే భారీ ప్రాజెక్టు అని... దీన్ని మిషన్ మోడ్ లో ముందుకు తీసుకెళ్లడం ద్వారా అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చని స్పష్టం చేశారు.

## తిరుమలలో భక్తుల క్యూలైన్లను పరిశీలించిన టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు



భక్తులతో మాట్లాడిన టీటీడీ చైర్మన్

భక్తుల నుంచి సలహాలు, సూచనల స్వీకరణ

త్వరలోనే సమీక్షించి నిర్ణయం తీసుకుంటామని వెల్లడి

2

## "సీజ్ ద షిప్"... వైరల్ అవుతున్న పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు



## వైకల్యం శరీరానికే కానీ... సంకల్పానికి కాదు: జగన్


ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- అంతర్జాతీయ దివ్యాంగ దినోత్సవం సందర్భంగా వైసీపీ అధినేత జగన్ ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. వైకల్యం అనేది శరీరానికే కానీ... సంకల్పానికి కాదని జగన్ అన్నారు. ఆత్మస్థైర్యంలో తాము ఎవరికీ తీసిపోమని నిరూపిస్తూ అన్ని రంగాల్లో ముందుకు పోతున్న దివ్యాంగు లందరికీ ప్రపంచ దివ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలని ట్వీట్ చేశారు.

# ఈ మయాలోడి మాటల వెనుక...?

-ఆపదలో
ఆదుకుంటాననడం..
-ఆపై ఆస్తులు
రాయించుకోవడం
-ఫోన్ తీయలేదని పాయిజన్
బాటిల్ పంపడం ఏమిటో..
-పాడితే నాతోనే పాడాలి
లేదంటే...?
-కారు కొనిపెడతా...దత్తత
తీసికుంటా...ఆపై...?
-ఆ పది పాటల వెనుక ఉన్న
అంతర్యమేమిటీ...?
-పైకి బిడ్డలు ...లోన గాడిద
బుద్ధితో...
-మాయ లోడి మాటల వెనుక
ఉన్న వారెవరు...?
-ఈ మయాలోడి వెంట
తిరుగుతున్న తమ్ముడికి
కూడా...?
-ప్రాణం పోయిన పక్క సీట్లో
పాటలు పాడిందట...
-ఆహా ప్రాణం ఉన్నప్పుడు ఒక
మాట ...
పోయాక ఇంకొక మాట..
-నీ మాయ మాటలతో ఇంకెంత
మందిని ముంచుతావు..
-ఇదేనా నీ మనిషి జన్మ...
-పాటల మాంత్రికుడేనా...
ప్రాణాలు తీసే తాంత్రికుడు
కూడానా...
-అయితే ఇంకెంత మంది
ప్రాణాలు పోతాయో..
-కానులివ్వలేదని కథనాలు
రాస్తున్నారని కబుర్లా..
-ఈ కథనాలు తప్పయితే
తలదించుకుంటాం..
-నీ కానుల కోసం కక్కుర్తి
పడదీ కలం
-కపట వేషాలు ఒక్కొక్క
కథనంగా ...
-కళ్ళు తెరవాలి కళామాతల్లి
-అదే ఈ కలం కోరుకునేది..

(కృష్ణ సింధు, ప్రజాభూమి ప్రతినిధి,కల్చరల్)

వయసు నిండుతున్న ..నా మనసింకా పదహారేళ్ళ పసి ప్రాయమే నంటూ వయ్యారాలు వలక బోస్తూ అవే లేలేత ఆశలు...పసివాడనని చిలుక పలుకులు పలుకుతూ వంగిపోయే నడుము,కరిగిపోతున్న కాలం... తరిగిపోతున్న ఆయువును కూడా అపహాస్యం చేస్తూ పైకి మనోధైర్యాన్ని ప్రదర్శిస్తున్నట్లు నటిస్తూ కొత్త యవ్వనమేదో వరమిస్తున్నట్టు నా చేతిలో చేయివేసి చూడు అంటూ అక్షింతలు వేసి ఆశీర్వాదం పేరుతో ఆ తలపై ఈ తలపై చేతులు బెడుతూ నాతో కలిసి వస్తే నాకోట్లు నీకే నంటూ నచ్చిన కారును తీసుకో మంటూ నంగనాచి మాటలు చెబుతూ నాటకాలు వేస్తుంటే నవ్విపో తుంది రా నాట్యమయూరి.నీతో జతగా...నేను, నాతో జతగా నీవంటూ నీవు నా కోట్ల రూపాయలు కు క్యాషియర్ నీవు నా నోట్ల కట్టలకి నౌకరి అంటూ నలుగురికి చెప్పుకుంటూ చెప్పు నేస్తం..... మనసుకు లేనిది...మనకెక్కడుంది వృద్ధాప్యం...? భావాలకు లేనిది..మనకెక్కడిదీ కృత్రిమమైన పెద్దరికం...?ఆశలకు లేనిది...మనకెక్కడుంది మరణం....? అనుభూతులకు లేనిది...మనకెక్కడిదీ... అంతిమ అంకం...??? మిగతా 2లో



ప్రజాభూమి

## మరికొన్ని రోజులు వర్షాలే!

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఫెయింజల్ తుఫాన్ తీరం దాటినా దాని ప్రభావం మాత్రం ఆంధ్రప్రదేశ్ పై కొనసాగు తూనే ఉంది. శనివారం సాయంత్రం తుఫాన్ తీరం దాటింది. అయి తే, రాష్ట్రంలో మంగళవారం కూడా పలుచోట్ల వర్షం కురిసింది. ఒంగోలు, చిత్తూరు, గుంటూరు జిల్లాల్లో వర్షం బీభత్సం సృష్టించింది. రోడ్లు జలమ యంగా మారి వాహనాల రాకపో కలకు అంతరాయం కలుగుతోంది. ఒంగోలు లో బస్టాండ్ కూడలి, కర్నూల్ రోడ్డులో భారీగా వర్షపునీరు నిలవ డంతో వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఇక, చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో వాగుల ఉధృతి పెరిగింది. మద్దెలవంక వాగు ఉప్పొంగి ప్రవహిస్తుండడంతో దేవళంపేట - వెదురుకుప్పం ప్రధాన రహదారి పై వాహనాలు నిలిచిపోయాయి. బాపట్ల జిల్లాలోనూ పలు ప్రాంతాలు జలమ యంగా మారాయి.మరోవైపు, ఫెయింజల్ తుఫాన్ ప్రభావం తగ్గిందనుకునే లోపే వాతావరణ శాఖ ఏపీకి మరో హెచ్చరిక జారీ చేసింది. ఈ నెల 9 నుంచి 16వ తేదీ మధ్య బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని అంచనా వేసింది.

# ప్రెస్ క్లబ్ లను..గబ్బు పట్టించారా..పట్టిస్తున్నారా..?

మొదటిపేజీ తరువాయి

మరి ఆ గబ్బు పడుతున్న ప్రెస్ క్లబ్ లు అందరివా లేక కొందరివా అంటే అదేమిటి అందరిదీ అని అబద్ధపు కూతలు కుస్తూ కావాల్సిన వారిని కొందరినే చేర్చుకుని కోట్ల రూపాయల బకాయిలు కట్టకుండా ఉంటున్నారు.

అందరిదీ అంటే సభ్యత్వం ఎందుకివ్వడం లేదంటే కుంటి సాకులు చెబుతూ కాలాన్ని వెళ్లబుచ్చుతూ కాలక్షేపం చేస్తున్నారు.ఇందుకు గల కారణాలు లేకపోలేదు. ఒక నాడు జర్నలిజం లో విలువలతో కూడిన జర్నలిస్టులు వ్రేళ్ళమీద లెక్కపెట్టుకునే వారు.ఈనాడు జర్నలిజం ఒక వ్యాపారమై సందు ఒకరు తయారై సరుకు లేక సత్తాలేక చతికిల బడుతూ ఉన్నారు. ఆనాడు ఉన్న కొందరు అప్పటి ఏలుబడి రాజ్యం లో బాగానే ఏలుబడి సాగించారు. అన్ని చక్కదిద్దుకుని అందలమెక్కి ఆటలాడు తున్నారు ఆయితే కాలం మారినా నాటి పరిస్థితి నేడు లేదని తెలిసిన కోట్లు రూపాయల బకాయిలు ఉన్నాయని తెలిసి తమకంటే గొప్పవారు ఇకలేరనే భ్రమల్లో బ్రతుకు పాత్రికేయుల పరువు బజారుకీడు స్తున్నారు.

పత్రికొక్కటున్న పదివేల సైన్యము, పత్రికొక్కటున్న మిత్రకోటి, ప్రజలకు రక్ష లేదు పత్రిక లేనిచో... " అని చెప్పిఎడిటరైనవాడు బిడియము చూపుచో ధాటి తగ్గు వృత్తి ధర్మమందు, కడుపుకూటి రాత కక్కుర్తి రాతరా' అంటూ తోటి రచయిత లనూ, భావి సంపాదకులనూ హెచ్చరించి ముఖ్యంగా జర్నలిజం రంగంలోకి అడుగుపె ట్టేవారు నిజాయతీగా, నిర్భీతిగా ఉండాలని కోరిన పాత్రికేయుడు నార్ల పేరు పెట్టిన ప్రెస్ క్లబ్ లో ఆయన జీవితం లో అతి ముఖ్యమైన రోజును కూడా విస్మరించి ఉన్నారు విశాఖ ఘనులు.నిజము కప్పిపుచ్చి నీతిని విడనాడి స్వామి సేవ సేయు జర్నలిస్టు తార్చువాని కంటే తక్కువ వాడురా" అని కుండ బద్దలుగొ ట్టినట్లు చెప్పడం నార్లవారికే చెల్లింది.ఇక్కడ నిజము చెప్ప బోయిన నిజాలు రాయబోయిన బజారుకీడుస్తున్నారు ఇక్కడి బడుద్దాయిలు. ప్రధానంగా విజయవాడ నుండి మొదలై రాష్ట్ర వ్యాప్తంగా ఈ గబ్బు మొదలైనది.అనా ధిగా ఆగడాలు సాగించిన అస్మదీయ వర్గానికి అంతుపట్టని అవినీతి మరక అంటు కోవడం ఎక్కడలేని అహంకారం అవగించడ ముతో ఆయా ప్రాంతాల పాత్రికేయులు అలుపెరగని పోరాటానికి సిద్ధమవుతున్నారు. అయితే అందరి బొక్కలు వెతికి కథలు కథలుగా రాసేవారి అసలైన కథ ఏమిటంటే ఈ అస్మదీయ సామ్రాజ్యాన్ని పాలించే ది అవతలి రాష్ట్రం వారే.అక్కడే గుర్తింపు ఉంది తప్ప అసలైన స్థానములో లేదు.

తాము అస్మదీయులం తాము తలుచుకుంటే అంతా తలకిందులు చేస్తామని అనుకుంటూనే ఇవతలి రాష్ట్రంలో ఏమాత్రం గుర్తింపు లేని వారు అనేక రకాల కుయుక్తులు చేస్తున్నారు. వీరిని కాదని ఏ యూనియన్ బలోపేతం కాకుడదని చేసే కుట్రలు అన్ని ఇన్ని కావు.ఎవరు ఆ మీటింగ్ లకు వెళ్ళొద్దని హుకుం జారీ చేయడం వీరి నైజం గా మారింది. అసలు వీరి జమానాలో ఉన్న సభ్యుల జాబితా చూస్తే సంభ్రమాచార్యానికి గురికావాల్సిందే.

కార్మిక చట్టాల ప్రకారం సభ్యులు ఎవరన్నది కూడా పట్టక పత్రికా సంపాదకు లను కూడా సభ్యులుగా చేర్చుకుని పబ్బం గడుపుకుంటూ ఉంటే ఇక ఈ ప్రెస్ క్లబ్ లు గబ్బు పట్టక ఇంకేమి అవుతాయో అన్నది అర్థం కాని ప్రశ్న.అందరి నీతి గురించి మాట్లాడే మనమే గురివింద సామేత మరిచినట్లు ఉండటం ఎంత వరకు సమంజసమొ ఈ అస్మదీయులకే అవగతం అవ్వాలి మరి.

# ఈ మయాలోడి మాటల వెనుక...?

మొదటిపేజీ తరువాయి

అంటూ అందరిలో నా ఆత్మ అంటూ కుటిల బుద్ధితో కపట వేశాలు వేస్తుంటే కాసులకోసం కక్కుర్తి పడిన వారు వీడి చేతిలో కాటికి పోయిన వారు ఎందరున్నారో మరి కొందరే బైటికి వస్తున్నారు.ఇతగాడి చిలుక పలుకులు విని చివరికి చితికి చేరితే ఆ చితిని కూడా చిన్నబోయే విధంగా చిల్లరి మాటలు మాట్లాడుతుంటే చిన్న బోతుంది ఈ చిత్రలోకం.ఛిద్రమవుతోంది ఈ చక్కటి ప్రపంచం. చరిత్రలో ఎందరో మహనీ యులు ,ముష్ఠి వారుకుడా కనుమరుగు కాకతప్పలేదు. కాకలు తీరిన వారు చివరికి కాటికే పోయారు తప్ప ఇంకొచోటికి వెళ్ళలేదు. పుట్టిన వాడు గిట్టక తప్పదు ..గిట్టిన వాడు పుడతారంటారు.. అది చూసిన వారు లేరన్నది సత్యం. పాటల మంత్రికుడైన పాపాల తాంత్రికుడైన చివరికి చితికి చేరక తప్పదు." కర్మణ్యేవాధికారస్తే మా ఫలేషు కదాచన |మా కర్మఫలహే తుర్భూః మా తే సంగో౽స్త్వకర్మణి || "నువ్వు కర్మ చేయడానికి మాత్రమేగానీ, ఆ కర్మఫలానికి అధికారివి కాదు ; ప్రతిఫలాపే క్షతో కర్మలను చేయకు ; అలాగని కర్మలు చేయడం మానకు అని గీతలో చెప్పబడింది. అయితే ఈ మయాలోడు కర్మా అకర్మలను ఆలోచన చేయకుండా కాసులతో ప్రతిదీ ముడిపెట్టి చివరికి బాంధవ్యాలు మరిచి కక్కుర్తి తో కాగితాలు రాయించుకుని కర్కశంగా ఆ కుటుంబాలను కష్టాల పాలు చేస్తుంటే కన్నీటి పర్యంతం అవుతున్నారు ఆ నిరుపేద కుటుంబాల వారు.దీనినే ఆపదలో ఆదుకోవడం అంటారు ఈ మాయలోడి తీరులో. ఈ ప్రపంచంలో పెద్ద ఆధ్యాత్మిక చింతనాపరుడని ప్రవచనాలు పలుకుతూ పాయిజన్ బాటిల్ పంపి తే ఎవరి ప్రాణాలను పణంగా పెట్టి పాడు పనులకు ఒడిగట్టారని అనుకోవాలి.పైకి బిడ్డ లోన గాడిద బుద్ది తో ఆశీర్వదాం పేరుతో అక్షింతలు వేసినట్లు ఆ తలమీద ఈ తలమీద చేతులు పెట్టి ఎవరిని చెడ్డ చేద్దామని తప్పుడు మాటలు మాట్లాడుతుంటే ఇక్కడ తప్పు ఎవరిదీ అన్నది ఆలోచన చేసేంత అసమాన్యులు ఉన్నా రా అన్నది అందరి మదిలో ఉన్న ప్రశ్న. ఇక ఈ మాయలోడి మాయకు ప్రత్యక్షంగా పరోక్షంగా బలైన వారు ఉన్నా...పోయిన ప్రాణం పక్క సీట్లో కూర్చుని పాటలు పాడుతుంటే అయ్యో ఇదేమిటి అని ఆచర్యపడాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెప్పడం చూస్తే అది నోరా లేక ఇంకెదయిన అయి ఉంటాదా అని అను మానం వ్యక్తమవుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఇవన్నీ చూస్తే ఇది ఒక మనిషి జన్మే నా అన్న ఆలోచన కలుగుతోంది.కాల మనే ఇది లో కపట వేశాలు ఒక్కొక్కటిగా బైటికి వస్తుంటే కాసులివ్వలేదని కథనాలు వస్తున్నాయని కారు కూతలు కూయడం చూస్తుంటే ఆ కనక దుర్గమ్మ కన్నెర్ర చేయక పోదా అన్న ఆవేదన కలుగుతోంది. ఇప్పటిక యినా కళామాతల్లి కళ్ళు తెరిచి కుటిల బుద్ధితో కళారంగం లో కీచులాటలు పెట్టి కుట్రలు చేయాలని చూసే వారి భరతం పట్టాలని కొందరు కళాభిమానులు కోరుకుం టున్నారు.

# జల్ జీవన్ మిషన్ ఆలస్యం..చంద్రబాబు ఆగ్రహం

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఆర్థిక పరిస్థితిని మెరుగుపర్చడానికి ఉద్దేశించిన కొన్ని పాలసీలకు కేబినెట్ ఇవాళ ఆమోదం తెలిపింది. ఐటీ అండ్ గ్లోబల్ కాంపిటేటివ్ సెంటర్స్ పాలసీ 2024-29కి కేబినెట్ ఆమోదం తెలిపింది. కోవర్కింగ్ సీర్స్ కు స్పేస్ ఏర్పాటు చేయడంతో పాటు వారికి రాయితీలు ఇచ్చేందుకు కేబినెట్ ఆమోద ముద్ర వేసింది.

ఏపీని ఐటీ హబ్ గా అభివృద్ధి చేయాలని, ఏటా చదువుకుని బయటికి వస్తున్న లక్షలాది మందికి ఉపాధి కల్పించేలా చూడాలని నిర్ణయించినట్లు మంత్రి పార్థసారథి తెలిపారు.వచ్చే ఐదేళ్లలో 10 వేల కోట్ల పెట్టుబడి లక్ష్యంగా 2 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించే విధంగా రూపొందించిన గార్మెంట్స్ పాలసీకి కేబినెట్ ఇవాళ ఆమోద ముద్ర వేసింది. పెట్టుబడిదా రుల్ని మూడు కేటగిరీలుగా విభజించి వారికి రాయితీలు కల్పిస్తామని మంత్రి పార్థసారథి తెలిపారు. ఏపీ మారిటైమ్ పాలసీ 4.0 ని కూడా కేబినెట్ ఇవాళ ఆమోదించింది. 975 కిలోమీటర్ల తీర ప్రాంతాన్ని లక్ష్యంగా తీసుకుని పోర్టులు, ఇతర మౌలిక సదుపాయాల కల్పన కోసం దీన్ని రూపొందించామన్నారు.

రాష్ట్రంలో ఓ మెగా షిప్ యార్డ్ ను నెలకొల్పేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు.పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో ఉద్దానం, పులివెందుల, డోన్ తాగునీటి ప్రాజెక్టుల ఏర్పాటు కోసం కేబినెట్ నిర్ణయం తీసుకుంది. రాష్ట్రానికి కేంద్రం కేటాయించిన ఇళ్లను పూర్తి చేయాలని కేబినెట్ మరో నిర్ణయం తీసుకుంది. ఆయుర్వేద, హోమియోపతి మెడికల్ ప్రాక్టీషనర్ రిజిస్ట్రేషన్ చట్ట సవరణకు కూడా కేబినెట్ ఆమోద ముద్ర వేసింది.

రియల్ టైమ్ గవర్నెన్స్ 4.0 అమలుకు కూడా మంత్రివర్గం ఆమోదించింది. వాట్సాప్ ద్వారా సర్టిఫికెట్లు ఇచ్చే విధానానికి కూడా అమలు చేయాలని నిర్ణయించింది. అమరావతి రాజధానిలో 11 వేల 471 కోట్లతో చేపట్టబోయే పనులకు నిన్న సీఆర్డీఏ ఆమోద ముద్ర వేసిన పనులకు కేబినెట్ ఇవాళ ఆమోదం తెలిపింది. గత వైసీపీ ప్రభుత్వంలో అమరావతి పనులు వదిలేయడం వల్ల రూ.286.74 కోట్ల నష్టం జరిగిందని కేబినెట్ తేల్చింది. గతంలో అమరావతి టెండర్లు పిలిచినప్పుడు వ్యాట్ గా ఉన్న పన్ను జీఎస్టీగా మారడంతో 452.35 కోట్లు పెరిగిందని మంత్రి నారాయణ తెలిపారు. గతంలో, ఇప్పటికీ రేట్లు పెరగడం వల్ల రూ.2500 కోట్ల మేర వ్యయం పెరిగిందన్నారు. న్యాయపరమైన, సాంకేతిక సమస్యల్ని దాటి ఈ నెలాఖరున అమరావతి టెండర్లు పిలిచే దశకు వచ్చామన్నారు.

వచ్చే నెల నుంచి పనులు మొదల వుతాయన్నారు. మరోవైపు కేబినెట్ భేటీలో పలు అంశాలపై సీఎం చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇందులో జల్ జీవన్ మిషన్ ఆలస్యంపై చంద్రబాబు అసంతృప్తి తెలిపారు. అధికారుల వల్లే ఈ పథకం రాష్ట్రంలో ముందుకెళ్లడం లేదన్నారు. ఈ సందర్భంగా మంత్రులు ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు అయినందున తమ పనితీరుపై నివేదికలు ఇవ్వాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

# జాతీయ రహదారి-44పై బ్లాక్ స్పాట్స్ పరిశీలన

-ఎన్ హెచ్ ఎ ఐ, ఆర్టీఏ అధికారులతో కలిసి పరిశీలించిన జిల్లా ఎస్పీ

-రాప్తాడు జంక్షన్ నుంచి వడియంపేట వరకు విజిట్ చేసి రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు చేపట్టాలని ఆదేశాలు

-జాతీయ రహదారిపై డ్రోన్లు ఆపరేట్ చేసి ప్రమాదాలకు కారణాలపై చూయించిన జిల్లా ఎస్పీ



ప్రజాభూమి బ్యూరో, అనంతపురము

అనంతపురం మీదుగా వెళ్తున్న జాతీయ రహదారి-44పై బ్లాక్ స్పాట్స్ ను జిల్లా ఎస్పీ పి.జగదీష్.. ఎన్ హెచ్ ఎ ఐ, ఆర్టీఏ అధికారులతో కలిసి పరిశీలించారు. మంగళవారం బ్లాక్ స్పాట్ ప్రాంతాలైన రాప్తాడు జంక్షన్, అయ్యవారిపల్లి క్రాస్, కక్కలపల్లి క్రాస్, తపోవనం కూడలి, శిల్పారామం సమీపంలోని బ్రిడ్జి, నారాయణ కళాశాల కూడళ్లలో పర్యటించారు. ఆయా ప్రాంతాల్లో అప్పుడప్పుడు జరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు కారణాలను సమీక్షించారు. అంతేకాకుండా.. జాతీయ రహదారిపై డ్రోన్లు ఆపరేట్ చేసి ప్రమాదాలకు కారణాలపై జిల్లా ఎస్పీ చూపించారు. రోడ్డు ప్రమాదాలు నియంత్రించేం దుకు ఎలాంటి పరిష్కారాలు, ముందస్తు జాగ్రత్తలు తీసుకో వాలో పలు సూచనలు చేశారు. అయ్యవారిపల్లి క్రాస్ వద్ద సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయా లని... అయ్యవారిపల్లి క్రాస్ నుంచి రాప్తాడు వరకు హైవేపై ఉన్న మీడియన్స్ క్లోజ్ చేసి వాటి స్థానాన ఐరన్ బ్యారికేడింగ్ చేయాలని ఎస్పీ సూచించారు. దీనివల్ల ద్విచక్ర వాహనదారులు హైవేపై రోడ్డు దాటకుండా వీలుంటుందన్నారు. తపోవనం కూడలి వద్ద సైన్ బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు, క్యాట్ ఐ స్, లైటింగ్, రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా ఎస్పీ గారితో పాటు డి.టి.సి వీరరాజు, అనంతపురం రూరల్ డీఎస్పీ టి.వెంకటేశులు, సి.ఐ లు వెంకటేష్ నాయక్, శ్రీహర్ష, శేఖర్, రఘుప్రసాద్, తదితరులు వెళ్లారు.



## తిరుమలలో భక్తుల క్యూలైన్లను పరిశీలించిన టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు

ప్రజాభూమిప్రతినిధి,తిరుమల:-

టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు తిరుమలలో భక్తుల క్యూలైన్లను పరిశీలించారు. భక్తులతో మాట్లాడి వారి నుంచి సలహాలు సూచనలు స్వీకరించారు. దీనికి సంబంధించిన వివరాలను ఆయన సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. "తిరుమలలో సామాన్య భక్తుల క్యూలైన్లను పరిశీలించాను. తొలుత ఏటీజీహెచ్ వద్ద ఉన్న స్లాటెడ్ సర్వదర్శనం ఎంట్రీ వద్ద పరిస్థితులను పరిశీలించాను. అనంతరం నారాయణగిరి షెడ్లను, దివ్యదర్శనం కాంప్లెక్స్ ను పరిశీలించాను. అక్కడ అమలవుతున్న విధానాల గురించి అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నాను. దాంతోపాటే, రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం క్యూలైన్ ను కూడా పరిశీలించి, భక్తుల నుంచి సూచనలు తీసుకున్నాను. త్వరలోనే దర్శన విధానాలపై సమగ్రంగా చర్చిస్తాం. సదుపాయాలు మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటాం" అని బీఆర్ నాయుడు వెల్లడించారు.

# అమరావతి పనులకు మళ్లీ టెండర్లు...

మొదటిపేజీ తరువాయి

రూ.11,471 కోట్లతో అమరావతిలో పనులు చేపట్టాలని నిర్ణయించినట్టు మంత్రి నారాయణ పేర్కొన్నారు. అమరావతిలో నిర్మించిన ఆస్తులకు గత ప్రభుత్వ హయాంలో రూ.286 కోట్ల మేర నష్టం వాటిల్లిందని అన్నారు. రహదారుల ధ్వంసం కారణంగా మరో రూ.150 కోట్ల నష్టం జరిగిందని తెలిపారు. ఇప్పుడు మళ్లీ టెండర్లు పిలవడం ద్వారా రూ.452 కోట్ల మేర అదనపు జీఎస్టీ భారం పడుతుందని వివరించారు. 014-19 మధ్య మిగిలిన పనుల విలువ రూ.7,391 కోట్లు అని మంత్రి నారాయణ వెల్లడించారు. టెండర్ల ద్వారా పనుల విలువ రూ.2,507 కోట్ల మేర పెరిగిందని... గత ప్రభుత్వం పనులు చేసి ఉంటే, ప్రస్తుత ప్రభుత్వంపై ఈ భారం తగ్గేదని అన్నారు. ఇక, ట్రంక్ రోడ్ల నిర్మాణానికి రూ.461 కోట్ల మేర ధర పెరిగిందని, అమరావతిలో 320 కిలోమీటర్ల మేర ప్రధాన రహదారులు, 1200 కిలోమీటర్ల మేర లేఅవుట్ రోడ్లు పూర్తి కావాల్సి ఉందని తెలిపారు. అసెంబ్లీ భవనం, హైకోర్టు భవనం, 5 పరిపాలనా భవనాలు, 3,600 అపార్ట్ మెంట్లు పూర్తికావాల్సి ఉందని మంత్రి నారాయణ వివరించారు. రాజధానికి సంబంధించి సాంకేతిక, న్యాయపరమైన అంశాలన్నీ పూర్తయ్యాయని, నెలాఖరులో అన్ని టెండర్లు పిలిచి వచ్చే నెలలో పనులు ప్రారంభిస్తామని చెప్పారు. మూడేళ్లలో పనులన్నీ పూర్తి చేసేలా కార్యచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. రాజధాని పనులకు గతంలో రూ.41 వేల కోట్ల మేర అంచనాలు రూపొందించామని, ఇప్పుడు ఆ పనులకు మరో 30 శాతం మేర అదనంగా ఖర్చవుతుందని అన్నారు.

## పులివెందుల కేంద్రంగా రేషన్ బియ్యం అక్రమ రవాణా జరుగుతోంది: మంత్రి మనోహర్ కు టీడీపీ ఎమ్మెల్సీ లేఖ

ప్రజాభూమిప్రతినిధి,పులివెందుల :-


BHUMIREDDY RAMAGOPAL REDDY
Member of Legislative Council
AMARAVATI.
Respected Sir,

పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కు టీడీపీ ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి లేఖ రాశారు. పులివెందుల కేంద్రంగా రేషన్ బియ్యం అక్రమ రవాణా జరుగుతోందని లేఖలో ఆయన పేర్కొన్నారు. పులివెందుల... అనంతపురం జిల్లా సరిహద్దులలో ఉండడంతో అక్రమ రవాణాకు, బియ్యం నిల్వలకు వీలుగా ఉంటుందన్న కారణంతో స్మగ్లర్లు దీన్ని తమ స్థావరంగా మార్చుకున్నారని వివరించారు. 2019 నుంచి గత ప్రభుత్వ హయాంలో స్మగ్లింగ్ కు పాల్పడినవారే, ఇప్పుడు కూడా స్మగ్లింగ్ చేస్తున్నారని రాంగోపాల్ రెడ్డి వివరించారు. వేంపల్లి, ముదిగుబ్బ ప్రాంతానికి చెందిన వైసీపీ నేతలు ఈ అక్రమ రవాణాలో కీలకంగా ఉన్నారని చెప్పారు. ముదిగుబ్బకు చెందిన వైసీపీ నేత మిత్రమనాయుడు గత ఐదేళ్లుగా రేషన్ బియ్యం అక్రమ రవాణాలో కీలక పాత్ర పోషించాడని తెలిపారు.ఒక్క పులివెందుల నియోజకవర్గంలోనే ఈ స్మగ్లర్ల ఆదాయం నెలకు రూ.1 కోటి వరకు ఉందని తెలిపారు. అధికార యంత్రాంగం ఈ తంతును చూసీచూడనట్టు వదిలేస్తోందని, చిన్న చిన్న కేసులతో సరిపెడుతున్నారని వివరించారు. బియ్యం అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి నాదెండ్లను కోరారు. పులివెందుల నుంచి అనంతపురం జిల్లాకు ఉన్న సరిహద్దులో నిఘా పెంచాలని విజ్ఞప్తి చేశారు. పులివెందుల ప్రాంతంలోని రైస్ మిల్లులు, బియ్యం గోడౌన్లపై నిత్యం నిఘా ఉంచాలని, అక్రమ రవాణా గురించి తెలిసినా పట్టించుకోని అధికారులపై చర్యలు తీసుకోవాలని రాంగోపాల్ రెడ్డి తన లేఖలో పేర్కొన్నారు.

## "సీజ్ ద షిప్"... వైరల్ అవుతున్న పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు

ఇటీవల కాకినాడ పోర్టులో పవన్ కల్యాణ్ చెకింగ్

స్టెల్లా అనే నౌకలో తనిఖీలు

రేషన్ బియ్యం తరలిపోతుండం పట్ల పవన్ ఆగ్రహం

"సీజ్ ద షిప్" అంటూ స్పాట్ లోనే ఆదేశాలు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కొన్ని రోజుల కింద కాకినాడ పోర్టులో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, రేషన్ బియ్యం అక్రమ తరలింపును గుర్తించారు. ఆయన కాకినాడ నుంచి ఆఫ్రికా వెళుతున్న స్టెల్లా అనే నౌకను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన నౌకలో పీడీఎస్ బియ్యం ఉన్నట్టు గుర్తించి "సీజ్ ద షిప్" అంటూ ఆదేశాలు జారీ చేశారు. పోర్టు ఉన్నది స్మగ్లింగ్ చేసుకోవడానికా... మీ బాస్ కు తెలుసా... ఎంత డేంజరస్ గేమ్ ఆడుతున్నాడో? ఇది జాతీయ భద్రతకు సంబంధించిన అంశం అంటూ నౌక సిబ్బందిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. గత మంత్రులకు భిన్నంగా స్పాట్ లోనే స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం ద్వారా పవన్ తన ప్రత్యేకతను చాటుకున్నారు. కాగా, పవన్ "సీజ్ ద షిప్" అంటూ చేసిన వ్యాఖ్యలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. దీనికి సంబంధించిన వీడియోలను జనసైనికులు, పవన్ అభిమానులు విపరీతంగా లైక్, షేర్ చేస్తున్నారు. అటు, పవన్ ఆదేశాలతో అధికార యంత్రాంగంలో కదలిక వచ్చింది. పవన్ ఆదేశాలతో రెవెన్యూ, పోలీసు, పౌరసరఫరాల శాఖ, పోర్టు, కస్టమ్స్ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ తాజాగా మల్టీ డిసిప్లినరీ కమిటీని ఏర్పాటు చేశారు.

ప్రజాభూమి

ఎన్టీఆర్ ,కృష్ణా జిల్లా .కాకినాడ/విశాఖ

# త్వరగా పనులు పూర్తిచేయండి

ప్రజాభూమి విజయవాడ:



51 డివిజన్లోని పితాని అప్పలస్వామి వారి వీధిలో సుమారు 23 లక్షల రూపాయలతో జరుగుతున్న కొండపైకి వెళ్ళు రోడ్డు మరియు కాలువల నిర్మాణ పనులను కార్పోరేటర్ మరుపిళ్ళ రాజేష్ పనులను పర్యవేక్షించి విఎంసి ఇంజనీరింగ్ అధికారులను మాట్లాడి స్థానిక ప్రజలకు ఇబ్బందులు లేకుండా వీలైనంత త్వరగా పనులను నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులకు కాంట్రాక్టర్లకు సూచించారు కార్పొరేటర్ మరుపిళ్ళ రాజేష్ గారితో పాటు విఎంసి అధికారులు సచివాలయం సిబ్బంది స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు

# అడ్డూరు నాయుడుబాబు సంస్మరణ సభలో పాల్గొన్న స్పీకర్

నర్సీపట్నం, పజా భూమి



దివంగత నాయకుడు నాగిరెడ్డి వెంకటరమణ (అడ్డూరు నాయుడు బాబు) నాల్గవ వర్ధంతి కార్యక్రమంలో గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పాల్గొన్నారు. మంగళవారం చోడవరం నియోజకవర్గం లోని అడ్డూరు గ్రామంలో వెంకటరమణ కుటుంబ సభ్యులతో కలిసి ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, అడ్డూరి నాయుడు బాబు సేవలు ఎనలేనివని కొనియాడారు. మండల అధ్యక్షుడి స్థాయి నుండి ప్రజానాయకుడిగా ఎన్నో పదవులు అందిపుచ్చుకుని ప్రజలకు నిస్వార్థ సేవలందించిన వ్యక్తి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి, కే.ఎస్. ఎన్. రాజు, పి. వి జి కుమార్, గ్రామ నాయకులు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే గణేష్ కు మాజీ ఉప ముఖ్యమంత్రి పరామర్శ

నర్సీపట్నం ప్రజాభూమి



ఇటీవల హైదరాబాద్ కిమ్స్ ఆసుపత్రిలో రోబోటిక్ హిప్ రీప్లేస్మెంట్ చికిత్స చేయించుకుని నర్సీపట్నంలోని ఆయన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ను మాజీ ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు మంగళవారం పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపముఖ్యమంత్రి తో పాటు సీనియర్ వైసీపీ నాయకులు రుత్తల ఎర్రాపాత్రుడు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసి పాత్రుడు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# విఎంఆర్ డి ఎ చైర్మన్ ప్రణవ్ గోపాల్ ను కలిసిన జనసేన నాయకులు

ప్రజాభూమి, నర్సీపట్నం



ఇటీవల వి ఎం ఆర్ డి ఏ చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన ప్రణవ్ గోపాల్ ను నర్సీపట్నం కి చెందిన ఉమ్మడి విశాఖ జిల్లా కార్యవర్గం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ, పార్టీ గెలుపు కోసం కృషి చేసిన ప్రతి కార్యకర్తను గుర్తించి కూటమి ప్రభుత్వం సముచిత స్థానం కల్పించడం ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికే సాధ్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఉమ్మడి జిల్లా జనసేన ఉపాధ్యక్షులు ఊడి చక్రవర్తి, జిల్లా కార్యదర్శి పంచాడ హరినాథ్, జిల్లా జాయింట్ సెక్రెటరీ అల్లాడ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు నివారణకు మహిళా పోలీసులు దృష్టి పెట్టాలి: నర్సీపట్నం డీఎస్పీ

ప్రజాభూమి నర్సీపట్నం



సమాజంలో జరుగుతున్న నేరాలు అరికట్టడానికి మహిళా పోలీసులు దృష్టి పెట్టాలని నర్సీపట్నం డిఎస్పీ మోహన్ సూచించారు. మహిళా సంరక్షణ కార్యదర్శులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సైబర్ నేరాలు, గంజాయి రవాణా విషయాలు తెలిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. మహిళలలో చైతన్యం తెచ్చే విధంగా పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో దిశా డిఎస్పీ శ్రీనివాసులు, సీఐలు రేవతమ్మ, గోవిందరావు పాల్గొన్నారు

**వైయస్సార్ పార్టీ నేత బదిరెడ్డి గోవింద్ ఆధ్వర్యంలో**

# ముద్రగడ గిరిబాబుని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు,కార్యకర్తలు

ప్రజా భూమి కిర్లంపూడి



ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా పార్టీ ఆ పార్టీ అధినేత జగన్మోహన్రెడ్డి మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభరెడ్డి తనయుడు ముద్రగడ గిరిబాబుని మంగళవారం నియమక పత్రం విడుదల చేయడంతో ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి శ్రేణులతో కిర్లంపూడి లోని ముద్రగడ నివాసం వద్ద కోలాహలం నెలకొంది .ఏలేశ్వరం నగర పంచాయతీ మూడో వార్డ్ కౌన్సిలర్ బదిరెడ్డి గోవింద్ బాబు ఆధ్వర్యంలో ఆయనని పలువురు వైసీపీ శ్రేణులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువ నేత గిరిబాబు నాయకత్వంలో ప్రత్తిపాడు నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తమ వంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బదిరెడ్డి గోవిందుతో పాటు యర్రవరం సర్పంచ్ బీశెట్టి అప్పలరాజు,ప్రత్తిపాడు సర్పంచ్ గుడాల విజయలక్ష్మి వెంకటరత్నం,అన్నవరం దేవస్థానం పాలక మండలి సభ్యులు దలే చిట్టిబాబు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శేరు కృష్ణ,గుల్లంపూడి గంగాధర్,యువ నాయకులు బీశెట్టి స్వామి,బుద్ధ గణేష్,శేఖర్, చిలకమర్తి వెంకటరమణ, చిలకమర్తి భాస్కర్ తదితరులు గిరిబాబుకి శుభాకాంక్షలు తెలియజేశారు

# 3.25 కోట్లతో తుని నియోజకవర్గంలో బీటీ రోడ్లు అభివృద్ధి :ప్రభుత్వ విఫ్ యనమల దివ్య వెల్లడి

ప్రజా భూమి తుని

తుని నియోజకవర్గానికి నిధుల మంజూరు పరంపర కొనసాగుతూనే ఉంది. ఎక్కడ ఏ సమస్య ఉందో ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకుని సంబంధిత అధికారులతో ప్రతిపాదనలు సిద్ధం చేయించి వాటికి ప్రభుత్వ విఫ్ యనమల దివ్య నిధులు వెనువెంటనే మంజూరు చేయిస్తున్నారు. ఈసారి బీటీరోడ్లకు మహర్దశ పట్టింది. తుని నియోజకవర్గంలోని బీటీ రోడ్ల అభివృద్ధికి 3కోట్ల 25 లక్షలు మంజూరు చేసామని ప్రభుత్వ విఫ్ యనమల దివ్య తెలిపారు. ఎన్ఆర్జీఎస్ కింద తొండంగి మండలంలో కోస్టల్ రోడ్డు నుంచి గడ్డి పేటకు 35 లక్షలు,కొత్త చోడిపిల్లిపేట రోడ్డుకు



35లక్షలు,పాతచోడిపల్లి రోడ్డుకు 70లక్షలు, హుకుం పేట రోడ్డు కు 60 లక్షలు కేటాయించామని ఆమె తెలిపారు. తుని రూరల్ మండలం ఎన్ సూరవరం నుంచి ఎన్ఎన్ పట్నం రోడ్డుకు 90 లక్షలు, కోట ఒనందూరు మండలం ఎస్ ఆర్ పేట నుంచి ఏఆర్ పేట రోడ్డు కు 15లక్షలు, అల్లి పూడి నుంచి గొలుగొండ పేట రోడ్డు కు 20 లక్షలు కేటాయించామని యనమల దివ్య తెలిపారు

# విభిన్న ప్రతిభావంతులకు అండగా న్యాయశాఖ12వ అదనపు జిల్లా జడ్జి వాసంతి

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో పిఠాపురం బీ విభిన్న ప్రతిభావంతులైన దివ్యాంగులకు అండగా న్యాయశాఖ ఉంటుందని పిఠాపురం 12వ అదనపు జిల్లా జడ్జి ఏ వాసంతి అన్నారు. అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవంలో భాగంగా పిఠాపురం భవిత కేంద్రంలో మానసిక వికలాంగులకు పిఠాపురం మండల న్యాయ సేవాధికారి సంస్థ ఆధ్వర్యంలో జిల్లా జడ్జి ఏ వాసంతి పండ్లు బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దివ్యాంగులకు ఎటువంటి అత్యవసర సమస్యలు ఎదురైన వాటిని పరిష్కరించే దిశగా న్యాయశాఖ వారికి అండగా ఉంటుందని ఆమె తెలిపారు. సమాజంలో మానసిక వికలాంగులను చిన్నచూపు చూసే ఎటువంటి వారైనా శిక్ష అర్హులన్నారు. ప్రతి ఒక్కరూ వారికి అండగా ఉంటూ వారికి చేయూతనివ్వాలని సూచించారు. కార్యక్రమంలో పిఠాపురం బార్ అసోసియేషన్ అధ్యక్షులు మేరుగ రాజారావు, సీనియర్ న్యాయవాది ఎస్ఎం అలీ, న్యాయవాదులు కే సత్యవాణి శ్రీ , బాదం ఈశ్వర్ బాబు, కొంగు నూకరాజు, శ్రీనివాస్,





మండల విద్యాశాఖ అధికారి కేతి నారాయణదాసు, పారాలీగల్ వాలంటీర్లు కొత్త రాంబాబు, టీ కామేశ్వరరావు, భవిత విద్యాసంస్థ అధ్యాపకులు బి రాజశేఖర్, కొండేపూడి శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగులని చులకన భావంతో చూడొద్దు

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలోస్థానిక భవిత కేంద్రంలోప్రపంచ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి మున్సిపల్ హై స్కూల్ ఓ బి ఎస్ ప్రధానోపాధ్యాయులు శ్రీ టి రమేష్ గారు అధ్యక్షత వహించగా, ఎంఈఓ 1 కె.శ్యాం బాబు , కేటి నారాయణదాసు ముఖ్య అతిధులుగా వ్యవహరించారు. కొండేపూడి శంకర్ రావు , పేరూరు సూరిబాబు గారు, సీసీఆర్టీ ప్రసాద్ గార్లు అతిథులుగా విచ్చేశారు. ఎంఈఓ శ్రీ శ్యాం బాబు మాట్లాడుతూ దివ్యాంగులను చులకన భావంతో చూడొద్దని,వారిచే అద్భుతాలు సృష్టించవచ్చున్నారు. మరో ఎంఈఓ శ్రీ నారాయణదాసు హెలెన్ కెల్లర్, స్టీఫెన్ హాకింగ్ వంటి ఎందరో దివ్యాంగులు అందరికి ఆదర్శం గా నిలిచారని వివరిస్తూ అందరిని ఆలోచింపజేశారు. పేరూరు సూరిబాబు (ఉమర్ అలీషా )శ్రీమతి కామేశ్వరి తరుపున 5000 రూపాయలు భవిత పిల్లలకు అందించారు. శంకర్రావు గారు మాట్లాడుతూ ఎటువంటి



అవసరం ఉన్న తాను ముందు ఉంటానని అన్నారు. భవితలో చదివి ఉన్నత స్థానానికి వెళ్లిన అల్లు రాజేష్ ను పెద్దలు సత్కరించారు. వివిధ ఆటల పోటీలలో పాల్గొన్న వారందరికీ బహుమతులు అందించారు. భవిత సిబ్బంది బండి రాజకుమార్ కె. ప్రసూన, పి. హైమావతి ఎం ఆర్ సి సిబ్బంది,విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# భజన గురువులకు సత్కారాలు

ప్రజా భూమి గండేపల్లి.

కార్తీక మాసం ప్రారంభం రోజు నుండి నెల రోజులు గ్రామంలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని రోజు ఉదయాన్నే భజన గురువులు వల్లభ శెట్టి బుజ్జి, రామ కుర్తి చిన్నబాబు, తెలగ రెడ్డి శ్రీనివాస్ మల్లేపల్లి గ్రామంలో నీల కుండీల తోట అదేవిధంగా బీసీ కాలనీ రామాలయం వద్ద నెల రోజులు భక్తి గీతాలతో వారి భజన బృందాలతో నగర సంకీర్తనలు చేశారు అయితే చివరి రోజు సోమవారం రాత్రి కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భజన గురువుల తో పాటు నగర సంకీర్తన కార్యక్రమాలు పాల్గొన్న భజన బృందాన్ని పూలమాలలు వేసి సాలు వాళ్ళు కప్పి సత్కరించారు, 20 సంవత్సరాలుగా భజన గురువులు ఆధ్వర్యంలో నగర సంకీర్తన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని దీంతో కార్తీక మాసం నెలరోజులు కూడా గ్రామమంతట శివనామస్వరలతో భక్తి పరవశంగా మారుతుందని భజన బృందానికి కమిటీ సభ్యులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమములో కంచర్ల వెంకటేశులు, తెలగ రెడ్డి భద్ర రావు ,ఇంటి సత్యనారాయణ ,వలబశెట్టి ఆదినారాయణ ,అక్కిరెడ్డి బాలాజీ కాసుపు అప్పారావు ,కొండేటి పెద్దకాపు, దార్లంక నూకరాజు తెలగ రెడ్డి ప్రకాష్ పాల్గొన్నారు





# ఘనంగా ప్రపంచ విభిన్న ప్రతిభవంతుల దినోత్సవం

ప్రజాభూమి గండేపల్లి.

గండేపల్లి మండలం మల్లెపల్లి గ్రామంలో గల భవిత కేంద్రం నందు ప్రపంచ విభిన్న ప్రతిభవంతుల దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల అభివృద్ధి అధికారి నాతి బుజ్జి మరియు మండల విద్యాశాఖ అధికారులైన సిహెచ్ నాయక్ , కే వెంకటరెడ్డి హాజరైనారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల అభివృద్ధి అధికారి మరియు మండల విద్యాశాఖ అధికారులు ఈ విభిన్న ప్రతిభావంతుల గురించి వివరించడం జరిగింది. అదేవిధంగా వారికి సమగ్ర శిక్షా ద్వారా ప్రభుత్వం అందించే సదుపాయాలు సౌకర్యాలు సద్వినియోగం చేసుకునివిద్యార్థులందరూ పాఠశాలలో నమోదు కావాల్సిందిగా తెలియజేశారు. ఆటల్లో గెలిచిన ఈ విభిన్న ప్రతిభవంతులకు బహుమతులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి విద్యార్థులు వారి



తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు సయ్యద్ అబ్దుల్ బారి ఉపాధ్యాయులు బి లవ కుమార్ లోవ ప్రకాశ రావు, లక్ష్మణ రావు,తాతబాబు పాల్గొన్నారు

# మత్తు పదార్థాలకు ప్రజలు బానిసలు కావద్దు

ప్రజా భూమి గండేపల్లి.

మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వై ఆర్ కె శ్రీనివాస్ అన్నారు. గండేపల్లి మండలం సూరం పాలెం గ్రామం లో మంగళవారం సబ్ ఇన్స్పెక్టర్ యు వి శివ నాగబాబు ఆధ్వర్యంలో గ్రామసభ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఐ వైఆర్ కే శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాల గురించి,దొంగ తనాల నివారణకు,రోడ్డు ప్రమాదాల నివారణకు,గ్రామం లో ఎవరూ కూడా ఏ విధమైన మోసాలకు గురికాకుండా చూడాలని, మత్తు పదార్థము లకు బానిసలు



కాకూడదని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు పోతుల మోహన్ రావు, టిడిపి నాయకులు పోసిన బాబురావు, కుంచే రామకృష్ణ,గళ్ళ కృష్ణ మాధవ్, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# నాతవరం మండలానికి అభివృద్ధి ప్రాధాన్యం: రూ. 14 కోట్ల రోడ్డు పనులకు శంకుస్థాపన

ప్రజాభూమి నర్సీపట్నం

నాతవరం మండలం శృంగవరం నుంచి గన్నవరం మెట్ట కాకినాడ జిల్లా సరిహద్దు వరకు రూ. 14 కోట్లతో చేపట్టే 4.3 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు గారు , అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ గారు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ ఐదు నెలల పరిపాలనలో నియోజకవర్గ అభివృద్ధికి రూ. 78.67 లక్షల నిధులు మంజూరు చేయించామని తెలిపారు.

శృంగవరం, ఎంబీపట్నం, మన్యపురట్ల, శరభవరం, గన్నవరం, ఏపీపురం గ్రామాల్లో రోడ్ల పనులకు రూ. 20 లక్షల చొప్పున నిధులు మంజూరు చేశామని, జంక్షన్ నుంచి మన్యపురట్ల జంక్షన్ వరకు రూ. 90 లక్షలు మంజూరు చేసినట్లు వెల్లడించారు. వైబీఅగ్రహారం నుంచి ఉప్పరగూడెం వరకు, ఉప్పరగూడెం నుంచి కాకరాపల్లి వరకు రోడ్డు నిర్మాణానికి రూ. 1.40 కోట్ల నిధులు కేటాయించినట్లు తెలిపారు.ఐదు నెలల్లో నాతవరం మండలానికి రూ. 21 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. ఎన్నికల వరకు పార్టీలకు అతీతంగా అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. ఈ నెల 8న జరగనున్న నీటి సంఘాల ఎన్నికల్లో విజయమే అభివృద్ధి పనులకన్నా ముందుందని తెలిపారు. నీటి సంఘాల ఎన్నికల్లో గెలిస్తేనే అభివృద్ధి పనులకు నిధులు అందుబాటులో ఉంటాయని స్పష్టం చేశారు.

తాండవ ఎత్తిపోతల కోసం రూ. 2,400 కోట్లు మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఈ నిధులతో సంఘం ఆధ్వర్యంలోనే పనులు జరుగుతాయని తెలిపారు.



రాజకీయాలకి దూరంగా ఉండి గ్రామాభివృద్ధి కోసం పరస్పర సహకారంతో ముందుకు సాగాలని సూచించారు.

పాల్గొన్నవారిలో ఆర్డీవో రమణ, టీడీపీ నాయకులు నానిబాబు, జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ రాజనా వీరసూర్యచంద్ర, బీజేపీ నాయకులు పాల్గొన్నారు. గాంధీనగరం వద్ద ఉన్న ప్రభుత్వం స్థలాన్ని పరిశ్రమల ఏర్పాటుకు ఉపయోగించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని స్పీకర్ కోరారు.

ప్రజాభూమి



# ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్&రిపోర్టర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షునిగా సోడిశెట్టి శాంత కుమార్ ఎన్నిక



ప్రజాభూమి ప్రతినిధి, ద్వారకాతిరుమల.

ఆంధ్రప్రదేశ్ రిపోర్టర్స్ అండ్ ఎడిటర్స్ యూనియన్ (ఏ పి ఆర్ ఈ యు) ఏలూరు జిల్లా కార్యవర్గ సమావేశము మంగళవారం నాడు, ద్వారకా తిరుమలలో జరిగినది. ఈ కార్యక్రమంలో మూడు దశాబ్దాల కాలంగా జర్నలిస్టుగా పని చేసిస్తున్న పర్ ఫెక్ట్ న్యూస్ ఇంగ్లీషు మరియు తెలుగు దినపత్రికల ఎడిటర్ సోడిశెట్టి శాంత కుమార్ ని ఏపిఆర్ఈయు ఏలూరు జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా ఏపిఆర్ఈయు రాష్ట్ర అధ్యక్షుడు చొప్పరపు సాంబశివ నాయుడు. శాంత కుమార్ కు నియామక పత్రాన్ని అంద చేశారు ఈ సందర్భంగా సాంబ శివ నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వాలకు ప్రజలకు మధ్య వారధిలా రాత్రింబవళ్ళు పనిచేస్తూ నిజాన్ని నిర్భయంగా తమ అక్షరరూపంలో నిగ్గుతేల్చేందుకు అహర్నిశలు శ్రమించే జర్నలిస్టులకు, సంపాదకులకు అండగా ఏ పి ఆర్ ఈ యు ఉంటుందని.,నిజాయితీగా నిబద్ధతతో పనిచేసే జర్నలిస్టుల సంక్షేమం ఈ యూనియన్ యొక్క ముఖ్య ఉద్దేశమని అన్నారుఉపాధ్యక్షుడు బుచ్చిబాబు మాట్లాడుతూ ఈ సంఘ అధ్యక్షుడు జర్నలిస్టుల హక్కుల కోసం అనేక మార్లు పోరాటం చేశారని,ఇప్పటికీ చేస్తూనే వున్నారని ఇలాంటి నాయకుడి వెంట నడవటం అదృష్టంగా భావిస్తున్నానని ఆయన అన్నారు.అదేవిధంగా యూనియన్ ప్రధాన కార్యదర్శి అడుసుమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ ఈ సంఘం యొక్క విధివిధానాలు, జర్నలిస్టుల ఐక్యత గురించి వివరించారు...ఏలూరు జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన శాంతకుమార్ మాట్లాడుతూ నా పై నమ్మకముంచి నాకు ఈ జిల్లా భాద్యతలు అప్పజెప్పిన రాష్ట్ర అధ్యక్షుడుకి కృతజ్ఞతలు తెలుపుతూ, జిల్లాలో నిత్యం జర్నలిస్టుల సంక్షేమానికి సమర్ధవంతంగా పనిచేస్తూ ఏ పి ఆర్ ఈ యు సంఘ బలోపేతానికి అనునిత్యం తనవంతు కృషి చేస్తానని తెలిపారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి కోటేశ్వర రావు, కమ్మిలి ప్రకాష్, కోయ శ్యామ్ ప్రసాద్ ,గెంజి కిరణ్ కుమార్,దండే దొర బాబు, అంబటి అంజిబాబు , నాగశ్రీనివాస్, నాయుడు జోగేశ్వర రావు, నందికొండ రామకృష్ణ, వేల్పుల సుందరంజిల్లాలోని పలువురు పత్రికా సంపాదకులు, జర్నలిస్టు లు పాల్గొని శాంతకుమార్ కు అభినందనలు

# హత్యాయత్నం కేసులో వ్యక్తి అరెస్ట్

ప్రజాభూమి,టి.నరసాపురం.

మండలంలోని రాజు పోతేపల్లి గ్రామానికి చెందిన నత్త నాగరాజు సోమవారం ఉదయం గ్రామంలోని సచివాలయానికి వెళ్లి వస్తుండగా అదే గ్రామానికి చెందిన గుమ్మల స్వామి నాగరాజును అడ్డగించి ఆపి కత్తితో తల మీద నరకగా బలమైన గాయం అవ్వడంతో చింతలపూడి ప్రభుత్వాసుపత్రికి తరలించారు వచ్చిన రిపోర్టర్ ఆధారంగా స్వామి పై కేసు నమోదు చేసి మధ్యాహ్నం ముద్దాయిని అరెస్టు చేసి చింతలపూడి కోర్టుకు తరలించగా రిమాండ్ విధించినట్లు జయ బాబు తెలిపారు ఈ హత్యకు ప్రధాన కారణం ఇంటి స్థలం విషయంలో పాత గొడవలను పురస్కరించుకొని ఈ హత్యయత్నానికి పాల్పడ్డాడని ఎస్సై తెలిపారు.

# ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

ప్రజాభూమి ప్రతినిధి, వి.ఆర్.పురం



మండల పరిధిలోని రేఖపల్లి గ్రామంలో ఉన్న ఎమ్మార్వో కార్యాలయం ఆవరణలో గల భవిత కేంద్రంలో గురువారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏ.ఎస్.డి.ఎస్ సంస్థ అధినేత,మాజీ బాలల హక్కుల కమిషన్ మెంబర్ వి.గాంధీ బాబు విచ్చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల స్థాయిలో భవితా సెంటర్ లో అందించే సేవల్ని దివ్యాంగ చిన్నారులు సద్వినియోగం చేసు కోనేటట్లు తల్లిదండ్రులు అవగాహన కల్గి ఉండాలన్నారు. అవయవలోపాన్ని మరచి, స్వశక్తితో గర్వంగా జీవించేందుకు ప్రయత్నించాలన్నారు. అనంతరం పిల్లలకు, స్వీట్, హాట్, బహుమాతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ సున్నం చంద్రరావు, ఐ.ఆర్.టి జ్యోతి, చందన ఎం.ఆర్.సి, స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# చిన జీయ్యర్ స్వామిచే పుస్తక ఆవిష్కరణ

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



స్థానిక జేఎన్టీయూ వద్ద ప్రముఖ చిత్రకారుడు మంచెం సుబ్రహ్మణ్యం శ్రీకూర్మం దేవాలయంలో శిథిలావస్థలో ఉన్న చిత్రాలను చిత్రీకరించిన పుస్తకాన్ని శ్రీశ్రీశ్రీ త్రిదిండి శ్రీమన్నారాయణ చిన జీయర్ స్వామి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుబ్రమణ్యం మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా శ్రీకూర్మం దేవాలయంలో సుమారు 300 సంవత్సరాల క్రితం గోడలపై చిత్రీకరించిన చిత్రాలు శిథిలావస్థలో ఉన్నాయని అన్నారు. ఉత్కల సంస్కృతి కి సంబంధించిన పట చిత్ర శైలిలో 42 చిత్రాలు ఉంటాయని అన్నారు. భవిష్యత్తు తరాలకు అందుబాటులో ఉండాలని ,మన సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించాలనే భావంతో ఆయా చిత్రాలను వివిధ రంగులలో తీర్చిదిద్దినట్లు తెలిపారు .దీనికి సంబంధించిన చరిత్రను ఆంధ్ర యూనివర్సిటీ ప్రొఫెసర్ ఎస్ శ్రీనివాస్ అందించారని సుబ్రమణ్యం తెలిపారు.

# స్కౌట్స్ అండ్ గైడ్స్ నూతన శాఖ ఏర్పాటు

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

జిల్లా పరిషత్ ఓరియంటల్ ఉన్నత పాఠశాల కాకినాడ నగరంలో గైడ్స్ నూతన శాఖ ఏర్పాటు చేయడం జరిగింది.32 మంది బాలికలతో యూనిఫామ్ లో గైడ్స్ కెప్టెన్ పి.పద్మ ఆధ్వర్యంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు సాయిబాబా అధ్యక్షతన ప్రారంభం అయిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత స్కౌట్ అండ్ గైడ్స్ జిల్లా సెక్రెటరీ సత్యనారాయణ హాజరై యూనిట్ సక్రమ నిర్వహణకు సలహాలు, సూచనలు అందించారు.జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఎస్ఎస్ బేగం ప్రతినెల పాఠశాలకు విచ్చేసి ట్రైనింగ్ ఇస్తానని ఈసందర్భంగా ఆమె తెలిపారు. ఏ ఎస్ ఓ సి రాఘవేంద్ర, ఉపాధ్యాయులు రామలక్ష్మి ,సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేయడం కోసం కొన్ని వర్గాలు ప్రయత్నం చేస్తున్నాయి

**డీఎస్పీ ఆధ్వర్యంలో యుద్ధ ప్రాతిపదికన ఎంక్వయిరీ**

ప్రజాభూమి, జీలుగుమిల్లి

కొయ్యలగూడెం మండలంలో విలేఖరి పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని పోలవరం శాసనసభ్యులు బాలరాజు అన్నారు. కూటమి ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేయడం కోసం కొన్ని వర్గాలు ప్రయత్నం చేస్తున్నారని అందులో భాగంగానే విలేకరి పై దాడి చేసి జనసేన పేరు చెప్పుంటారని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. ఎన్డీఏ పైన బురదజల్లే కార్యక్రమాలు కొంతమంది నెరవేస్తున్నారని ఇక వారి ఆటలు సాగవని ఆయన అన్నారు. ఎన్డీఏ కూటమి నియోజకవర్గంలో మహాశక్తిగా ఎదుగుతుందని ఆయన అన్నారు. ఏది ఏమైనా విలేకరుల పైన దాడులు జరగటం సోచినియం అన్నారు.

**డీఎస్పీ స్థాయి ఆధ్వర్యంలో ముమ్మర దర్యాప్తు**

పోలవరం డిఎస్పి ఆధ్వర్యంలో ముగ్గురు ఎస్ఐలు ఇద్దరు



సిఐలు సిబ్బందిని , విస్తృతమైన తనిఖీలు నిర్వహించి గుర్తించి ముద్దాయిలకు శిక్షపడేంతవరకు కొనసాగిస్తామన్నారు. క్షతగాత్రులనీ ప్రాంతంలో సెల్ టవర్ ను ఫోన్ సిగ్నల్స్ కూడా తీసుకొని కేసు దర్యాప్తుకు ముందడుగు చేసామని అన్నారు. ఇటువంటివి పునరావృతం కాకుండా పకడ్బంద్గా చర్యలు తీసుకుంటామని అన్నారు.

**సమన్వయ కమిటీలు ఈనెల 5 నుండి ప్రారంభం**

నియోజకవర్గంలోని అన్ని పార్టీల తో సమన్వయ కమిటీలు ఈనెల 5వ తేదీ నుండి ఏర్పాటు చేస్తున్నట్లు శాసనసభ్యులు బాలరాజు చెప్పారు. ఏడు మండలాలలో జనసేన, టిడిపి, బిజెపి పార్టీ నాయకులతో సమన్వయ కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. సమన్వయ కమిటీలతో రానున్న రోజులలో ముందుకు వెళ్తామని చెప్పారు. మండల పరిషత్ ఎన్నికలు, జిల్లా పరిషత్ ఎన్నికలు, పంచాయతీ ఎన్నికలు సమర్థవంతంగా కమిటీ ఆధ్వర్యంలో ముందుకు వెళ్తామని ఆయన చెప్పారు. ప్రజల సమస్యలు తనకు చెప్పితే తక్ష పరిష్కారం చూపుతున్నానని చెప్పారు. ఐ టి డి ఏ లో గ్రీవెన్స్ కార్యక్రమంలో ఫిర్యాదులు చేయాలని ప్రజలను కోరారు. సమన్వయ కమిటీతో ముందుకు వెళతాము అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి చాత్రాతి ప్రసాదు, జనసేన జిల్లా కార్యదర్శిపసుపులేటి రాము, జనసేన మండల అధ్యక్షుడు సిరి శ్రీను పాల్గొన్నారు.

# జాతీయ రహదారులకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టండి.

**కేంద్ర రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారుల శాఖా మంత్రి నితిన్ గడ్కరీకి విజ్ఞప్తి చేసిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్.**

ప్రజాభూమి ప్రతినిధి, ఏలూరు

ఏలూరు పార్లమెంటు పరిధిలో ఏలూరుజాతీయ రహదారులకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కేంద్ర రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారుల శాఖా మంత్రి నితిన్ గడ్కరీకి ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు దిల్లీలోని రవాణా భవన్ లో కేంద్ర రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారుల శాఖా మంత్రి నితిన్ గడ్కరీని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మంగళవారం కలిసి వినతి పత్రాలు అందజేశారు. ఎన్ హెచ్- 216, - 216 - 36, - 365 -16 పై అభివృద్ధి పనులు, సరైన రక్షణ చర్యలు కల్పించాలని కోరారు.

ఎన్ హెచ్ - 216 ఏ లోని రైల్వే ఓవర్ బ్రిడ్జి నుండి గుండుగొలను వరకు నిర్మించిన సర్వీస్ రోడ్ల వెంబడి లైటింగ్‌ను మెరుగుపరచాలని, ప్రమాదాలను నివారించడానికి పోలీసు పెట్రోలింగ్, ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను పెంచాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు.

ఉంగుటూరు నియోజకవర్గంలోని గుండుగొలను, భీమడోలు, కూరెళ్లగూడెం, పూళ్ల, కైకరం, చేబ్రోలు, నారాయణపురం, ఉంగుటూరు రెండు కిలోమీటర్ల మేర ఫ్లైఓవర్, సబ్ వేలను నిర్మించాలి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరారు..

బ్లైండ్ స్పాట్ బాధిత గ్రామాల ప్రజలు సర్వీసు రోడ్డుతో కలిగిన ఫ్లై ఓవర్లు నిర్మించాలని, భీమడోలు రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జిని అయ్యప్ప స్వామి గుడి వద్ద ఉన్న పుంతకు మార్చాలని, సాధ్యమైనంత వరకు ప్రత్యామ్నాయ మార్గాలు చూపించాలని ప్రజలు తనకు చేసిన విజ్ఞప్తులను ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మంత్రికి వివరించారు..

ఏడు బ్లైండ్ స్పాట్ వద్ద ఫ్లై ఓవర్లు లేదా సబ్‌వేల నిర్మాణం కోసం అంచనాలను సిద్ధం చేయడానికి సంబంధిత



అధికారులను ఆదేశించాలని ఎంపీ కోరారు.

తన విజ్ఞప్తులకు కేంద్ర రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారుల శాఖా మంత్రి నితిన్ గడ్కరీ స్పందించి అభివృద్ధి పనులు, సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు.

ఏలూరు జిల్లా కొత్తగూడెం, దెందులూరు మండలం సీతంపేట లో 2020-2023 మధ్యకాలంలో రోడ్డు పనులు చేపట్టినా, సరైన రక్షణ ఏర్పాట్లు లేకపోవడంతో, విద్యార్థులు, కూలీలు, 200 గ్రామాల ప్రజలు రహదారి దాటే క్రమంలో ప్రమాదాల బారిన పడుతున్నారని, గత రెండేళ్లలో 10 మంది మృత్యువాత పడగా 40 మంది గాయపడ్డారని, సమస్య తీవ్రతను ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మంత్రికి వివరించారు.

- ఖమ్మం నుండి దేవరాపల్లి ఎన్ హెచ్ 365 బిజీ గ్రీన్‌ఫీల్డ్ హైవే అభివృద్ధి నేపథ్యంలో సిహెచ్ 92o150 నుంచి 93o450 మధ్య ఉన్న పామాయిల్, ఇతర వ్యవసాయ ఉత్పత్తుల తరలించడానికి వీలుగా కనెక్టివిటీ రహదారిని నిర్మించాలని రైతుల తరపున ఎంపీ అభ్యర్థించారు..

ఏలూరు జిల్లా పరిధిలోని ఖమ్మం-దేవరపల్లి 365 బిజి నేషనల్ హైవే గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్ట్ వెంబడి సర్వీస్ రోడ్లు మంజూరు చేయాలని, ప్రతిపాదిత సర్వీస్ రోడ్లు నిర్మించాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మంత్రికి వివరించారు.

ఖమ్మం-దేవరపల్లి ఎక్స్‌ప్రెస్‌వే, నిర్మాణంలో ఉన్న 4-లేన్ యాక్సెస్-నియంత్రిత హైవే మరియు చింతలపూడి మండలం గురుబట్లగూడెం నుంచి రేచర్ల-గురవాయిగూడెం వరకు సర్వీస్ రోడ్లు మంజూరు చేయాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరారు.

లింగగూడెం, కమలాపురం, రాఘవాపురంలో పామాయిల్ రైతులు పండించిన పంట ఉత్పత్తులు తరలించడానికి వీలుగా కనెక్టివిటీ రోడ్డు నిర్మించాలని విన్నవించారు.

చింతలపూడి మండలం లింగగూడెం, కమలాపురం, రాఘవాపురం గ్రామాల రైతులు సరైన అప్రోచ్ రోడ్డు లేకపోవడంతో పామాయిల్ తోటలకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారని మంత్రి దృష్టికి ఎంపీ తీసుకెళ్లారు.

జీలుగుమిల్లి నుండి కొవ్వూరు రోడ్డు వయా కన్నాపురం వరకు ప్రతిపాదిత జాతీయ రహదారి 365 బీబీ ప్రాజెక్ట్ మొదట కన్నాపురం మీదుగా వెళ్లాల్సి ఉండగా హైవే అలైన్‌మెంట్‌ను కన్నాపురం గ్రామానికి ఆనుకుని బైపాస్ రోడ్డుగా మార్చారని, మొదట ప్రతిపాదించిన అలైన్‌మెంట్ ను పరిగణనలోకి తీసుకుని కన్నాపురం మీదుగా హైవే వెళ్లేలా అనుమతించాలని ఎంపీ మంత్రికి విన్నవించారు.

మచిలీపట్నం పోర్టుకు కార్గోను రవాణా చేసే వాహనాల వల్ల ఏర్పడే భారీ ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి లక్ష్మీపురం - పెడన ఎన్ హెచ్ -216 హెచ్ రహదారిలో తుక్కులూరు-అన్నవరం మధ్యలో రహదారికి ఇరువైపులా ( కిలోమీటర్లు 69 నుంచి కిలోమీటర్లు 75 వరకు ) 6 కిలో మీటర్ల మేర సర్వీస్ రోడ్డు, నూజివీడు - ఏలూరు వయా ముసునూరు రహదారిలో తుక్కులూరు( హనుమాన్ జంక్షన్ - నూజివీడు కూడలి రోడ్డు)వద్ద ఫ్లైఓవర్ నిర్మించాలని, రైతుల ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని కిమీ స్టోన్ నంబర్ 70.465 వద్ద ఉన్న కల్వర్ట్‌ను తక్షణమే కూల్చివేసి, కిమీ స్టోన్ నంబర్ 70.385 వద్ద కల్వర్టు నిర్మించి వరదనీటి ప్రవాహాన్ని మళ్లించాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు.

# ఏ ఎస్ డి ఎస్, శబరి దివ్యాంగుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ దివ్యంగుల దినోత్సవం

ప్రజాభూమి, వి.ఆర్.పురం

మండల కేంద్రం లోని రేఖపల్లి ఏ ఎస్ డి ఎస్ కార్యాలయం వద్ద ఏ ఎస్ డి ఎస్, శబరి దివ్యాంగుల సంఘం ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవంనీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి స్థానిక తాసిల్దార్ సరస్వతి మాట్లాడుతూ అవిటీతనం శరీరానికే కానీ మనసుకు కాదు, కాబట్టి మీలోని టాలెంటును బయటికి తీసి సమాజానికి కనువిప్పు అయ్యే విధంగా ప్రతి దివ్యాంగులు ముందుకు రావాలని ఆమె తెలిపారు.ఏ ఎస్ డి ఎస్ డైరెక్టర్ వి గాంధీ బాబు మాట్లాడుతూ అందే ప్రతి సంక్షేమ పథకాన్ని దివ్యాంగులు ఉపయోగించు కోవాలని, గ్రామాలలో సంఘాలుగా ఏర్పడి మండల స్థాయిలో సంఘాన్ని బలోపేతం చేసుకొని తమ హక్కులు సాధించుకోవాలని ఆయన తెలిపారు. అదేవిధంగా చింతూరులో బ్యాటరీ సైకిల్ క్యాంపు త్వరలో పెట్టించబోతున్నామని అన్నారు. అదేవిధంగా దివ్యాంగుల కోఆర్డినేటర్ నేరపెట్టి.రవి మాట్లాడుతూ వైకల్యం అనే విషయము మన ముందు తలదించుకునేలా ప్రతి దివ్యాంగుడు అన్ని రంగాలలో ముందుండాలని , అదేవిధంగా 2016 దివ్యాంగుల చట్టం ప్రకారం



వికలాంగులను అవమాన పరిచిన, దుర్భాషలాడిన కఠిన శిక్షలు తప్పవని, అందుకోసం దివ్యాంగులు హక్కులను చట్టాలను ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉలుమూరుకు చెందిన జాను బాబుకు ఎమ్మార్వో చేతుల మీదుగా రైల్వే పాస్ అందించారు, అదేవిధంగా ఏ జి కోడేరు కు చెందిన సేగ్గం రాములు దివ్యాంగుడు, బీరబోయిన కాంతమ్మ దివ్యంగురాలు కు బస్సు పాసులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాట్పన్ సంఘం ఉపాధ్యక్షురాలు సోయం నాగమణి గ్రామాల నుండి వచ్చిన దివ్యాంగులు ఏ ఎస్ డి ఎస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# మన మాదిగల సమస్యలు, హక్కుల సాధనకోసం పోరాడుదాం

ప్రజాభూమి,, వి.ఆర్.పురం





మన మాదిగల సమస్యలు, హక్కుల సాధనకోసం అందరం కలిసి కట్టుగా పోరాడుదాం అని ఉత్తర ఆంధ్ర కోస్తా జిల్లాల ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి ఇంచార్జ్ ముమ్మడి వరకపు చిన్న సుబ్బారావు, అల్లూరి జిల్లా అధ్యక్షులు మోర్త బుజ్జిబాబు, అల్లూరు జిల్లా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి నిడమర్తి చిన్నబాబు అన్నారు. వి.ఆర్.పురం మండల కేంద్రంలోని బీసీ కాలనీ హరిజనవాడ లోని ఉన్నటువంటి మాదిగలు కలసి మంగళవారం ఎం.ఆర్.పి.ఎస్ (మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి) మరియు ఎం ఎస్ పి (మహాజన సోషలిస్ట్ పార్టీ) జిల్లాస్థాయి కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఉత్తర ఆంధ్ర కోస్తా జిల్లాల ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి ఇంచార్జ్ ముమ్మడి వరకపు చిన్న సుబ్బారావు, అల్లూరి జిల్లా అధ్యక్షులు మోర్త బుజ్జిబాబు, అల్లూరు జిల్లా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి నిడమర్తి చిన్నబాబు పాల్గొన్నారు. ముమ్మడివరపు చిన్న సుబ్బారావు ఈ సమావేశంలో మాట్లాడుతూ మాదిగలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, ఏజెన్సీ మాదిగలకు ఏ ప్రభుత్వం వచ్చిన న్యాయం జరగటం లేదని వ్యక్తం చేశారు. మందా కృష్ణ మాదిగ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం చేసి ఎన్నో ఆటు పోట్లను ఎదుర్కొని ఎస్సీ వర్గీకరణ ఫలాలను మాదిగ జాతికి అందించే దిశగా అడుగులు వేసి ముందుకు సాగుతున్నారని ఆయన గొప్పతనాన్ని ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న మాదిగలకు వివరించారు. అనంతరం అల్లూరి జిల్లాలో ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి నూతన కమిటీ ఎన్నుకున్నారు. అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా మోదుగు వెంకన్నబాబు ను, నియోజకవర్గ ఎం ఎస్ పి కన్వీనర్ బింగి కృష్ణమూర్తి ఏకిగ్రీవంగా నియమించారు. ఏజెన్సీ ప్రాంతంలో అత్యధిక ఉన్న మాదిగలు అత్యధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో మాదిగలు సామాజిక న్యాయం, పోలవరం సమస్యలపై, రోడ్లు డ్రైనేజీ సంక్షేమ దిశగా ముందుకు సాగే విధంగా కృషి చేయడానికి మందా కృష్ణ మాదిగ దృష్టికి తీసుకువెళ్లి న్యాయం జరిగేలా చూస్తానని, మీ సమస్యలన్నిటిని కలిసికట్టుగా ఉండి ప్రభుత్వంతో చేయించుకునేలా తోడ్పడుతానని ఆయన అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మోదుగు వెంకన్నబాబు, నియోజకవర్గ ఎం ఎస్ పి కన్వీనర్ బిందు విష్ణుమూర్తి జాతి కోసం జాతి ప్రయోజనాల కోసం పోరాటం కొనసాగిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో పెద్దారి నూకరాజు, రాజవొమ్మంగి మండల అధ్యక్షులు, విఆర్ పురం మండల ఎం ఎస్ పి అధ్యక్షులు గడ్డం కృపారావు, కూనవరం ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు గడ్డం వెంకటేశ్వర్లు, గడ్డం బాబురావు ఎమ్మార్పీఎస్ కాచవరం, ములకలపల్లి సరోజిని, గడ్డం సుధాకర్, మోదుగు నాగేశ్వరరావు, తుంగ వెంకటేశ్వర్లు, ఉంగుటూరు రమేష్ తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్చార్జ్ గిరిబాబుకి శుభాకాంక్షలు తెలియజేసిన వైసిపి జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బుద్ధ గణేష్

ప్రజా భూమి ప్రత్తిపాడు

కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం రెడ్డి కుమారుడు గిరిబాబు ప్రతిపాడు నియోజకవర్గ ఇన్చార్జిగా ఎంపికయ్యారు.ఈ సందర్భంగా బుద్ధ గణేష్ తమ బృందంతో కిర్లంపూడి గిరిబాబు నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు రానున్న ఎన్నికల్లో నియోజవర్గ వైఎస్ఆర్సిపి జెండా విజయకేతనం ఎగరవేయడానికి నా వంతు ఎంతగానో కృషి చేస్తానని బుద్ధ గణేష్ అన్నారు ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ కార్యకర్తలు యువ నాయకులు పాల్గొన్నారు



ప్రజాభూమి



# చిన్నింపేట జీడి పిక్కల కార్మికుల కళ్ళకు నల్లరిబ్బన్లు కట్టుకొని నిరసన

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం మండలం చిన్నింపేట ఇంటర్ స్నాక్ క్యాషు ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ చిన్నింపేట జీడిపిక్కల పరిశ్రమను తెరిపించి ,ఉపాధి కాపాడాలని కోరుతూ పరిశ్రమ ముందు కార్మికులు 18 వ రోజు కళ్ళకు నల్ల రిబ్బన్లు కట్టుకొని మంగళవారం నిరసన తెలిపారు. .తక్షణమే ఈ పరిశ్రమను తెరిపించి కార్మికులకు ఆదుకోవాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు రొంగల ఈశ్వరరావు డిమాండ్ చేశారు.18 రోజులుగా కార్మికులు రోడ్డుపై పోరాడుతున్న యాజమాన్యం కానీ ,ప్రభుత్వ అధికారులు కానీ ఎవరూ పట్టించుకోలేదని అన్నారు. పరిశ్రమను తెరిపించి 409 మంది మందికి ఉపాధి ఇవ్వాలని అన్నారు. కొత్త పరిశ్రమలు రావాలని కానీ ఉన్న పరిశ్రమలను మూసివేయడం సరికాదని ,ప్రభుత్వం చొరవ తీసుకుని పరిశ్రమను తెరిపించాలని డిమాండ్ చేశారు.ఇంటర్ స్నాక్ జీడిపిక్కల కార్మికుల యూనియన్ నాయకులు అనిశెట్టి.వీరబాబు, కె.చక్రధర్,సిహెచ్. గోవిందు,ధర్మజీ, వి.దుర్గాప్రసాద్,ఎస్.జయలక్ష్మి, బి.భీమ రాజు,నాగలక్ష్మి, జి.వరలక్ష్మి, వై.శివాలక్ష్మి, వై.నాగమణి టి.దేవి,అమ్మాజీ, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ప్రతిభ విద్యాలయలో తల్లిదండ్రుల సమావేశం

ప్రజా భూమి ప్రత్తిపాడు



ప్రత్తిపాడు మండలం ధర్మవరం శ్రీ ప్రతిభ విద్యాలయలో ఘనంగా తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ ప్రతిభ విద్యాలయ అధినేత దాసం శేషారావు పాల్గొని మాట్లాడుతూ తమ పిల్లల సర్వతో ముఖాభివృద్ధికి ఉత్తమమైన వాటిని మీ బిడ్డకు ఇవ్వడం కోసం, మేము లీడ్ సిస్టం ద్వారా అంతర్జాతీయ స్థాయి విద్యాభ్యాసం చేయుచున్నామని తెలిపారు. ప్రతి విద్యార్థికి జీవితంలో విజయం సాధించేందుకు ఐదు స్కిల్స్ తో అవకాశం కల్పిస్తూ,లీడ్ సిస్టం తో విద్యార్థులు,ఉపాధ్యాయులు బోధిస్తున్నారన్నారు. వివిధ సదుపాయాలు పొందుటకు,వారి పురోగతిని గుర్తించి తెలుసుకోవడానికి లీడ్ స్టూడెంట్ ఆప్ యాక్సిస్ లభించడం కోసం ముఖ్యంగా లీడ్ మాస్టర్ క్లాస్ మరియు ఛాంపియన్ షిప్ జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని అవకాశం కల్పించి అభ్యాస ప్రయాణాన్ని ఆరంభించమన్నారు ప్రతి విద్యార్థి జీవితంలో ఎలా విజయం సాధించగలరో తెలుసుకోవడం కోసం అంతర్జాతీయ ప్రామాణిక విద్య కోసం విద్యార్థినీ విద్యార్థులకు అందు బాటులో ఉంటున్నామన్నారు ,ఈ సమావేశానికి వచ్చిన తల్లిదండ్రులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తల్లితండ్రులు స్పందిస్తూ మా బిడ్డలకు ఉత్తమమైన వాటిని ఇవ్వండి అంతర్జాతీయ ప్రామాణిక విద్య అందిస్తున్నారని మెచ్చుకున్నారు.ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపుపై విజిలెన్స్ విచారణ జరపాలి

## టిడిపి పట్టణ అధ్యక్షుడు సుబ్బారావు డిమాండ్

ప్రజాభూమి, గొల్లప్రోలు

గొల్లప్రోలు నగర పంచాయతీ పరిధిలో ప్రస్తుత పాలకవర్గం హయాంలో ఇద్దరు కాంట్రాక్టర్లకు చెల్లించిన బిల్లులపై విజిలెన్స్ అధికారులు విచారణ జరపాలని తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండ్ర సుబ్బారావు డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో




మాట్లాడుతూ 14వ ఆర్థిక సంఘం నిధులలో సుమారు 70 లక్షల రూపాయల వరకు అవినీతి జరిగిందని ఆరోపించారు. వైసీపీ హయాంలో కొంతకాలం క్రితం పనులు చేయకుండానే పట్టణ పరిధిలో అభివృద్ధి పనులు నిర్వహించినట్లు రికార్డులలో చూపించి పాలక వర్గానికి చెందిన కొంతమంది వైసీపీ పెద్దలు అధికారులు, కాంట్రాక్టర్లతో కుమ్మక్కై నిధుల స్వాహాకు పాల్పడ్డారని ఆరోపించారు. దీంతో పలు వార్డులలో అభివృద్ధి పనులు జరగక స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. ఓం సాయి కన్స్ట్రక్షన్ పేరుతో పనులు నిర్వహించిన ఇరువురు కాంట్రాక్టర్లకు గత 3 సంవత్సరాలుగా చెల్లించిన బిల్లులు, చెల్లించవలసి ఉన్న బిల్లులు,ఇప్పటి వరకు చేసిన పనులు, పనుల నాణ్యత పైన విజిలెన్స్ అధికారులు విచారణ చేపట్టాలని కోరారు. టెండర్లు పిలవవలసిన పనులను ఉద్దేశపూరకంగా ఒకే పని చిన్న చిన్న పనులుగా చూపించి ఇరువురు కాంట్రాక్టర్లకు నామినేషన్ పద్ధతిపై అప్పగించడం ద్వారా లక్షల రూపాయలు పక్కదోవ పట్టించారన్నారు. ఓం సాయి కన్స్ట్రక్షన్ ద్వారా నిర్వహించిన పనుల నాణ్యత పై అధికారులు ఎటువంటి తనిఖీలు నిర్వహించడం లేదన్నారు. సంవత్సరాల తరబడి వాటర్ సప్లై నుండి వీధి దీపాల వరకు నగర పంచాయతీ కి సంబంధించిన అన్ని పనులు ఇతర కాంట్రాక్టర్లను అనుమతించకుండా ఒకే కాంట్రాక్టర్కు అప్పగించడం పై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇప్పటికే అభివృద్ధి పనులకు సంబంధించిన వివరాలు తెలపాలని కోరుతూ కమిషనర్ కు సమాచార హక్కు చట్టం ప్రకారం దరఖాస్తు చేసినట్లు వివరించారు. అభివృద్ధి పనుల నిర్వహణలో జరిగిన అవినీతిపై పార్టీ పరంగా ఆందోళన నిర్వహిస్తామని సుబ్బారావు స్పష్టం చేశారు.

# అగ్ని ప్రమాదంలో ఇంటిని కోల్పోయిన వారికి ఆర్థిక సాయం

## రూరల్ టిడిపి కో కో ఆర్డినేటర్ కటకం శెట్టి వెంకట ప్రభాకర్ ( బాబీ)

ప్రజాభూమి, కాకినాడరూరల్



కాకినాడ రూరల్ మండలం పెనుమర్తి గ్రామంలో ఇటీవల అగ్ని ప్రమాదానికి గురైన గంధం వసంత కుటుంబాన్ని రూరల్ టిడిపి కో కో ఆర్డినేటర్ కటకం శెట్టి ప్రభాకర్ (బాబీ) పరామర్శించారు. వారికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. కటకంశెట్టి వీర వెంకట సత్యనారాయణ మూర్తి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయంతో పాటు నిత్యావసర సరుకులను కటకంశెట్టి వెంకట ప్రభాకర్ (బాబీ) అందించారు. స్థానిక శాసనసభ్యులు పంతం నానాజీ, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి ఇల్లు పునః నిర్మాణం చేసుకునేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పెనుమర్తి గ్రామంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని తన దృష్టికి తీసుకువచ్చి వెంటనే తమ ఫౌండేషన్ ద్వారా ముందుగా వారికి ఆర్థిక సహాయంతో పాటు నిత్యావసర వస్తువులు అందించి అండగా నిలిచామని ఇంటి నిర్మాణం చేసే లా ప్రభుత్వ అధికారులతో మాట్లాడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ్ కార్పొరేషన్ చైర్మన్ మట్ట ప్రకాష్ గౌడ్ కరప మండలం మాజీ ఎంపీపీ గుల్లిపల్లి శ్రీనివాసరావు జిల్లా తెలుగుదేశం పార్టీ సెక్రెటరీ కముజు నెహ్రూ మాజీ జెడ్పిటిసి కాకరపల్లి సత్యవతి చలపతి, వాసంశెట్టి సత్తిబాబు, పిల్లి వీరభద్రరావు, లావరాజు, జనసేన నాయకులు పెంకె కిషోర్, భీమ బత్తుల సత్యనారాయణ, వానపల్లి వెంకటరమణ, యంగ్ మైండ్స్ అధ్యక్షులు వెంకటరమణ (చినమాస్టర్), ఉబ్బిశెట్టి నారాయణరావు, లోవ బాబు,కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# కాకినాడ కోర్టు ద్వారా ఎటువంటి అక్రమ కార్యక్రమాలు జరగకుండా ప్రతిష్టమైన చర్యలు

**ఎంకరేజ్ పూట్లు స్టెల్లా ఎల్ నౌకలో జరిగిన తనిఖీల్లో పిడిఎస్ బియ్యం గుర్తించాం...**

**ఈ వ్యవహారంపై రెవెన్యూ పోలీస్ కస్టమ్స్ పవర్సరఫరాలు పోర్ట్ అధికారులతో కూడిన మల్టీ డిసిప్లినరీ కమిటీ ఏర్పాటు చేశాం**

## కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్ముఖం సగిలి జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



గత నవంబర్ నెల 27 వ తేదీన కాకినాడ యాంకరేజి పోర్టులో తనిఖీ చేసిన స్టెల్లా ఎల్ నౌకలో పిడిఎస్ బియ్యం గుర్తించిన నేపధ్యంలో షిప్ లోడ్ చేసిన మొత్తం బియ్యాన్ని సమగ్రంగా తనిఖీ చేసేందుకు ఐదు ప్రభుత్వ శాఖల అధికారులతో కూడిన మల్టీ డిసిప్లినరీ కమిటీ ఏర్పాటు చేసామని జిల్లా కలక్టర్ షణ్మోహన్ సగిలి తెలియజేశారు. మంగళవారం మద్యాహ్నం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, కలెక్టరేట్ లోని తన ఛాంబరులో జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ విక్రాంత్ పాటిల్ తో కలిసి ప్రెస్ మీట్ నిర్వహించి, పిడిఎస్ బియ్యం అక్రమ తరలింపు, రిసైక్లింగ్ నిరోధానికి చేపట్టిన కార్యాచరణలను మీడియా ప్రతినిధులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల 27న తాను, కాకినాడ ఆర్డిఓతో కలిసి కాకినాడ యాంకరేజి పోర్టులో స్టెల్లా ఎల్ నౌకలో జరిపిన తనిఖీలో పిడిఎస్ బియ్యాన్ని గుర్తించామన్నారు. ఈ బియ్యం గతంలో సీజ్ చేసి బ్యాంకు గ్యారంటీపై రిలీజ్ చేసిన బియ్యమా లేక పిడిఎస్ నుండి తరలించిన బియ్యమా నిర్ధారణకు వెరిఫికేషన్ చేపట్టామని తెలిపారు. ఈ వెరిఫికేషన్ నిమిత్తం రెవెన్యూ, పోలీస్, కస్టమ్స్, పౌరసరఫరాలు, పోర్టు అధికారులతో కూడిన మల్టీ డిసిప్లినరీ కమిటీ ఏర్పాటు చేసామన్నారు. ఈ కమిటీ స్టెల్లా ఎల్ షిప్ లో ఉన్న మొత్తం బియ్యాన్ని తనిఖీ చేసి, నమూనాలు, సంబంధిత డాక్యుమెంట్లను తీసుకుని విశ్లేషించి నివేదిక సమర్పిస్తుందని తెలిపారు. షిప్పు లోనికి బియ్యం ఏ ఎగుమతిదారు నుండి షిప్పులోకి వెళ్లింది, అతనికి ఏ మిల్లులు బియ్యం సప్లయి చేసాయి, సదరు ఎగుమతి దారుడు, మిల్లులకు సంబంధించిన బిల్లులు, ఎగుమతిదారు నిల్వలు ఉంచిన గొడౌన్ నుంచి షిప్పు వరకూ జరిపిన రవాణాకు సంబంధించిన ట్రక్ షీట్లు తనిఖీ కూలంకుషంగా చేస్తుందన్నారు. ఈ తనిఖీ ద్వారా షిప్పులో ఉన్నది పిడిఎస్ బియ్యామా, పిడిఎస్ బియ్యమైతే బ్యాంకు గ్యారంటీ ఇచ్చినదా అనే అంశాలను నిర్ధారించడం జరుగుతుందని తెలిపారు. ఒక వేళ బ్యాంకు గ్యారంటీ ఇచ్చిన బియ్యం అయితే ఎగుమతి చేయవచ్చా అనే అంశంపై లీగల్ ఓపీనియన్ తీసుకుంటున్నామన్నారు. ప్రస్తుతం స్టెల్లా ఎల్ షిప్పు పోర్ట్ కంట్రోల్ లోనే ఉందని, కమిటీ నివేదిక ఆధారంగా ఈ అంశంలో తదుపరి చర్యలు గైకొనడం జరుగుతుందని కలెక్టర్ తెలియజేశారు. ఉపముఖ్యమంత్రి గారి ఆదేశాలకనుగుంగా, కాకినాడ పోర్ట్ ద్వారా ఎటువంటి అక్రమ కార్యకలాపాలు జరుగకుండా పటిష్టమైన చర్యలు చేపడుతున్నామని ఆయన తెలిపారు. ఇందులో భాగాంగానే రెవెన్యూ, పోలీస్, సివిల్ సప్లయిస్, పోర్ట్, కస్టమ్ అధికారులకు బియ్యాన్ని ఏలా తనిఖీ చేయాలి, శాంపిల్ ఎలా తీయాలి, దానిని ఎలా పరీక్షించాలి, అక్రమాలు గుర్తిస్తే ఏవిధంగా కేసు నమోదు చేయాలనే అంశాలపై ప్రత్యేక అవగాహన, శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి ప్రత్యేక టీములు ఏర్పాటు చేస్తున్నామన్నారు. రేపటి నుండి బియ్యం అక్రమ తరలింపు గురించి సమాచారం అందినపుడు ఈ టీములు తక్షణం స్పందించి తనిఖీలు నిర్వహిస్తాయన్నారు. రేషన్ బియ్యం అక్రమాలను అరికట్టేందుకు చెక్ పోస్ట్ లను మరింత బలోపేతం చేస్తున్నామని, 24 గంటలు తనిఖీలు నిర్వహించేలా మూడు షిఫ్ట్ లలో శిక్షణ కల్పించిన టీములను నియమిస్తున్నామని తెలియజేశారు. పోర్టుకు వచ్చే ప్రతి వాహనాన్ని ఈ టీములు తనిఖీ చేసి, పిడిఎస్ రైస్ తరలిస్తున్నట్లు గుర్తిస్తే వాహనాలను, లోడ్ ను సీజ్ చేసి, వాహనం ఏ గొడౌన్ నుండి వచ్చిందో గుర్తించి, ఆ గొడౌన్ లో ఇంకా అటువంటి బియ్యం ఉంటే దానికి కూడా సీజ్ చేస్తాయన్నారు. శ్రీకాకుళం నుండి చిత్తూరు వరకూ బయటి జిల్లాల నుండి కాకినాడ పోర్టుకు వచ్చే బియ్యాన్ని ఆయా జిల్లాల్లోనే తనిఖీ చేసేందుకు ప్రమాణిక విధివిధానాలను రాష్ట్ర స్థాయిలో రూపొందించి అమలు చేయనున్నారని తెలిపారు. బియ్యం అక్రమ రవాణా, తనిఖీల నిర్వహణకు సంబందించి తమ దృష్టికి వచ్చిన సమాచారాన్ని మీడియా ప్రతినిధులు తనకు తెలియజేయాలని కోరుతూ, అందరి సహకారంతో, రేషన్ బియ్యం అక్రమాల జాడ్యాన్ని సమర్థవంతంగా అరికడతామని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు.

# మొక్కలు నాటండి పర్యావరణాన్ని పరిరక్షించండి

## ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సంఘం అధ్యక్షుడు డాక్టర్ సఖిరెడ్డి విజయబాబు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం





ఏలేశ్వరం ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సంఘం అధ్యక్షులు డాక్టర్ సఖిరెడ్డి విజయబాబు నేతృత్వంలో మంగళవారం మండల కేంద్రమైన ఏలేశ్వరం పట్టణములోని పెద్ద వీధి యందు సుమారు 25 మొక్కలు నాటి వాటి పరిరక్షణ బాధ్యతలను ఆ వీధిలో నివాసముండే విశ్రాంతి తాసిల్దార్ కరోతు సత్యనారాయణకు అప్పగించారు. ఈ సందర్భంగా డాక్టర్ సకిరెడ్డి విజయబాబు మాట్లాడుతూ రాబోయే కాలంలో ప్రకృతిలో ఏర్పడబోయే పెను ప్రమాదాన్ని ముందుగానే గుర్తించి మొక్కలు నాటడం ద్వారా ఆక్సిజన్ ను ఉత్పత్తి చేయడమే లక్ష్యంగా ఈ బహుత్తర కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ప్రతి గృహస్థుడు ప్రతి విద్యార్థి ప్రతి ఉద్యోగి ప్రతి కార్మికుడు ప్రతి కర్షకుడు మొక్కలు నాటేందుకు స్పందిస్తే భవిష్యత్తు తరాలలో ఎటువంటి పెను ప్రమాదాలు ఉండబోవన్నారు. వాతావరణంలో కాలుష్యం ఏర్పడడంతో ఋతువులలో భిన్నమైన వాతావరణ పరిస్థితులు ఏర్పడ బోతుం దని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాక ప్లాస్టిక్ వాడడం ద్వారా భూముల్లో పెను మార్పులు వస్తున్నా యని ఇప్పటికైనా ప్రజలందరూ గ్రహించి పర్యావరణాన్ని పరిరక్షించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలోని సభ్యులు నంది విగ్రహం దగ్గర నుండి మెయిన్ రోడ్ వరకు విశ్రాంతి తాసిల్దార్ కొనుగోలు చేసిన మొక్కలను ఆ ప్రాంతంలోనే నాటడం జరిగిందన్నారు.ప్రతి మొక్కకు ఐరన్ సెక్యూరిటీ గార్డ్ వేయడం కూడా జరిగిందని సంఘం తెలిపారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులు డాక్టర్ ఎస్ విజయబాబు ఉపాధ్యక్షులు లయన్ అనుసూరి నాగేశ్వరరావు కార్యదర్శి వాళ్ల నాగేశ్వరరావు కోశాధికారి కోట శ్రీనివాస చక్రవర్తి జాయింట్ సెక్రెటరీ తిరగట్టి సత్యనారాయణ రౌతు సహదేవుడు చిదంబరం నిత్యానందం పెచ్చెట్టి కృష్ణ నూతన సభ్యులు వెల్లంపల్లి రాజా తాళ్లూరు గొల్లాజి తదితర సభ్యులు పాల్గొన్నారు.

# ప్రపంచంలోని అన్ని దేశాల ప్రజలు చేసుకునే ఏకైక పండుగ క్రిస్మస్.

**ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభా రాజా**

**ఏలేశ్వరం మండల ఫాస్టర్స్ ఫెలోషిప్ అసోసియేషన్ ఫ్యామిలీ క్రిస్మస్ వేడుక**

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం




పపంచంలో పాపులను రక్షించేందుకు దేవుడే తన కుమారుడిన్ని మానవ రూపంలో పంపి రక్తాన్ని చిందించిన ఏకైక వ్యక్తి ఏసుక్రీస్తు యేనని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ అన్నారు. మంగళవారం ఏలేశ్వరంలోని వేంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో మండల పాస్టర్స్ ఫెల్లోషిప్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్యామిలీ క్రిస్మస్ లో ముఖ్య అతిధిగా ప్రత్తిపాడు నియోజకవర్గం ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్చ్ ఆఫ్ క్రైస్ట్ డైరెక్టర్ బి. జాన్ రత్నం యేసుక్రీస్తు జననం గూర్చి అద్భుతంగా వివరించారు. దేవుడు కుమారుడు గా ఏసుక్రీస్తు ఈ లోకంలో ఉన్న పాపులను రక్షించేందుకు వచ్చాడన్నారు. క్రిస్టియానిటీ అనేది ఒక మతం కాదని పరలోకానికి మార్గమని డాక్టర్ సఖిరెడ్డి విజయబాబు వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్య ప్రభ డాక్టర్ సౌమ్య మండల పాస్టర్స్ ఫెలోషిప్ అసోసియేషన్ నాయకులు ప్రజా ప్రతినిధులు ఏక మొత్తంగా క్రిస్మస్ కేకుని కట్ చేసి ఏసుప్రభు పుట్టినరోజు వేడుకను ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ కార్యక్రమం పాస్టర్స్ ఫిలోషిప్ అసోసియేషన్ అధ్యక్షులు ఆనంద్ పాల్ రెడ్డి వైస్ ప్రెసిడెంట్ కే.పాల్ ప్రసాద్ సెక్రటరీ ఎస్. ప్రభుదాస్ జాయింట్ సెక్రటరీ ఏ ఎం. ప్రసాద్ కోశాధికారి వి. శామియిల్ జాయింట్ కోశాధికారి పి. నెల్సన్ సంఘము గౌరవ అధ్యక్షులు విల్సన్ బాబు పౌండర్ ఎస్. ఎలేజా సభ్యులు పి. రమేష్ బత్తిన సునీత పాల్ వి. సురేష్ లో తుని నాసా సంస్థ ప్రతినిధి డాక్టర్ సౌమ్య పాస్టర్స్ వి. రత్నం పి. ప్రవీణ్ పాల్ ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు డా.విజయబాబు , నియోజకవర్గ జనసేన ఇన్చార్జి వరుపుల తమ్మయ్యబాబు , ఏలేశ్వరం ఎంపిపి గొల్లపల్లి నరసింహమూర్తి (బుజ్జి) , ఏలేశ్వరం నగర పంచాయితీ కౌన్సిలర్లు అలమండ చలమయ్య , బొదిరెడ్డి గోపి , మూది నారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# పాత గయ క్షేత్రం లో శివుని దర్శించుకున్న జర్నలిస్టులు

## పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ సీఐ శ్రీనివాసుని మర్యాదపూర్వం కలిసిన జర్నలిస్టులు యూనియన్ నాయకులు

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ , డిజిటల్ మీడియా జర్నలిస్టుల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన పిఠాపురం జర్నలిస్ట్ అసోసియేషన్ యూనియన్ కార్యవర్గ సభ్యులు ఈరోజు స్థానిక సుప్రసిద్ధ శైవ క్షేత్రం స్వయంభు శ్రీ రాజరాజేశ్వరి సమేత శ్రీ ఉమా కుక్కుటేశ్వర స్వామి వారి దేవస్థానంలో యూనియన్ లోగోను స్వామి అమ్మవార్ల పాదాల వద్ద ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా ఆయన కార్యాలయంలో కలిసి యూనియన్ కు సంబంధించిన విషయాలను, సభ్యుల వివరాలను, యూనియన్ నియమ నిబంధనలను వివరించి , పిఠాపురంలో జర్నలిస్టుల ముసుగులో దందాలకు వసూళ్లకు పాల్పడుతున్న నకిలీ విలేకరులను అరికట్టే దిశగా చర్యలు తీసుకోవాలి అని, నిజంగా నిబద్ధతతో నిజాయితీగా పనిచేసే వర్కింగ్ జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని అలాగే ప్రతి ఒక్కరూ అనధికారికంగా తమ ద్విచక్ర వాహనాలు, కార్ల పైన ప్రెస్ అని స్టిక్కరింగ్ చేయించుకుంటున్నారని అలాంటి వారిపై నిఘ పెట్టి వారి వద్ద సంస్థలు ఇచ్చిన సరైన ఐడెంటిటీ కార్డులను పరిశీలించాలి అవి నకిలీవని తెలిస్తే వారిపై చర్యలు తీసుకోవాలని అతి పత్రాన్ని సమర్పించారు వినతి పత్రాన్ని సమర్పించారు. పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ తమ పోలీస్ శాఖలో అన్యాయాలను అక్రమాలను అరికట్టడానికి మెరుపు వేగంతో పని చేస్తామని అలాగే జర్నలిస్టులు కూడా మెరుపు వేగంతో పని చేస్తూ ప్రజా సమస్యలపై తమ కలం బలాన్ని ఉపయోగించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని నిరంతరం ప్రజలకు ప్రభుత్వాలకు అధికారులకు మధ్య వారధిగా వ్యవహరించే జర్నలిస్టులు ఇలా ఐక్యమత్యంగా ఒక యూనియన్ స్థాపించడం సంతోషదాయకమని ఈ యూనియన్ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రెసిడెంట్ రాయుడు శ్రీనుబాబు సెక్రటరీ వేగా శ్యాంప్రసాద్ వైస్ ప్రెసిడెంట్ బల్ల సురేష్ జాయింట్ సెక్రెటరీ రాయుడు శ్రీను ట్రెజరర్ కొమ్మనాపల్లి రామకృష్ణ యూనియన్ సభ్యులు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు

# అవార్డు గ్రహీత డాక్టర్ వీర్రాజుకు శుభాకాంక్షలు తెలిపిన ముదునూరి

ప్రజాభూమి శంఖవరం :






టైమ్స్ ఆఫ్ ఇండియా గ్రూప్ సంస్థ రాష్ట్ర స్థాయిలో 2023- 24 సంవత్సరంలో డాక్టర్ల ప్రతిభను గుర్తించి అందించే టైమ్స్ హెల్త్ ఎక్సలెన్స్ అవార్డును కాకినాడ సూర్య గ్లోబల్ ఆసుపత్రి అధినేత డాక్టర్ వీర్రాజుకు అందజేశారు. క్యాన్సర్ వైద్య నిపుణుడిగా డాక్టర్ వీర్రాజు అందిస్తున్న సేవలను గుర్తించి టైమ్స్ ఆఫ్ ఇండియా గ్రూపు సంస్థ ఇటీవల హైదరాబాదులో తెలంగాణ గవర్నర్ బిష్ణుదేవ్ వర్మ చేతుల మీదగా ఉత్తమ సేవా పురస్కారం ప్రదానం చేశారు.ఈ సందర్భంగా ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ నేత ముదునూరి మురళీ కృష్ణంరాజు కాకినాడలో డాక్టర్ వీర్రాజును కలుసుకుని పుష్పగుచ్ఛం అందించి శాలువాకప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ముదునూరి మాట్లాడుతూ క్యాన్సర్ రోగులకు డాక్టర్ వీర్రాజు అందిస్తున్న సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. గవర్నర్ చేతుల మీదగా రెండు పురస్కారాలు అందుకోవడం అ బి. న ం ద ీ న ీ య ం వ ం ని మురళీకృష్ణంరాజుఅన్నారు. ఈ కార్యక్రమంలో సుధీర్ రాజు, రాజా, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
రాజమహేంద్రవరం,

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ - ఓటు హక్కు కలిగి ఉన్నవారికి ప్రత్యేక క్యాజువల్ శెలవు

**- డిసెంబర్ 5 గురువారం ఎన్నికల నేపథ్యంలో ప్రధాన ఎన్నికల అధికారి ఉత్తర్వులు జారీ**
**- డీ ఆర్వో సహాయ రిటర్నింగ్ అధికారి టి. సీతారామ మూర్తి**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



ఆంధ్రప్రదేశ్ శాసన మండలి తూర్పు-పశ్చిమ గోదావరి ఉపాధ్యాయ నియోజకవర్గానికి 5 వ తేది గురువారంన జరగాల్సిన ఉపఎన్నికలు నేపథ్యంలో పోలింగ్ రోజున అంటే 5 తేది గురువారం ఓటర్లకు ప్రత్యేక క్యాజువల్ సెలవుల మంజూరు చెయ్యాలని జిల్లా రెవిన్యూ అధికారి సహాయ రిటర్నింగ్ అధికారి టి. సీతారామ మూర్తి మంగళవారం ఒక ప్రకటనలో తెలియచేసారు. తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ, కాకినాడ, ఏలూరు, అల్లూరి సీతా రామరాజు జిల్లాల్లోని తూర్పు-పశ్చిమ గోదావరి ఉపాధ్యాయ నియోజకవర్గాల నుంచి ఆంధ్రప్రదేశ్ శాసనమండలికి ఉప ఎన్నికకు భారత ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను ప్రకటించడం జరిగిందని తెలిపారు. ఆ షెడ్యూల్ ప్రకారం 5 వ తేది గురువారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఓటు హక్కు కలిగి ఉన్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ మేరకు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ మేనేజ్‌మెంట్‌లు అథారిటీలు, పైన పేర్కొన్న ఉపాధ్యాయుల నియోజక వర్గంలో నమోదైన తమ ఉద్యోగులు కార్మికులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని కోరారు. . ఆఫీసు డ్యూటీకి ఆలస్యంగా హాజరు కావడానికి అనుమతి వంటివిబీ షిఫ్ట సర్దుబాట్లు చేసుకోవాలన్నారు. డ్యూటీ గంటలు తక్కువగా ఉండటం లేదా పోల్ రోజున అంటే 5 వ తేది గురువారం ఉదయం 8 నుండి సాయంత్రం 4 గంటల మధ్య వారి ఫ్రాంచైజీ హక్కును వినియోగించుకోవడానికి వీలుగా సర్దుబాటు చెయ్యాలన్నారు.

## రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్గా రామచంద్రపురం ఎంపీపీ భవాని!





ప్రజాభూమి ,రామచంద్రపురం.

వైస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర స్థాయిలో ఎంపీపీలుతో సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి కమిటీ ఏర్పాటు చేయగా ఈ కమిటీలో ఎగ్జిక్యూటివ్ మెంబెర్గా రామచంద్రపురం ఎంపీపీ అంబటి భవానికి అవకాశం దక్కింది.దీంతో ఎంపీపీ భవానికి ఈస్థానం కల్పించిన మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహనరెడ్డి , సజ్జల రామకృష్ణ రెడ్డి , శ్రీకాంత్ రెడ్డి, రామచంద్రపురం నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పిల్లి సూర్య ప్రకాష్ ,ఎమ్మెల్సీ అప్పి రెడ్డి ,పంచాయతీ రాజ్ శాఖ విభాగ కన్వీనర్ వెన్నపూస రవీంద్ర రెడ్డి, కమిటి సభ్యులకు ఈ సందర్భంగా ఎంపీపీ భవాని హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ఎంపీపీ అంబటి భవానీకి రాష్ట్ర కార్యవర్గంలో ఎగ్జిక్యూటివ్ మెంబర్గా అవకాశం కల్పించడంతో రామచంద్రపురం నియోజకవర్గంలో పలువురు వైఎస్ఆర్సిపి శ్రేణులు ఈ సందర్భంగా ఆమెను అభినందించారు.

## యనమలతో పలువురు నేతలు భేటీ పలు అంశాలపై ప్రధాన చర్చ

ప్రజా భూమి తుని



తెలుగు దేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడిని పలువురు నేతలు మర్యాద పూర్వకంగా కలిశారు. మంగళవారం ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ యనమలతో సమావేశమై య్యారు.నియోజకవర్గ రాజకీయ పరిస్థితులు అమలు జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై చర్చించారు.అదేవిధంగా తుని మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్ బాబు కూడ యనమలతో భేటీ అయ్యారు.సమావేశంలో సీనియర్ నేతలు యనమల రాజేష్, సుర్ల లోవరాజు, చింతంనీడి అబ్బాయి, ,యనమల లచ్చబాబు తదితరులు పాల్గొన్నారు

## మహిళా సాధికారత లక్ష్యం గా కూటమి ప్రణాళికలు
### పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు

ప్రజా భూమి తుని



మహిళాభ్యుదయానికి బృహత్తర పధకాలు అమలు చేసిన ఘనత ఎన్టీఆర్ కు దక్కిందని ఆయన స్ఫూర్తితోనే చంద్రబాబు నాయుడు డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసిమహిళా సాధికారితకు పెద్ద పీట వేసారని తెలుగు దేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల అన్నారు.తొండంగి మండలం ఎపీవో ఆధ్వర్యంలో డ్వాక్రా సంఘాల సీసీలు అధ్యక్ష కార్యదర్శులు మాజీ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడిని మర్యాదపూర్వకంగా కలిశారు ఈసందర్భంగా యనమల రామకృష్ణుడు మాట్లాడుతూ మహిళా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని మహిళలు స్వసక్తితో నిలబడే విధంగా పథకాలకు పదిగరచన చేస్తున్నారన్నారు. ప్రభుత్వ పథకాలను సజీవిని యోగం చేసుకొని ఆర్థిక స్వావలంబన దిశగా డ్వాక్రా సంఘాలు పనిచేయాలని ఆయన కోరారు

## ఎమ్మెల్యే సత్య ప్రభను కలిసిన డి. ఆర్ యు సి సి సభ్యుడు గొర్లి నాగేశ్వరరావు

ప్రజాభూమి శంఖవరం :

కాకినాడ పార్లమెంట్ నుండి నామినేటెడ్ పదవిలో జనసేన నేత కొంతంగి గ్రామానికి చెందిన గొర్లి నాగేశ్వరరావుకు ఇటీవల డివిజనల్ రైల్వే వినియోగదారుల సంప్రదింపుల కమిటీ సభ్యునిగా ఎన్నికయ్యారు. దినితో మంగళవారం గొర్లి నాగేశ్వరరావు ప్రత్తిపాడు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ వరుపుల తమ్మయ్య బాబుతో కలిసి స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజాను మర్యాదపూర్వకంగా కలిశారు. నాగేశ్వరరావు సత్య ప్రభకు సాయిబాబా చిత్రపటాన్ని బహుకరించారు. ఎమ్మెల్యే సత్యప్రభ గొర్లి నాగేశ్వరరావు అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గొర్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగేళ్ల ఉదయ శ్రీనివాస్ కృషితో డి ఆర్ యు సి సి సభ్యుడిగా పదవి రావడం జరిగిందని, పదవికి వన్నె తెచ్చేలా పనిచేసి ,నాయకుల మన్నను, ప్రజల మన్నను పొందుతారని తెలిపారు.



# ప్రజల పట్ల ప్రతి ఉద్యోగి జవాబుదారీతనంతో పని చేయాలి!

**రీజనల్ డైరెక్టర్ నాగ నరసింహారావు.**
**ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలి.**
**వాటర్ చార్జీ,పన్నులు వసూలుపై ఆర్డి అసంతృప్తి.**
**పన్నులు సకాలంలో కట్టి ప్రజలు అభివృద్ధికి సహకరించాలి.**

ప్రజాభూమి, రామచంద్రపురం





ప్రజల పట్ల ప్రతి ఉద్యోగి జవాబుదారీతనంగా పనిచేసి, ప్రజాసమస్యలను సామరసంగా పరిష్కరించాలని రాజమహేంద్రవరం రీజనల్ డైరెక్టర్ , అప్పిలేట్ కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు అధికారులకు సూచించారు. ఈ మేరకు మంగళవారంరామచంద్రపురం మున్సిపల్ కౌన్సిల్ హాల్లో నాగ నరసింహారావు ఆరు మున్సిపాలిటీలకు చెందిన కమిషనర్లుకు,ఇంజనీరింగ్ , శానిటరి అధికారులు ఇతర పురపాలక విభాగాల అధికారులు,సచివాలయాల సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల పట్ల జవాబుదారీతనంతో ప్రతి ఉద్యోగి పనిచేయాలన్నారు . ఎటువంటి సమస్యలైనా మన దృష్టికి తీసు కొచ్చినప్పటికి వాటికి పరిష్కార మార్గాలు చూపించే బాధ్యత మనందరిపై ఉందని సూచించారు. ప్రజలతో మంచిగా మాట్లాడుతూ వారికి సమాధానం ఇవ్వాలన్నారు .కమిషనర్ల దృష్టికి వచ్చిన ప్రజాసమస్యలను సామరస్యంగా స్వీకరించి వాటికి పరిష్కార మార్గాలను సాధ్యమైనంత త్వరగా చూపించగలిగినప్పుడే ప్రజల్లో అధికారుల పట్ల పురపాలక సంఘం పట్ల నమ్మకం కలుగుతుంది చెప్పారు . వాటర్ చార్జీ ,పన్నులు వసూలు డిమాండ్ కు తగ్గట్టుగా లేకపోవడంతో సందర్భంగా ఆర్డీ అసంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే ప్రజలు కూడా పనులు సకాలంలో కట్టి అభివృద్ధికి సహకరించాలని ఆయన ఈ సందర్భంగా ప్రజలను కోరారు. వాటర్ చార్జీలు వసూల్లో నిడదవోలు 40 శాతం ఉండగా అమలాపురం కేవలం 16 శాతం ఉండటంతో అసంతృప్తిని వ్యక్తం చేశారు.అలాగే తరచూ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి పన్నులు వసూళ్ళపై శ్రద్ధపెట్టాలని అధికారులకు సూచించారు.పారిశుధ్య సమస్యలు ఎక్కువగా ఉంటున్న కారణంగా తడి చెత్త పొడి చెత్త రీసైక్లింగ్ ద్వారా విక్రయించగలిగితేనే పురపాలక సంఘానికి అదనపు ఆదాయం సమకూరుతుందని పేర్కొన్నారు .అప్పుడే చెత్త తగ్గి కంపోస్ట్ యార్డు స్థలాలు సరిపోతాయన్నారు లేకుంటే ఎంత స్థలం ఉన్నా చెత్త వేయడానికి సరిపోదు అన్నారు ఆదివారాలు ఎక్కువగా పారిశుధ్య సమస్యలు ఉండడంతో ఒక్కపూటైనా కార్మికులను శానిటరీ సెక్రటరీలను ఉపయోగించుకుని దానికి బదులుగా వారికి అవసరమైన రోజు సెలవిస్తే పారిశుద్ధ సమస్యలు ఉండవని ఆ సలహాలు పాటించాలని వీలును బట్టి సిబ్బందిని సర్దుబాటు చేసుకుంటూ ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఈ సమీక్షా సమావేశంలో అన్ని విభాగాలకు సంబంధించి రివ్యూ చేశారు. కంపోస్ట్ యార్డుల్లోకి కొన్ని పట్టణాల్లో వాహనాలు కూడా వెళ్లడం లేదని వాటిపై దృష్టి సారించాలన్నారు .ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మున్సిపల్ కమిషనర్ వి .అయ్యప్ప నాయుడు డి .ఈ . జి.శ్రీకాంత్ ,ఆర్డి కార్యాలయ సూపరిండెంట్ జి. రాధాకృష్ణ, మేనేజర్ శ్రీరామచంద్రమూర్తి,వేణు ,ఇతర పురపాలక సంఘాల అధికారులు కొవ్వూరు ,రామచంద్రపురం ,నిడదవోలు ,అమలాపురం ,మండపేట ,ముమ్మిడివరం , మున్సిపాలిటీల కమిషనర్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# దివ్యాంగ చిన్నారులను ప్రోత్సహిస్తే భవిష్యత్తు ఉన్నత శిఖరాలే!

**కాజులూరు తాహసిల్దార్ శివకుమార్.**
**కాజులూరులో ఘనంగా దివ్యాంగుల దినోత్సవ వేడుకలు!**

ప్రజాభూమి ,రామచంద్రపురం.



అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని కాజులూరు మండలంలో మండల విద్యాశాఖాధికారి పి. జాన్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల రెవెన్యూ అధికారి శివకుమార్, చేయూత స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎమ్. రవికుమార్ కాజులూరు ఉన్నత పాఠశాల ఇన్ ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు జె. శామ్యూల్ బెన్ హర్, పల్లిపాలెం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మీరా సాహెబ్, ఎమ్ పి టి సి బాపూజీ తదితరులు హాజరయ్యారు. మండల విద్యాశాఖాధికారి పి. జాన్ మాట్లాడుతూ దివ్యాంగ చిన్నారులను తల్లిదండ్రులు ఆత్మవిశ్వాసం తో పెంచాలని పిలుపు నిచ్చారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల రెవెన్యూ అధికారి శివకుమార్ మాట్లాడుతూ దివ్యాంగ చిన్నారులను ప్రతి ఒక్కరూ ప్రోత్సహిస్తే సమాజంలో ప్రతిభపగల వ్యక్తులుగా తయారై ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని అన్నారు చేయూత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు రవికుమార్ మాట్లాడుతూ దివ్యాంగ చిన్నారులు మానసికంగా దృఢంగా ఉంటూ అన్ని రంగాలలో అభివృద్ధిలోకి రావాలని అన్నారు.అనంతరం భవితకు చేయూత అనే కార్యక్రమంలో భాగంగా వినికిడి లోపం వలన మూగబోయిన చిన్నారులకు మాటలు నేర్పడానికి స్పీచ్ థెరపీ మెషీన్ ను మండల భవిత కేంద్ర ఇన్ ఛార్జ్ లైన ఐ ఆర్ టి ఐఆర్టిటీచర్స్ జయప్రకాష్ రెడ్డి, శివలకు చేయూత ఆర్థిక కార్యదర్శి చింతా నారాయణ మూర్తి తో కలిసి అందజేశారు. భవిత సెంటర్ ద్వారా ట్రైనింగ్ పొంది ప్రస్తుతం వాళ్ళ కాళ్ళ మీద వాళ్ళు నిలబడడమే కాకుండా కుటుంబాన్ని పోషించుకుంటున్న విభిన్న ప్రతిభావంతులు కొంతమందిని సత్కరించి మిగిలిన చిన్నారుల లో ప్రేరణ కలిగించారు. డిసేబుల్ డే సందర్భంగా గత వారం రోజులుగా చిన్నారులకు ఏర్పాటు చేసిన ఆటల పోటీలలో గెలిచిన విజేతలకు బహుమతులు, మెడల్స్ మరియు సర్టిఫికెట్లు అందజేశారు. మండలం లో గల అయిదు బెస్ట్ ఫ్రెండ్లీ స్కూల్స్ ని ఎంపిక చేసి సర్టిఫికెట్ లు జ్ఞాపికలు అందించారు. కార్యక్రమంలో ఫిజియో థెరపీ ట్రైనర్ సి.హెచ్ మాధురి, ఎస్ టి యు ఉపాధ్యాయ సంఘ నాయకులు రామకృష్ణ, సత్యనారాయణ మరియు ఏపీ యూఎస్ నాయకులు సత్యనారాయణ పాల్గొన్నారు.

# శరవేగంగా కొనసాగుతున్న బిజెపి బూత్ కమిటీలు నియామకాలు!

**బిజెపి మండల అధ్యక్షులు వీరబాబు.**
**అంద్రంగిలో 150 వ బూత్ కమిటీ వివరాలు అందజేత.**
**అమ్మాజీని అభినందించిన వీరబాబు.**

ప్రజాభూమి, రామచంద్రపురం.



కాజులూరు మండలంలో బిజెపి బూత్ కమిటీలు నియామకాలు శరవేగంగా కొనసాగుతున్నాయని మండల అధ్యక్షులు సలాది వీరబాబు పేర్కొన్నారు.మండలలో వీరబాబు ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఈ బిజెపి బూత్ కమిటీలు ఇప్పటికే పలు గ్రామాల్లో పూర్తయినట్లు ఆయన తెలిపారు . డాక్టర్ బి.ఆర్ కోనసీమ జిల్లా బిజెపి అధ్యక్షులు యాళ్ల దొరబాబు ఆదేశాల మేరకు ప్రారంభించిన ఈకమిటీలు వేయడం ప్రారంభించిన రోజు నుండి మండలంలో పార్టీ శ్రేణులు ఎంతో ఉత్సాహంగా పనిచేస్తున్నారని వీరబాబు తెలిపారు. ఈ నేపథ్యంలోకాజులూరు మండలం అంద్రింగి గ్రామంలో, బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు, తలాటం అమ్మాజీ తన150,వ పోలింగ్ బూత్ కమిటీ పూర్తి చేసారు.దీంతో మంగళవారం అమ్మాజీ బిజెపి మండల అధ్యక్షులు సలాది వీరబాబుని కలిసి అందజేశారు వివరాల అందజేశారు సందర్భంగా వీరబాబు కాజులూరు మండల బిజెపి శాఖ తరపున అమ్మాజీని అభినందించారు.

## హర హర మహాదేవ శంభో శంకర అంటూ శివనామ స్వరంతో పిఠాపురం టౌన్ అంత మారుమోగింది

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో పాత గయ క్షేత్రంలో రెండవ కాశీగా పిలవబడుతున్న శ్రీ ఉమా కుక్కుటేశ్వర స్వామి రాజరాజేశ్వరి అమ్మవారి సాక్షిగా 41 రోజు శివమాల దీక్షతో పవిత్రమైన ఆ పరమశివుని దీక్షలో లీనమైన శివ భక్తులు శివమాల ధరించి మంగళవారం సాయంత్రం ఆ పరమశివుని పల్లకిలో ఊరేగింపుగా భాజాభాజంతరియాలతో మేల తాళాలతో వీరభద్ర వ్యాసాలతో స్వామివారిని తలుచుకుంటూ పాదయాత్ర చేశారు.శివమాల వేసుకున్న స్వాములు నెత్తిన ఇనుముల పట్టుకుని కఠిక ఉపవాసంతో పాతగయ క్షేత్రం నుండి పోలీస్ స్టేషన్. ఉప్పాడ సెంటర్ నుండి కోడూరు సెంటర్ చర్చి సెంటర్ నుండి పాత గేయ క్షేత్రం కి చేరుకున్న శివ స్వాములు గురువారం తెల్లవారుజామున శివ మాల వేసిన స్వాములు విడుముళ్ళు స్వామివారి శ్రీ రాజరాజేశ్వరి ఉమా కుక్కుటేశ్వర స్వామి వారి సమక్షంలో విడి ముళ్ళు సమర్పించడం జరుగుతది ఈ కార్యక్రమంలో పాత క్షేత్రం ఆలయ ఈవో మరియు ఆలయ సిబ్బంది శివ మాల ధరించిన స్వాములు తదితరులు పాల్గొన్నారు

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై అవగాహన సదస్సు

ప్రజా భూమి జగ్గంపేట







జగ్గంపేటలోని నెహ్రూ కాలనీలోని ప్రభుత్వ పాఠశాలలో ఐసిడిఎస్ సూపర్వైజర్ జి.సునీత ఆధ్వర్యంలో విద్యార్థినిలకు పలు చట్టాలపై అవగాహన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగ్గంపేట టిడిపిలో పూర్ణిమ హాజరయ్యారు.ఈ సందర్భంగా సిడిపిఓ పూర్ణిమ విద్యార్థినులకు గుడ్డు టచ్ టచ్ పై అవగాహన కల్పించారు. అదేవిధంగా బాలివివాహాలు పట్ల అవగాహన కల్పించారు.గుడ్ టచ్,"బ్యాడ్ టచ్ , స్వీయ రక్షణ, బాల్య వివాహాలు, తెలియని వయసులో ప్రేమ, ఆకర్షణ, సోషల్ మీడియాలో పరిచయాలు, ఆన్లైన్ వేధింపులు, ప్రేమ పేరుతో వలవేసి చేసే ఆర్థిక, శారీరక, మానసికంగా ఇబ్బందులు, మహిళలపై జరుగుతున్న నేరాలు, ఈవ్ టీజింగ్, మరియు చట్టాలపై కూడా విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు..

## వైసీపీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడికి మరో బిగ్ షాక్

**ద్వారంపూడి కుటుంబానికి చెందిన మరో రొయ్యల శుద్ధి పరిశ్రమ మూసివేతకు ఆదేశాలు**
**నోటీసులు జారీ చేసిన కాలుష్య నియంత్రణ మండలి**
**ఆగస్టు 6న గురజనాపల్లిలోని రొయ్యలశుద్ధి పరిశ్రమను మూసివేయించిన అధికారులు**

ప్రజాభూమి, కాకినాడ




వైసీపీ సీనియర్ నేత, కాకినాడ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డికి కూటమి సర్కార్ మరో బిగ్ షాక్ ఇచ్చింది. ద్వారంపూడి కుటుంబానికి చెందిన మరో రొయ్యల శుద్ధి పరిశ్రమ మూసివేతకు ఆదేశాలు జారీ అయ్యాయి. కాకినాడ జిల్లా కరప మండలం గురజనాపల్లిలో ద్వారంపూడి కుటుంబానికి చెందిన రొయ్యలశుద్ధి పరిశ్రమలో ఉల్లంఘనలు గుర్తించి ఈ ఏడాది ఆగస్టు 6న అధికారులు దానిని మూసివేయించారు. తాజాగా, ప్రత్తిపాడు మండలం లంపకలోవ సమీపంలోని వీరభద్ర ఎక్స్‌పోర్ట్స్ పేరిట ఉన్న రెండో యూనిట్‌ను మూసివేయాలంటూ కాలుష్య నియంత్రణ మండలి విశాఖపట్నం జోనల్ కార్యాలయం నిన్న ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అధికారులు నిర్వహించిన తనిఖీల్లో పరిశ్రమలో అతిక్రమణలు గుర్తించారు. ఆ అతిక్రమణలను సరిదిద్దుకోవాలని పీసీబీ నోటీసులు జారీ చేసినా యాజమాన్యం స్పందించకపోవడంతో ఉత్పత్తి నిలిపివేయమని (క్లోజింగ్ ఆర్డర్) ఉత్తర్వులు ఇచ్చారు.

## సిపిఎం మార్కాపురం పట్టణ కార్యదర్శిగా డీకేఎం రఫీ

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పట్టణ సిపిఎం కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన రఫీ మాట్లాడుతూ మార్కాపుర జిల్లాను వెంటనే ఏర్పాటు చేయాలి పూలసుబ్బయ్య వెలుగొండ మొదటి స్వరంగం ద్వారా నీటిని వెంటనే విడుదల చేయాలి ప్రభుత్వ మెడికల్ కాలేజీ ,నిర్మాణం వెంటనే పూర్తి.చేయాలి, డాక్టర్ల బదిలీలను నిలుపుదలచేయాలి. సిపిఎం.మార్కాపురం పట్టణ10వ మహాసభలు రెండవరోజున. సిపిఎం మార్కాపురం పట్టణ. నూతన కమిటీనిఎన్నుకోవడం జరిగింది. పట్టణ కార్యదర్శిగా డీకేఎం రఫీ కమిటీ సభ్యులుగా డి సోమయ్య, పి రూబెన్, జె రాజు,ఎస్.కె నన్నేసా, బి కాశయ్య, జి శార లను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకోవడంజరిగింది ఈసందర్భంగా మహాసభలో ప్రతినిధులు పలు తీర్మానాలు.ఏకగ్రీవంగాఆమోదించడం జరిగింది. వాటిలో మెడికల్ కాలేజీని వెంటనే నిర్మా ణం పూర్తి చేసి ప్రారంభించాలని, డాక్టర్ల బదిలీలు నిలుపుదల చేయాలని, మార్కాపురం కేంద్రంగా జిల్లా ఏర్పాటు ఇచ్చిన హామీ ప్రకారం మార్కాపురం జిల్లా ఏర్పాటు చేయాలని, పట్టణంలోని అన్ని వార్డులకు పైప్ లైన్ నిర్మాణం ఏర్పాటుచేసి సాగర్ వాటర్ ప్రజలకు అందించాలని, అర్హులందరికీ ఇంటి స్థలాలు, గృహ రుణాలు మంజూరు చేయాలని టిట్కో గృహాలు పూర్తి చేసి వెంటనే లబ్ధిదారులకు ఇవ్వాలని, రెవెన్యూ డివిజన్ కేంద్రం గా ఉన్న మార్కాపురంలో గవర్నమెంట్ జూనియర్ కాలేజీ,డిగ్రీ కాలేజీ, పీజీ కళాశాలను ఏర్పాటు చేయాలని, మార్కాపురం చెరువు కట్టను అభివృద్ధి చేసి మినీ ట్యాంక్ బాండ్ గా మార్చాలని, పశ్చిమ ప్రకాశం కు నీటి వనరులకు ఉన్న ఏకైక మార్గమైనా పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు మొదటి సొరంగం ద్వారా నీటిని వెంటనే విడుదల చేయాలని, అందుకు అవసరమైన కేటాయింపులు బడ్జెట్లో 2000కోట్లుకేటాయించాలని మహాసభలో ఏకగ్రీవంగా తీర్మానాలను ఆమోదించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం రమేష్ మాట్లాడుతూ అధికారంలో ఉన్న టిడిపి కూటమి ప్రభుత్వం సమస్యలు పరిష్కరించాలని, తీర్మానాల అమలు కోసం రానున్న కాలంలో పోరాటాలు సిద్ధం కావాలని ఆయన అన్నారు.

## సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం





ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం. సుబ్ర హ్మణ్య షష్టి పర్వదినము పురస్కరించుకొనిశ్రీ షిర్డీ సాయిబాబా మందిరం నెహ్రూ బజార్ మార్కాపురం నందు వెలిసిన శ్రీ చంద్ర మౌలీ స్వర దేవాలయం నందు వెలిసిన సుబ్రహ్మణ్య స్వామి కి ప్రతి రోజూ మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం జరుపుచు మంగళ వారం శ్రీ షిర్డీ సాయిబాబా మందిరం కల్యాణ మండపం లో వల్లిసామెత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణ జరిగినది.ఉభయ దారులు గా శ్రీ నాథ్ ,పద్మావతి సీడీపీవో వై.పాలెం దంపతులుపీటలపైకూర్చొని ,మైలటూరు రవి, రంగా వేదపండితులు వేద మంత్రాలతో కళ్యాణోత్సవం నిర్వహించినారు. సుమారు 500 మందిభక్తులుపాల్గొని తిలకించారు. తదుపరిఅన్నదానంనిర్వహించినారు.మందిర ప్రెసిడెంట్ పేరంసత్యనారాయణ ప్రధాన కార్యదర్శి గోపాలుని హరి హర రావు కోశాధికారి నాగరాజు వైస్ ప్రెసిడెంట్ రామడుగు నాగ గోపి, కమిటీ సభ్యులు మహిళా సభ్యులు యువజన సభ్యులు భక్తులు పాల్గొని కార్యక్రమము నిర్వహించినారు.

## మానవత్వం చాటుకున్న ఎమ్మార్వో చిరంజీవి

ప్రజాభూమి మార్కాపురం





మార్కాపురం పట్టణంలోని పూల సుబ్బయ్య. కాలనీలో నివసిస్తున్న టువంటి ప్రభావతి లక్ష్మీకాంతమ్మ భర్త సుధాకర్. ఆదరించే వారు లేకపోవడంతో. తీవ్రంగా ఇబ్బంది పడుతున్న లక్ష్మీకాంతమ్మ కు ఇరుగు పొరుగువారు జిల్లా కలెక్టర్ కు తెలియ జేయడంతో ఆమె వెంటనే స్పందించి ఎమ్మార్వో చిరంజీవిని ఫోన్ చేసి ఆమెను వృద్ధాశ్రమంలో చేర్చే విధంగా చూడాలని ఆదేశించారు స్పందించిన ఎమ్మార్వో వాసవి వృద్ధాశ్రమం ప్రెసిడెంట్ గొంట్ల కృష్ణకు కు సమాచారం ఇవ్వడంతో ఆయన వెంటనే ఆశ్రమ ఫౌండర్ రంగనాయకులకు చర్చించి ఆశ్రమంలో చేర్పించారు ఈ కార్యక్రమంలో వీఆర్వో కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## ప్రధానోపాధ్యాయుని సస్పెన్షన్ వెంటనే ఉపహరించు కోవాలి

### ఏపీటీఎఫ్ సంఘం నాయకుల డిమాండ్

ప్రజాభూమి, హిందూపురం



మడకశిర మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థి చేతన్ ను మేనమామ విరామం సమయంలో వచ్చి తీసుకెళ్లి దారుణంగా హత్య చేయడం బాధాకరమని, అయితే దీనికి బాధ్యులుగా చేస్తూ ప్రధానోపాధ్యాయులు బాబేజ్ ను సస్పెండ్ చేయడం, వ్యాయామ ఉపాధ్యాయురాలు ప్రసూనకు షో కాజ్ నోటీసులు జారీ చేయడం ఎంతవరకు సబబని ఏపీటీఎఫ్ హిందూపురం మండల శాఖ నాయకులు మంగళవారం పత్రికా ప్రకటనలో ఖండించారు. ఉన్నత పాఠశాలల్లో రక రకాల యాప్ లతో బోధన, బోధనేతర సిబ్బంది తీవ్ర ఒత్తిళ్ళతో విధులు నిర్వహించాల్సి వస్తోందన్నారు. ఇలాంటి పరిస్థితిల్లో సస్పెన్షన్లు, షోకాజ్ నోటీసులు వంటి చర్యలు తీసుకోవడం సరికాదన్నారు. వెంటనే వారిపై తీసుకున్న చర్యలను ఉపసంహరించుకోవాలని ఎపిటిఫ్ జిల్లా కార్యదర్శి అంజినామూర్తి, సీనియర్ నాయకులు గురు రాజారావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాందాస్ నాయక్, రవి శేఖర్, ఆడిట్ కన్వీనర్ నారాయణస్వామి, హిందూపురం, పరిగి, లేపాక్షి మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాగరాజు, నారాయణస్వామి, రామలింగం, కల్లూరు ఫణి కుమార్ లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ఘర్షణ కేసులో ఇరువురు అరెస్ట్

ప్రజా భూమి ముద్దనూరు



మండల పరిధిలోని వేరుపుచెర్ల గ్రామంలో గత నాలుగు రోజుల క్రితం గొర్రెలు దొంగతనం చేయబడ్డాయని ఘర్షణ పడ్డ వారిలో ఇరువురిని పోలీసుల అరెస్టు చేశారు. పోలీసుల సమాచారం మేరకు మంగళవారం చిన్న దుద్యాల సమీపంలోని క్రాస్ రోడ్డు వద్ద ఘర్షణ పడ్డ ఈశ్వరయ్య శివ శంకర్ అనే ఇరువురి ముద్దాయిలను అరెస్టు చేసి ఘర్షణ సమయంలో వీరు వాడిన బొలెరో వాహనాన్ని, కొడవలిని సీజ్ చేసి రిమాండ్ కు పంపినట్లు పోలీసులు పేర్కొన్నారు.

## విద్యుత్ ఛార్జీలు పెంచి మరో భారం మోపొద్దు :ప్రభుత్వానికి వైసీపీ నేత సయ్యద్ గౌస్ మోహిద్దీన్ హితవు

ప్రజా భూమి మార్కాపురం



మార్కాపురం వైసిపి మైనార్టీ నేత గౌస్ మొహిద్దిన్ మాట్లాడుతూఇప్పటికే నిత్యసవర వస్తువు ధరల పెరుగుదలతో జీవనం అస్తవ్యస్తంగా కొనసాగిస్తున్న సామాన్యుడిపై విద్యుత్ ఛార్జీల పెంచి కుంగదీయవద్దని ఏపీలోని కూటమి ప్రభుత్వానికి వైసీపీ మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ సూచించారు. విద్యుత్ ఛార్జీలను పెంచిన కూటమి ప్రభుత్వం పెద ప్రజలపై భారం వేసేందుకు సిద్ధమవుతోందని, ఇది ఏమాత్రం సరైంది కాదని ఆయనపేర్కొన్నారు. పేదలను ఆదుకొంటామని అధికారంలోకి వచ్చిన సర్కార్ ఆదుకోవాల్సింది పోయి మరింత కుంగదీసేందుకు సిద్ధమవుతోందని ఆయన విమర్శించారు. ఇప్పటికే పెరిగిన ధరలతోప్రజలుసతమతమవుతుంటే మరోవైపు అకాల వర్షాలు వంటి అనార్థాలతో జనజీవనం మరింత దుర్లభంగా మారిందని ఆయన చెప్పారు. ఈ సమయంలో ప్రజలను ఉదారంగా ఆదుకోవాల్సిన ప్రభుత్వం మరింత భారం మోపేలా విద్యుత్ ఛార్జీలను పెంచే దిశగా అడుగులేయడం శోచనీయమన్నారు. ఇది ముమ్మాటికి ప్రజల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న ఆరాచక చర్యగానేచూడాల్సి వస్తుందన్నారు . విద్యుత్ ఛార్జీలు పెంచే నిర్ణయం కూటమి సర్కార్వెనక్కి తీసుకోకపోతే మాత్రం గతంలో మాధిరి విద్యుత్ ఉద్యమం కారణంగా చంద్రబాబు సర్కార్ ఎలా కూలిందో ఇపుడూ అదే పరిస్థితి ఉత్పన్నమవుతుందని సయ్యద్ గౌస్ మోహిద్దీన్ హెచ్చరించారు.

## ఘనంగా అంతర్జాతీయ విభిన్న ప్రతివవంతుల దినోత్సవం వేడుకలు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం జిల్లాపరిషత్ బాలుర పాఠశాలలో అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవంఘనంగా నిర్వహించడం .జరిగింది. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమానికి .పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునగాల అధ్యక్షత వహించి ప్రతి ఒక్కరు విభిన్న ప్రతిభావంతులలోని ప్రతిభను గుర్తించి వారి ఉన్నతికి చేరుకునేలా కృషి. చేయాలని పేర్కొన్నారు.మండల విద్యాశాఖ అధికారి బి రామదాస్ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని విభిన్న ప్రతిభావంతుల్లో అంతర్లీనంగా దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడం ద్వారా సమాజానికి ఎంతో మేలు జరుగుతుందని అన్నారు..మరో ముఖ్యఅతిథిగా హాజరైన మండల విద్యాశాఖ అధికారి కే శర్వాణి మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల శక్తిని గుర్తించి తల్లిదండ్రులు సరైన శ్రద్ధ వహించడం వలన వారి ఉన్నతికి చేరుకునేలా చేయగలరని అభిలాషించారు. ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతుల అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నదని వివిధ రకాలైన ప్రోత్సాహకాలను అందిస్తుందని వాటిని ఉపయోగించుకోవాలని కోరారు.. ఈ సందర్భంగా పాఠశాలలో పనిచేయుచున్న విభిన్న ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు వి.ఆంజనేయులు. సి.హెచ్.రజనీకుమార్.. ఈ.రామాంజనేయరెడ్డి..శివ శంకర్ రెడ్డి తదితరులు మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులు ఎవరికీ తీసిపోరని వారు ఉన్నత శిఖరాలను చేరుకోవడం వెనక వారి యొక్క శ్రద్ధ ఉన్నతికి తోడ్పాటును అందించినటువంటి తల్లిదండ్రుల కృషి తదితర విషయాలని అలాగే వారి యొక్క అనుభవాలను పంచుకోవడం జరిగింది.పాఠశాలలో స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ వెంకట్రామిరెడ్డి.భవిత కేంద్రం ఐఈఆర్టీ డి. శ్రీనివాసులు ..లక్ష్మీదేవి తదితరులు మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని సదుపాయాలనుఉపయోగించుకోవాలని ప్రతిరోజు తమ పిల్లల్ని పాఠశాలకు తీసుకొని రావాలని సూచించారు. ఈసందర్భంగా విభిన్న ప్రతిభావంతులైన ప్రధానోపాధ్యా యులు..ఉపాధ్యాయులను..సన్మానించడం జరిగింది.వివిధ రకాల పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతి ప్రధానంజరిగింది..విద్యార్థులకు. తల్లిదండ్రులకి పండ్లు.మిఠాయిలు పంపిణీ చేశారు. పాఠశాల ఉపాధ్యా యులు.. సిబ్బంది.విభిన్న ప్రతిభావంతుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు

## వ్యసనాలకు బానిసలై బంగారు భవిషత్ పాడుచేసుకోవద్దు పట్టణ ఎస్ఐ

ప్రజాభూమి మార్కాపురం





మార్కాపురం పట్టణం లోని స్థానిక కమలా జూనియర్ కళాశాల ఆడిటోరియం నందు మంగళవారం ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు వన్ టౌన్ ఎస్ ఐ ఎం సైదుబాబు, టూ టౌన్ ఎస్ ఐ డాక్టర్ రాజమోహన్ రావు లు కళాశాల విద్యార్థులకు అవగాహన.సదస్సునిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ ఐ రాజమోహన్ రావు మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వలన జరిగే అనార్థాలు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నియమాలపై విస్తృత అవగాహన కల్పించారు.నేటి యువత మనీ, మత్తు, మగువ చుట్టూ తిరుగుతూ తమ జీవితాలు నాశనం చేసుకుంటున్నారని, అవగాహనతో మెలగాలని సూచించారు.. పిల్లలు స్మార్ట్ ఫోన్లలో సోషల్ మీడియా వినియోగిస్తున్న సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరణ ఇచ్చారు. ఫేక్ ఎస్ఎంఎస్ లు, ఓటీపీ మోసాలు, బ్యాంకు నుండి అని ఫోన్లు, వాట్సప్‌ల ద్వారా వచ్చే ఫేక్ లింక్స్, ఫేక్ లోన్ యాప్స్, మీ కేవైసీ పెండింగ్ అని జరిగే మోసాలు, డిజిటల్ అరెస్ట్ అనగా పోలీస్, సిబిఐ, వివిధ ఉన్నత శాఖల అధికారులంటూ ఫోన్ చేసి డబ్బులు వసూలు చేయడం వంటి ఇతర సైబర్ మోసాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఒకవేళ సైబర్ క్రైమ్ లో బాధితులయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 ఫిర్యాదు చేసి తగిన వివరాలు తెలపడం ద్వారా కొంతమేర నష్టపోయిన డబ్బును తిరిగి పొందచ్చని తెలపడం జరిగింది. వన్ టౌన్ ఎస్ ఐ ఎం సైదు బాబు మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, విద్య మరియు భవిష్యత్తు గురించి వివరించారు. వ్యసనాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. ఒకసారి డ్రగ్స్ కేసుల్లో పట్టుబడి పోలీసు రికార్డ్స్ లో పేరు నమోదయ్యితే భవిష్యత్తులో ఉద్యోగాలు పొందలేరని, విద్యార్థులు క్రమ శిక్షణతో బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. మీకు ఎవరికైనా మాదకద్రవ్యాల సంబంధిత కార్యకలాపాల సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, మాదక ద్రవ్యాలు లేని సమాజ నిర్మాణంలో మీరు కూడా భాగస్వామ్యం కావాలన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని, రహదారులపై హెల్మెట్ మరియు సీటు బెల్ట్ ధరించడం, మైనర్ లు వాహనం నడపకూడదని, ర్యాష్ డ్రైవింగ్ చేయకూడదని, ప్రతి ఒక్కరూ బాధ్యత గల పౌరులుగా రహదారి భద్రత నియమాలను పాటించి మెరుగైన సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.క్రమశిక్షణతో బాధ్యతగా చదువుకొని మీ యొక్క తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి.విద్యార్థి దశ నుండి మంచి క్రమశిక్షణ కలిగి, చదువుకున్నటువంటి వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని ఈ అవగాహన కార్యక్రమంలో తెలియజేశారు.

## జగన్మోహన్ రెడ్డి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి

### టిడిపి నాయకులకు పులివెందులంటే ఎందుకు చిన్న చూపు

### కాంగ్రెస్ పార్టీపులివెందుల నియోజకవర్గం ఇంచార్జ్ మూలంరెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి

ప్రజాభూమి పులివెందుల



మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని, గత ఐదేళ్ల వైకాపా పాలనలో అభివృద్ధి శూన్యమని కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గ ఇంచార్జ్ మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి అన్నారు. మంగళ వారం ఆయన పులివెందుల మండల అధ్యక్షులు తుమ్మలూరు అనిల్ కుమార్ రెడ్డి తో కలిసి పట్టణంలోని జగనన్న కాలనీలో నిలిచిపోయిన ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పేద ప్రజలకు ఇచ్చిన ఎనిమిది వేల ఇళ్ల నిర్మాణ పనులు నిలిచి పోయాయని ఆయన అన్నారు. ఇల్లు లేని ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని అప్పులు చేసి 35 వేలరూపాయలు చెల్లిస్తే గత ప్రభుత్వంలో నిలిచిపోయిన ఇండ్ల నిర్మాణ పనులను ఈ ప్రభుత్వం కూడా పులివెందులపై చిన్న చూపు చూస్తుందన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే పులివెందుల రూపురేఖలు మారుస్తామని చెప్పిన టిడిపి నాయకులు జగనన్న కాలనీలో నిలిచిపోయిన ఇండ్ల గురించి ఎందుకు పట్టించుకోలేదని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పులివెందులపై చిన్న చూపు చూడకుండా నిలిచిపోయిన ఇళ్లను త్వరితగతిన పూర్తి చేయించి పేదలకు పంపిణీ చేయాలన్నారు. పులివెందులను చిన్నచూపు చూసి జగనన్న కాలనీలో ఇళ్లను అలానే వదిలేస్తే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేసేందుకు కూడా మేము సిద్ధమన్నారు. గత ప్రభుత్వంలో ఐదు సంవత్సరా లలో అభివృద్ధి శూన్యమన్నారు. దివంగత ముఖ్య మంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి చేసిన అభివృద్ధి పులివెందులలో కనిపిస్తుందని అభివృద్ధి అంటే వైయస్ రాజశేఖర్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి అంటే అభివృద్ధిని అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవు తుందన్నారు.ఇప్పటికైనా ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు పులివెందులను ప్రత్యేకంగా దృష్టిలో పెట్టుకుని నిలిచిపోయిన ఇంటి నిర్మాణా లను త్వరగా పూర్తిచేసి పేదలకు పంపిణీ చేయాల న్నారు. ఈ కార్యక్రమంలో పులివెందుల మండల అధ్యక్షులు తుమ్మలూరు అనిల్ కుమార్ రెడ్డి, నాయకులు వినోద్ కుమార్ రెడ్డి ,శంకర్ రెడ్డి, రాజారెడ్డి, అంకిరెడ్డి అనిల్ కుమార్ రెడ్డి ,సాయి తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం

ప్రజా భూమి, లేపాక్షి

మండల కేంద్రమైన లేపాక్షి లోని భవిత కేంద్రంలో మండల విద్యాధికారి కుళ్లాయప్ప ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎంఈఓ కుళ్లాయప్ప మాట్లాడుతూ, నేటి ఆధునిక సమాజంలో దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించడం జరిగిందన్నారు. సకలాంగులతో పాటు దివ్యాంగులు కూడా ఉన్నత శిఖరాలకు ఎదిగారన్నారు. ఎవరు కూడా దివ్యాంగులను అగౌరవ పరచరాదన్నారు. కారణాంతరాల వల్ల వారు దివ్యాంగులు అయ్యారే తప్ప, సకలాంగులతో పాటు అన్ని రంగాల్లో రాణించడం జరుగుతుందన్నారు. ప్రతి దివ్యాంగుడికి ఏడాదికి మూడు వేల రూపాయలను రవాణా అవసరాల నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం వారి ఖాతాలకు జమ చేయడం జరుగుతుందన్నారు. అనంతరం వారు కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో ఓరియంటల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వివిసిగిరి, ఐ ఈ ఆర్ పి నరసమ్మ, ఫిజియోథెరపిస్ట్ రంగరాజు, ఎమ్మార్సీ సిబ్బందితోపాటు పలువురు పాల్గొన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగులకు నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనపరచిన వారికి బహుమతులను అందజేశారు.



## బాబూ రాజేంద్ర ప్రసాద్ ఆదర్శనీయుడు

### - ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్. ఎన్ తులసి రెడ్డి

ప్రజాభూమి, కడప



భారత తొలి రాష్ట్రపతి, భారత రత్న స్వర్గీయ బాబూ రాజేంద్ర ప్రసాద్ గొప్ప దేశ భక్తుడు, స్వాతంత్ర్య సమర యోధుడనీ రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి కొనియాడారు. బాబు రాజేంద్ర ప్రసాద్ 140 వ జయంతి నీ కాంగ్రెస్ నాయకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ మహాత్మా గాంధీ పిలుపు మేరకు రాజేంద్ర ప్రసాద్ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని, సహాయ నిరాకరణ ఉద్యమం,ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమం లో పాల్గొని జైలు జీవితం గడిపాడన్నారు. 1934 నుండి 1940 వరకు 6 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులుగా పార్టీ పటిష్టతకు కృషి చేశారన్నారు. పండిట్ నెహ్రూ మంత్రి వర్గం లో దేశపు తొలి వ్యవసాయ మంత్రిగా రాజేంద్ర ప్రసాద్ సేవ చేసారన్నారు. రాజ్యాంగ పరిషత్ అధ్యక్షునిగా భారత రాజ్యాంగ నిర్మాణం లో కీలకపాత్ర పోషించారు. 1950 నుండి 1962 వరకు 12 సంవత్సరాలు భారత తొలి రాష్ట్రపతి గా సేవలందించడమే కాకుండా రెండు పర్యాయాలు రాష్ట్రపతి అయిన ఏకైక నాయకుడు. ఆయన భారత రత్న బిరుదాంకితుడు. బాబూ రాజేంద్ర ప్రసాద్ జీవితం ప్రతి భారతీయునికి ఆదర్శం, అనుసరణీయం, మార్గదర్శకం, స్ఫూర్తిదాయకం అని తులసి రెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సుబ్రమణ్యం, అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న, మహబూబ్ బాషా, బద్రినాథ్, ఆరుసేర్ల సుబ్బరాయుడు, రమణ పాల్గొన్నారు.

## బ్రాహ్మణ కాల్వ గ్రామాన్ని చుట్టుముట్టిన వరద నీరు

ప్రజాభూమి, రామచంద్రపురం



గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు రామచంద్రపురం మండలంలోని బ్రాహ్మణ కాల్వ గ్రామాన్ని వరద నీరు చుట్టుముట్టింది. గ్రామాన్ని వరద నీరు చుట్టుముట్టడంతో పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, సాఫ్ట్వేర్ ఉద్యోగులు వారి కష్టాలు వర్ణనాతీతంగా మారాయి. తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండలం రావిల వారి పల్లె పంచాయతీ బ్రాహ్మణ కాలువ గ్రామాన్ని గత కొద్దిరోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వర్షపునీరు చుట్టుముట్టింది. గ్రామస్తులు బయట పోవాలన్న అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాఠశాలకు వెళ్లే విద్యార్థులు మోకాటి లోతు నీటిలో నడుచుకుంటూ వెళ్తున్నారు. సాఫ్ట్వేర్ ఉద్యోగస్తులు వారి కష్టాలు వర్ణనాతీతంగా మారి ఇల్లు వదిలి తిరుపతికి వెళుతున్నారు. కొద్దిరోజులపాటు మా గ్రామానికి బంధువులు ఎవరు రాకండి అని గ్రామస్తులు కోరుతున్నారు. వర్షపు నీరు గ్రామాన్ని చుట్టుముట్టడంతో గ్రామంలో ఏ ఇల్లు ఎప్పుడు పడిపోతుందో అని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. పశువుల మేత నీటితో తడిసిపోయింది. అనేకమంది విద్యార్థులు పాఠశాలకు వెళ్లకుండా ఇంటిలోనే ఉండిపోయారు.

ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వర్షం వచ్చిందంటే మా గ్రామాన్ని వర్షపు నీరు చుట్టుముట్టడం సంప్రదాయంగా మారిపోయింది అన్నారు. 2014 నుంచి అనేకమంది అధికారులకు, నాయకులకు మా గ్రామం కష్టాలపై వినతి పత్రాలు ఇచ్చిన ఇంతవరకు ఎవరు స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## దివ్యాంగులకు శాశ్వత ప్రాతిపదికన ఉపాధి కల్పించాలి ..!

### పట్టెడన్నం సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మణికంఠ..

ప్రజా భూమి,చంద్రగిరి:



అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పట్టెడన్నం సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మణికంఠ పూలమాలవేసి నివాళులర్పించారు. అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా చంద్రగిరి పాతపేట టవర్ క్లాక్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పట్టెడన్నం సేవా సమితి దివ్యాంగుల రాష్ట్ర అధ్యక్షులు మణికంఠ ముఖ్య అతిథిగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల పట్ల వివక్షత చూపిస్తున్నదని వికలాంగులకు అందవలసిన సంక్షేమ పథకాలు సకాలంలో అందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.బ్లాక్ లాగ్ పోస్టులు భర్తీ మెడికల్ కార్డులు.పంపిణీ లో జాప్యం జరుగుతుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న వికలాంగుల సమస్యలను పరిష్కరించాలని వారి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పట్టెడన్నం సేవా సమితి సంఘం సభ్యులు,ఉషారాణి,సునీత, సుజాత,దమ్ము రాయుడు,డి సునీత.గుర్రమ్మ.తదితరులు పాల్గొన్నారు.

## పంట సాగు చేసిన రైతులె పంట బీమా ప్రీమియం డబ్బులు చెల్లించాలి

### రబీ పంటలకు ప్రీమియం డిసెంబర్ 15 లోగా చెల్లించాలి. పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ఏవో కృష్ణారెడ్డి

ప్రజాభూమి ముద్దనూరు




పంటలు వేసిన రైతులు మాత్రమే ప్రీమియం చెల్లించాలని, రబీ పంట సాగులో ప్రీమియం చెల్లించుటకు డిసెంబర్ 15 ఆఖరి గడువు అని ఏవో కృష్ణారెడ్డి మాదన్న గారి పల్లె లో జరిగిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పేర్కొన్నారు.ఇందులో భాగంగా గ్రామంలో సాగు చేసిన శనగ, కంది,నువ్వు పంటలను పరిశీలించి రైతులకు తగు సలహాలు సూచనలు అందించినట్లు తెలిపారు.కంది పంట లో పూత,కాయ దశలో పురుగు ఆశించకుండా కొరాజిన్ అనే మందు ఎకరానికి 60 యమ్.యల్ 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలని కోరారు.అలాగే రబీలో సాగు చేసిన అన్ని పంటలను తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని సూచించారు.పంట నమోదు అన్ని పథకాలకు ప్రామాణికం అని తెలిపారు.అలాగే రబీలో సాగు చేసిన అన్ని పంటలను పంట నమోదు చేసుకుని తదుపరి పంట బీమా చెల్లించాలని కోరారు. ఆయా ఆర్ యస్ కె ల సిబ్బందిని సంప్రదించి పంట బీమా కొరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.అలాగే రైతులు తమ పోలములో ఏ పంట అయితే సాగు చేశారో ఆ పంట కు మాత్రమే పంట బీమా ప్రీమియం చెల్లించాలని తెలిపారు.ఒక పంట సాగు చేసి ఇంకో పంటకు బీమా డబ్బులు కట్టితే ప్రీమియం డబ్బులు నష్టపోతారని తెలిపారు.అలాగే పంట సాగు చేయకుండా పంట బీమా కొరకు ప్రీమియం చెల్లిస్తే కూడా డబ్బులు నష్ట పోతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహకులు అయాన్.రామసుందర్ గ్రామ రైతులు మాజీ సర్పంచ్ పి.చిన్న వెంకట సుబ్బయ్య, రమేష్ నాయిడు, రవి శంకర్ నాయిడు,ప్రసాద్ నాయిడు,లు తదితర రైతులు పాల్గొన్నారు

## వైఎస్ కుటుంబం పై నిందలు వేయడమే లక్ష్యంగా పెట్టుకున్న కూటమి ప్రభుత్వం

### మునిసిపల్ చైర్మన్ వల్లెపు వరప్రసాద్

ప్రజాభూమి పులివెందుల



రాష్ట్రం లో ఎక్కడ ఏ సమస్య జరిగినా వైఎస్ కుటుంబం పై నిందలు వేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని, ఎక్కడో సత్య సాయి జిల్లాలో జరిగిన సంఘటన ను తీసుకొచ్చి వైఎస్ అవినాష్ రెడ్డి పైన బురద చల్లడం దుర్మార్గ మైన చర్య అని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ అన్నారు ఈ సందర్భంగా మంగళవారం ఆయన విలేకరుల తో మాట్లాడుతూగత 20 సంవత్సరాలు గా వైఎస్ అవినాష్ రెడ్డి వ్యక్తిత్వం గురించి చాలా బాగా తెలుసు అని, ఆయన అటువంటి కార్యక్ర మాలు పోత్సహించడని ఆయన అన్నారు. అసలు సాయి అనే వ్యక్తి ఎవ్వరో కూడా మాకు తెలియదు అని ఆయన అన్నారు. ఇంతకు మునుపు కూడా వైఎస్ మనోహర్ రెడ్డి పైన చంద్ర బాబు నాయుడు దగ్గర కంప్లయింట్ చేసినట్లు ఆరోపణలు చేశార న్నారు. ఇంతవరకు నిరూపించలేక పోయారు అని ఆయన అన్నారు.ఏదైనా పత్రికల్లో వార్త రాసే ముందు నిజానిజాలు తెలుసుకొని రాయాలని, కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చ లేక ప్రభుత్వాన్ని నడపలేక ప్రజలను మభ్య పెట్ట దానికి రోజుకో డ్రామా ఆడుతూ డైవర్షన్ రాజకీయా లు చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వానికి ప్రజలు తొందరలో బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు.

## పద్మావతి అమ్మవారికి సారె సమర్పించిన చంద్రగిరి ఎమ్మెల్యే కుటుంబం

ప్రజా భూమి, తిరుచానూరు

తిరుచానూరు పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు టీటీడీ ఘనంగా నిర్వహిస్తుంది. సోమవారం సాయంత్రం బ్రహ్మోత్సవాలలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని కుటుంబం పద్మావతి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయానికి చేరుకున్న నాని కుటుంబ సభ్యులను వేద పండితులు, ఆలయ అధికారులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆలయంలో పట్టు వస్త్రాలను పూజా ద్రవ్యాలను అర్చకులకు అందించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శన అనంతరం వారికి వేద పండితుల ఆశీర్వచనం అందించారు. ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం ఆలయం వేలుపలకు వచ్చి మాట్లాడుతూ కళ్యాణ వెంకటేశ్వర స్వామి పద్మావతి అమ్మవారు కొలువై ఉన్న చంద్రగిరి నియోజకవర్గ అన్ని విధాల అభివృద్ధి అయ్యేటట్లు తనకు సహకరించాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ నియోజకవర్గానికి ఎమ్మెల్యే కావడం నా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. చారిత్రక నేపథ్యం కలిగిన ఈ నియోజకవర్గం ఆధ్యాత్మికతతో నిండి ప్రజలు క్షేమంగా ఉండాలని తెలిపారు. ఈనెల ఆరవ తేదీన జరగనున్న పంచమి తీర్థ మహోత్సవాన్ని ఎంతో వైభవంగా నిర్వహించనున్నారని తెలిపారు. పులివర్తి నాని



దంపతులతో పాటుగా , వారి కుమారుడు వినీల్ దంపతులు కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



## ఐతేపల్లి – రంగంపేట కురాకపోకలు స్తంభించాయి.!

### ఆప్రవాహంలోనే కాలువ దాటుకుని ప్రజల వద్దకు వెళ్లి భరోసా కల్పించిన ఎమ్మెల్యేపులివర్తి నాని..

ప్రజా భూమి ,చంద్రగిరి:



చంద్రగిరి మండల పరిధిలోని ఐతే పల్లి–రంగంపేటకు రాకపోకలు స్తంభించాయి.గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలు కారణంగా నీటి ప్రవాహం ఎక్కువై పులిత్తివారి పల్లి వద్ద రోడ్డుపై ప్రవహిస్తున్న నీరు వల్ల ఐతే పల్లి–రంగంపేటకురాకపోకలు స్తంభించాయి.విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పులివర్తి నానిఆ ప్రవాహం లోనే కాలువ దాటుకుని ప్రజల వద్దకు వెళ్లి భరోసా కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం ప్రజలను పట్టిపీడిస్తుందని,ప్రజల సంక్షేమం,ప్రజా పాలన మరిచి పాలించిన పాలకులు వల్ల ప్రజలకు ఇన్ని కష్టాలు వచ్చాయని, ఐతే పల్లి–రంగంపేట మార్గమధ్యంలో పులిత్తివారి పల్లివద్ద ఉన్న వంతెన కూలిపోయిన గత పాలకులు పట్టించుకోలేదనిఅన్నారు.వెంటనే మండల స్థాయి అధికారులను పిలిపించిసత్వరమే ఏర్పాట్లనుచేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు.ఎన్నికల సమయంలోగెలిచిన రెండు సంవత్సరాలలో వంతెనలు పూర్తి చేస్తాననిహామీ ఇచ్చానని,దానికి తగ్గట్టుగా ప్రణాళిక సిద్ధం చేసి సుమారు14కోట్ల60లక్షల రూపాయలతో బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదనలు ప్రభుత్వానికి అందించానని తెలిపారు.వీలైనంత త్వరలోనే బ్రిడ్జి నిర్మాణం పనులు చేర్పడతారని గ్రామస్తులకు నాని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేపులివర్తి నానికి ప్రజలు కృతజ్ఞతలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు.

## ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటాం

### -జిల్లా ఎస్పీ జగదీష్

ప్రజాభూమి, రాప్తాడు



జాతీయ రహదారిపై బ్లాక్ స్పాట్ ను గుర్తించి ప్రమాదాలు నివారణకు చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ జగదీష్ అన్నారు మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక జాతీయ రహదారి వద్ద ప్రమాదాలు జరిగే ప్రదేశాలను జిల్లా ఎస్పీ జగదీష్, ఆర్టిఏ అధికారులు పరిశీలించారు . ఈ సందర్భంగా వారు జాతీయ రహదారిపై మలు పుల వద్ద , చౌరస్తాల వద్ద తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని వాటిని దృష్టిలో ఉంచుకొని రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ప్రమాదా లను నివారించేందుకు కృషి చేస్తామని తెలిపారు అదేవిధంగా డ్రోన్లతో నేరాలను నియంత్రించేందుకు కృషి చేస్తున్నామని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రోన్లతో పర్యవేక్షిస్తామని సూచించారు ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి వెంకటేశ్వర్లు, డిటిసి వీర్రాజు , ఎన్ వి ఐ మనోజ్ రెడ్డి , ఎన్ హెచ్ ఐ డి ఈ చంద్రశేఖర్ రెడ్డి, సిఐ శ్రీ హర్ష సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

## అలరించిన విభిన్న ప్రతిభావంతుల నృత్యాలు.

### అల వెన్సులు పంపిణీ చేసిన హెచ్ఎం.

ప్రజా భూమి, లేపాక్షి:



మండల పరిధిలోని పులమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విభిన్న ప్రతిభావంతులు చేసిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ప్ర ధా నో పా ధ్యా య ు ు లు సుబ్బారావు అధ్యక్షతన ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విభిన్న ప్రతిభావంతులకు నిర్వహించిన పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన వారికి ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు బహుమతులను అందజేశారు. అనంతరం దివ్యాంగులు ప్రదర్శించిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా దివ్యాంగులకు పీఎం శ్రీ పాఠశాలకు వచ్చిన ఎస్కార్ట్ అలవెన్స్, ట్రాన్స్పోర్ట్ అలవెన్సును దివ్యాంగుల తల్లిదండ్రులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పఠాన్ బాబద్దీన్ ఖాన్, అస్వర్త నారాయణ ,అనిత, మెర్సి, సరోజమ్మ, గోవిందప్ప, గిరిధర్, దిలీప్ లతోపాటు విభిన్న ప్రతిభావంతుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తెదేపా సభ్యత్వం పేదలకు భరోసా

### -తెదేపా సభ్యత్వాల నమోదుకు 50,000 అందజేసిన సాకే జయరాముడు

ప్రజాభూమి, రాప్తాడు

తెలుగుదేశం పార్టీ సభ్యత్వంతో ఐదు లక్షల ప్రమాద బీమా వర్తించి పేదలకు భరోసా కల్పిస్తోందని ఇలాంటి కార్యక్రమానికి 500 సభ్యత్వాలకు ఉచితంగా పేదలకు అందించడానికి 50 వేల రూపాయలను పేదల సభ్యత్వాలకు ఇవ్వడం ఎంతో సంతోషమని 50 వేల రూపాయలు అందించిన సాకే జయరాముడును అభినందిస్తు న్నామని తెదేపా మండల ఇన్చార్జ్ ధర్మారపు మురళి అన్నారు ఈ సందర్భంగా మంగళవారం సాకే జయరాముడు మండల తెదేపా నాయకులు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో పేదలకు ఉచితంగా సభ్యత నమోదు చేయించేందుకు 50వేల రూపాయలను ధర్మవరపు మురళికి అందజేశారు . ఈ కార్యక్రమంలో మండల తెదేపా నాయకులు జయప్ప , గంగలకుంట రమణ , సాయినాథ్ , దేవర శ్రీరాములు , సాకే రామాంజన ేయులు, తదితర తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .



## కార్యదర్శులు సమయపాలన పాటించాలి

### -ప్రతి సచివాలయంలో ఫిర్యాదుల పుస్తకాన్ని ఏర్పాటు చేయాలి

### -సచివాలయ ఆకస్మిక తనిఖీలో డెలిగేట్ చైర్మెన్ బలరామిరెడ్డి

ప్రజాభూమి, హిందూపురంటౌన్



సచివాలయ కార్యదర్శులు సమయపాలన పాటిస్తూ ప్రజలు వారి వద్దకు తీసుకొచ్చే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని డెలిగేట్ మున్సిపల్ చైర్మెన్ బలరామిరెడ్డి సూచించారు. మంగళవారం పట్టణంలోని 13, 14వ సచివాలయాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాయలంలో ఎంత మంది కార్యదర్శులు విధులు నిర్వహిస్తున్నారు, ప్రస్తుతం ఎంత మంది ఉన్నారు, మిగిలిన వారు ఎక్కడికి వెళ్లారని అక్కడ ఉన్న సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం హాజరు పట్టిక, కార్యదర్శుల మూమెంట్ రిజిస్టర్, ఇతర రికార్డులను పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్క సచివాలయ కార్యదర్శులు వారి దృష్టికి వచ్చిన ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా పరిష్కరించాలన్నారు. సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం చేస్తే వారి పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ వారికి కేటాయించిన వార్డుల పరిధిలో నిత్యం అందుబాటులో ఉండాలన్నారు. ముఖ్యంగా సచివాలయాల్లో ఫిర్యాదుల పుస్తకాన్ని ఏర్పాటు చేసి ప్రజలు ఫిర్యాదు చేసిన సమస్యలను అందులో రాసి, పరిష్కరించిన అనంతరం ఎప్పుడు పరిష్కరించారనే వివరాలను నమోదు చేయాలన్నారు. పురపాలక సంఘంలో వివిధ సచివాలయాల్లో విధులు నిర్వహిస్తున్న కొంత మంది కార్యదర్శులు హాజరు పట్టికలో సంతకం చేసి, అవసరం లేకున్నా మూమెంట్ రిజిస్టర్ సంతకం చేసి వెళ్లి పోతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఆకస్మిక తనిఖీల్లో నిజం అని తేలితే ఆలాంటి వారిని ఉద్యోగంలో నుంచి తొలగించే విధంగా మున్సిపల్ ఉన్నతాదికారులకు సూచిస్తామన్నారు.

## పుట్లూరు చెరువులకు నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ.

ప్రజాభూమి, పుట్లూరు.

పుట్లూరు మండలంలోని సంజీవపురం వద్ద ఉన్న సుబ్బరాయ సాగర్ నుండి మంగళవారం శింగనమలఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ సుబ్బరాయ సాగర్ నుండినీటిని విడుదల చేశారు. రైతులు కార్యకర్తలతో కలిసి గేట్లను ఎత్తి నీటిని విడుదల చేయడం జరిగినది. నీరు పుట్లూరు, కోమటికుంట్ల, గరుగు చింతలపల్లి గ్రామాలలో ఉన్న చెరువులను నీటి ద్వారా నింపటానికి చర్యలు తీసుకుంటామని రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూస్తామని ఆమె తెలిపారు

## "అనంత"లో రాష్ట్ర ఫుడ్ ప్రాసెసింగ్ బృందం పర్యటన

ప్రజాభూమి, అనంతపురము



వ్యవసాయ, ఉద్యానవన, ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీకి చెందిన ఉన్నతాధికారుల బృందం అనంతపురం జిల్లాలో వేరుశెనగ ప్రాసెసింగ్ కేంద్రాలను సందర్శించి రైతులతో మమేకమై వారి అవసరాలను తెలుసుకున్నారు. మంగళవారం హార్టికల్చర్ డిప్యూటీ డైరెక్టర్ సాజా నాయక్ నేతృత్వంలోని బృందం, జపాన్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్ ఏజెన్సీ(జైకా) ప్రాజెక్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న బృందం సభ్యులు కిషోర్, అనంతపురం జాయింట్ డైరెక్టర్ ఉమామహేశ్వరమ్మ, వ్యవసాయ అధికారులు విజయ్ కుమార్, రాకేష్ నాయక్ కూడేరు మండలంలో ప్రస్తుతం ఉన్న వేరుశెనగ ప్రాసెసింగ్ కేంద్రాలను సందర్శించారు. ఈ బృందం ముందుగా ముద్దలాపురంలోని రైతు నేస్తం ఫుడ్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ను సందర్శించారు. ఆ తర్వాత కూడేరు సమీపంలోని కార్డ్స్ సంస్థ సౌకర్యాన్ని సందర్శించి, జైకా ప్రాజెక్ట్ కింద అనంతపురం జిల్లాలో ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు ఆవశ్యకతను అర్థం చేసుకోవడానికి వేరుశెనగ విత్తే రైతులతో సంభాషించారు.అనంతపురం జిల్లాలో వేరుశెనగ ప్రాసెసింగ్, కర్నూలులో ఉల్లి, నంద్యాలలో మొక్కజొన్న మరియు విజయనగరంలో కృష్ణా జిల్లాల్లో వరితో పాటు ప్రస్తుతం ఉన్న సౌకర్యాలను అంచనా వేయాలని రాష్ట్ర ప్రభుత్వం బృందాన్ని కోరింది. ముద్దలాపురంలోని రైతు నేస్తం కర్మాగారంలో, బృందం 20 మంది వేరుశెనగ రైతులతో మాట్లాడారు. సాగు ఖర్చు, మార్కెట్ ధరలను ఈ కమిటీ అర్థం చేసుకుంది.ముద్దలాపురం, కలగళ్లకు చెందిన సుబ్బమ్మ, సరళ వంటి మెజారిటీ రైతులు గతేడాది వేరుశెనగ సాగు చేసినా గిట్టుబాటు ధర రాకపోవడంతో కంది, మిర్చి పంటల సాగు వైపు మొగ్గు చూపారు. కరుట్లపల్లికి చెందిన అక్కమ్మ, జల్లిపల్లికి చెందిన లక్ష్మీదేవితో పాటు పలువురు మాట్లాడుతూ, గతేడాది మంచి పంట ఉండగా గిట్టుబాటు ధర రాకపోవడంతో ఎర్రగ్రామం, మిర్చి, ఆముదం పంటల వైపు మళ్లినట్లు తెలిపారు. వ్యవసాయశాఖ సంయుక్త సంచాలకులు ఉమామేశ్వరమ్మ మాట్లాడుతూ.. వ్యవసాయ శాఖ ద్వారా త్వరలో వివిధ క్లస్టర్లలో వ్యవసాయ కార్యకలాపాలకు డ్రోన్ ఫ్లయింగ్, మరమ్మతులపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. రైతు నేస్తం సీఈవో జె. మురళీకృష్ణ కూడా హాజరయ్యారు.

ప్రజాభూమి



## చిత్రలేఖనం ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు

ప్రజా భూమి ఒంటిమిట్ట:



అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మంగళవారం నాడు కొత్త మాధవరం జడ్పీ హైస్కూల్లో విద్య అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు చిత్రలేఖనం ఫోటోలు నిర్వహించారు. ఇందులో ప్రతిభ చూపిన విద్యార్థినులకు ప్రత్యేక విద్యా పాఠశాల సహాయకులు ఎం సుగుణ హెచ్ఎం ఎం నాగలక్ష్మి చేతులమీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరిగింది సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హై స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగరాజు

ప్రజాభూమి, పులివెందుల(సింహాద్రిపురం)



సింహాద్రిపురం మండలం కోవరంగుట్టపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఆశా డే సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగరాజు ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బంది కి ఆశా కార్యకర్తలకు తగు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రోగ్రాములు గురించి రివ్యూ చేయడం జరిగినది అన్నారు. దానిలో ముఖ్యంగా గర్భవతులు, అభా మ్యాపింగ్, ఎన్.సి.డి.సి.డి సర్వే, ఆర్.బి.ఎస్.కె హెల్త్ స్క్రీనింగ్ గురించి తగు సూచనలు చేసి, ప్రస్తుతం వర్షాలు వస్తున్నాయి కాబట్టి సీజనల్ వ్యాధులకు ప్రజలు గురి కాకుండా జాగ్రత్తలు పాటించాలి అని తెలిపారు. ప్రతి శుక్రవారం డ్రైడే కార్యక్రమము సక్రమముగా నిర్వహించాలని ఆయన తెలిపారు. దోమకాటు కు గురి కాకుండా జాగ్రత్తలు పాటించాలి ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమములో ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి పులివెందుల డాక్టర్: ఖాజా మొహిద్దీన్, డాక్టర్: ప్రవంతి, డాక్టర్: ప్రత్యూష, ఏ.యం.ఓ. వెంకటరెడ్డి, ఖాజా మోహిన్, సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య, సీనియర్ అసిస్టెంట్ నరేష్, సూపర్ వైజర్ రాఘవ ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాతిరెడ్డిపల్లె లో పంట పొలాలలో పులి పిల్లలు

### రైతులుఅప్రమత్తంగా ఉండాలన్న అధికారులు

ప్రజాభూమి, పులివెందుల(లింగాల)



లింగాల మండలం తాతిరెడ్డిపల్లెలోని మడుగు చేనుల సమీపంలో మంగళవారం పులి పిల్లలు సంచరిస్తున్నాయి. పులి పిల్లలు సంచరిస్తున్న వీడియోను అక్కడున్న రైతులు సెల్ ఫోన్ లో చిత్రీకరించారు. ఈ విషయం తెలుసుకున్న లింగాల తహసీల్దార్ ఈశ్వరయ్య,రేవిన్యూ ఇన్స్పెక్టర్ గంగాధర్ రెడ్డి, అటవీ శాఖ అధికారి మహబూబ్ బాషా అక్కడికి చేరుకొని అక్కడి ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు, ప్రజలు గాని ఎవరూ అటువైపువెళ్లకూడదని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. పులి పిల్లలు సంచరిస్తు దడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వారు కోరుతు న్నారు. ఈ విషయాన్ని ఫారెస్ట్ అధికారులు అవి పులి పిల్లలేనని ధృవీకరించారు. వాటిని పట్టుకోవడానికి అధికారులు అక్కడ చేరుకున్నట్లు సమాచారం.

## ఉచిత ల్యాండ్ సర్వేయర్ శిక్షణకు ధరఖాస్తుల ఆహ్వానం

ప్రజాభూమి పులివెందుల



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎస్ ఈఈడిఏపి సహకారంతో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ఎన్ ఎ సి పులివెందుల, కడప జిల్లా వారు రాష్ట్రం లోని గ్రామీణ నిరుద్యోగ యువత కు స్కిల్ కాలేజ్ ద్వారా ల్యాండ్ సర్వేయర్ వృత్తి విద్యా కోర్సు నందు ఉచిత శిక్షణ అందిస్తున్నారు. ఇంటర్మీడియట్ ఐటిఐ, డిప్లొమా చదివిన అభ్యర్థులకు నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ఎన్ ఏ సి సంస్థ నందు ఎంపిక ప్రక్రియ రుగుతుంది అని అసిస్టెంట్ డైరెక్టర్ రాకేష్ తెలిపారు. కావున ఆసక్తి కల అభ్యర్థులు డిసెంబరు 06 వ తేదీ లోపు హాజరు కాగలరు . సుమారు 120 రోజులపాటు శిక్షణ సమయంలో ఉచిత వసతి, భోజన సౌకర్యం కల్పించ బడును. శిక్షణ అనంతరం కేంద్ర ప్రభుత్వం సర్టిఫికెట్ ఇవ్వబడును అర్హతలను బట్టి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారు. యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు 99851 42155 , 9000517637 నంబర్ల కు సంప్రదించాలని ఆయన తెలిపారు.

## ఆత్మస్థైర్యంతో ముందుకు నడిచి అంగవైకల్యాన్ని జయించి స్ఫూర్తి ప్రదాతలుగా నిలవాలన్న ఎమ్మెల్సీ భూమిరెడ్డి

### దివ్యాంగులతో కలిసి కేక్ కట్ చేసిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా పులివెందుల పట్టణంలోని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి స్వగృహం లో కడప జిల్లా విభిన్న ప్రతిభావంతుల అధ్యక్షుడు మురళి,రాష్ట్ర ఉపాధ్య క్షుడు ఎర్రరెడ్డి వీరారెడ్డి లతో మంగళవారం కలిసి దివ్యాంగులు దినోత్సవ కేకును ఆయన కట్ చేసి వారికి అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ అంగవైకల్యం దేనికీ అడ్డురాదని, ఆత్మస్థైర్యంతో ముందుకు కదులుతున్న దివ్యాంగులకు సమాజంలో సమాన అవకాశాలు కల్పించడంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన అన్నారు, వీరికి ఎవరు సేవ చేసినా భగవంతుడికి సేవ చేసినట్లే అన్నారు. సమాజంలో అందరితో సమానంగా, సగౌరవంగా విభిన్న ప్రతిభావంతులు బతికేలా ప్రజా ప్రతినిధు లు, చారిటబుల్ ట్రస్టులు సేవాభావంతో పని చేయాలని ఆయన కోరారు.వారికి ఏ అవసరం వచ్చినా ఎప్పుడూ అండగా ఉంటానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోపులివెందుల అధ్యక్షుడు మధూరు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మెగా పిటిఎమ్ పేరుతో సెలవులు నిరాకరించడం సరికాదు: సెలవులలో కార్యాచరణ సమంజసం కాదు

### ఎస్టీయు రాష్ట్ర నాయకులు పి.రమణారెడ్డి,యు.సుబ్రమణ్యం

ప్రజాభూమి పోరుమామిళ్ల:

మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ సమావేశం దృష్ట్యా ఉపాధ్యాయులు సెలవులు పెట్టుకోవడానికి వీలు లేదంటూ డీఈవో ఆదేశాలు జారీ చేయడం సరికాదని ఎస్టీయు రాష్ట్రఅదనపు ప్రధాన కార్యదర్శి పి.రమణారెడ్డి, సిపియస్ రాష్ట్రకమిటీ కన్వీనర్ యు.సుబ్రమణ్యం లు పేర్కొన్నారు.మంగళవారం సాయంత్రం పోరుమామిళ్లలోని ఎస్టీయు భవన్ నందు రీజనల్ కన్వీనర్ వి.వి.క్రిష్టారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో రమణారెడ్డి, సుబ్రమణ్యం లు మాట్లాడుతూ విద్యాశాఖ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ మంచి కార్యక్రమం అని,ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడానికి ఉపాధ్యాయులంతా మానవంత కృషి చేస్తామని,అయితే శనివారం సమావేశం పూర్తయ్యే వరకు ఉపాధ్యాయులెవరూ సెలవులు పెట్టుకోవడానికి వీల్లేదంటూ డిఇవో ఆంక్షలు విధించడం సరికాదన్నారు.ఈ సాకుతో ఎంతటిఒటు సెలవులు మంజూరు చేయకుండా నిరాకరించడం తగదన్నారు. అనారోగ్యం,అత్యవసర పరిస్థితులు, కుటుంబ పనుల నిమిత్తం ఇబ్బందిపడే వారు క్యాజువల్ లీవులు పెట్టరాదని చెప్పడం సమంజసం కాదన్నారు. బోధనతో పాటు ప్రభుత్వం చేపట్టే అన్ని రకాల కార్యక్రమాలు సజావుగా సాగడానికి తాము అహర్నిశలు కష్టపడుతున్నామని, అటువంటపుడు తమ హక్కులను కాలరాసే విధంగా విద్యాశాఖ అధికారులు వ్యవహరించడం మానుకోవాలన్నారు. రాష్ట్ర ఉన్నతాధికారుల నుండి ఎలాంటి






ఆదేశాలు లేనప్పటికీ సాధారణ సెలవులు పది శాతానికి మించి మంజూరు చేయడం కుదరదు అంటూ ఆంక్షలు విధించడం తగదన్నారు. అదేవిధంగా విద్యాశాఖ పదవతరగతి విద్యార్థుల కోసం ప్రకటించిన వందరోజుల కార్యాచరణ ప్రణాళిక ఉపాధ్యాయులను,విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసేదిగా ఉందన్నారు.సెలవురోజులలో,పండుగరోజులలో కూడా అందరూ హాజరుకావాలనడం ఏంటని విమర్శించారు. పనిదినాలలో మాత్రమే ఈ కార్యాచరణ అమలు జరిగేలా మార్పులు చేయాలన్నారు.లేనిపక్షంలో కార్యాచరణను బహిష్కరిస్తామన్నారు.ఇలాంటి కార్యక్రమాలు రూపొందించేటపుడు సంఘాల అభిప్రాయాలను పరిగణనలోనికి తీసుకుని రూపొందించాలన్నారు. గత ప్రభుత్వం కంటే యాప్ల భారం ఎక్కువ కావడంతో ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.బోధనేతరపనులనుండి ఉపాధ్యాయులను పూర్తిగా మినహాయించాలన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రకౌన్సిలర్ చంద్రహాసరెడ్డి, మండల శాఖల ప్రధానబాధ్యులు వెంకటరెడ్డి, జయరామిరెడ్డి,సీనియర్ నాయకులు బి.సుబ్బారెడ్డి, కస్తూరి శ్రీనివాసులు,మూల రామక్రిష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంగవైకల్యం ఉందని కుంగిపోవద్దు పట్టుదలతో ప్రయత్నిస్తే ఏదైనా సాధించవచ్చు

### స్ఫూర్తిదాయకం....హరినాథ రెడ్డి జీవితం.. పుట్టుకతో అంగ వైకల్యం ఉన్న జీవితంలో విజయాలు సాధిస్తున్నారు..

ప్రజా భూమి ఒంటిమిట్ట:

పుట్టుకతో అంగ వైకల్యం ఉన్న జీవితంలో విజయాలు సాధిస్తున్నారు. ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతూ సకలాంగులకు స్ఫూర్తినిస్తున్నారు... మంగళవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని ఉపాధ్యాయ వృత్తిలో రాణిస్తున్న దివ్యాంగ ఉపాధ్యాయుడు నల్లగొండ హరినాథ్ రెడ్డి పై ప్రత్యేక కథనం...పట్టుదలతో టీచర్ వృత్తిని చేపట్టిన దివ్యాంగ రైతు బిడ్డ, ఒంటిమిట్ట మండలం, మంటపంపల్లి పంచాయతీ , పోలుబుచ్చయ్య గారి పల్లి గ్రామంలో నల్లగొండ. నరసింహారెడ్డి నల్లగొండ .సుబ్బ రత్నమ్మ దంపతులకు నలుగురు సంతానం . రెండవ సంతానం నల్గొండ హరినాథ్ రెడ్డి. చిన్నప్పుడు మూడు సంవత్సరాల లేత వయసులో పోలియో వ్యాక్సిన్ వికటించి రెండు కాళ్లు చలనం లేకుండా పోయినవి. ప్రకృన మరో మనిషి సహాయం ఉంటే తప్ప నడవలేని స్థితి. అయినా అధైర్య పడలేదు.





చదువుల కొనసాగించారు. తల్లిదండ్రుల ప్రోత్సాహము తో కష్టపడి డిగ్రీ , బీఈడీ, వరకు చదివారు. 2006 సంవత్సరంలో డీఎస్సీ రాసి పట్టుదలతో టీచర్ పోస్టు సంపాదించి, పట్టుదల ఉంటే అంగవై కల్యం దేనికి అడ్డు రాదని నిరూపించారు. ఆకేపాటి ఫౌండేషన్ నుంచి ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డును అందుకున్నారు. ఉపాధ్యాయ వృత్తి లో 16 సంవత్సరాలు పూర్తి చేసుకున్నారు. ఏ పాఠశాలలో పనిచేసిన సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు మంచి విద్యను బోధిస్తూ భావిభారత పౌరులుగా తీర్చిదిద్దుతున్నాడు. ఈ దివ్యాంగ ఉపాధ్యాయుని జీవితం అంగ వైకల్యంతో తమను తాము చిన్నచూపు చూసుకొనే ఎందరో దివ్యాంగులకు స్ఫూర్తిదాయకము.

అంగవైకల్యం ఉందని నిరుత్సాహ పడవద్దు వైకల్యం అనేది శరీరానికి తప్ప మనసుకు ఆలోచనకు కాదని నిరూపించాలని ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగ టీచర్ హరినాథ్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. పెద్దకొత్తపల్లి ప్రాథమిక పాఠశాలలో లూయిస్ బ్రెయిలీ హెలెన్ కెల్లర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ దివ్యాంగులు వారి అవయవాల్లో పాలను లోపాలుగా భావించి అధైర్య పడాల్సిన అవసరం లేదని సాధించాలన్న తపన ఉంటే అంగవైకల్యం అడ్డు రాదని సూచించారు లూయి బ్రెయిలీ హెలెన్ కెల్లర్ స్టెఫెన్ హాకింగ్ నీకే ముని ఐస్ లకోజి నజీవా రాజ్ శర్మ ,లాంటి శాస్త్రవేత్తలు మేధావులు రచయితలు కవులు కళాకారులు ఇలాంటివారిని ఆదర్శంగా తీసుకోవాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేంద్రప్రసాద్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బీసీ గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి

### పిల్లలతో భోజనం వడ్డించవద్దని సిబ్బందికి మందలింపు

ప్రజాభూమి, పులివెందుల



పట్టణంలోని మహాత్మ జ్యోతిరావ్ పూలే బీసీ గురుకుల పాఠశాలను శాసనమండలి సభ్యుడు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి మంగళవారం మధ్యాహ్నం ఆకస్మికంగా తనిఖీ చేశారు .సహచర విద్యార్థినులతోనే పిల్లలకు భోజనము వడ్డించటం చూసి ఇది పద్ధతి కాదు ,సంబంధిత సిబ్బందితో వడ్డించాలని సిబ్బందిని ఆదేశించారు. అవసరమైతే టీచర్లు వడ్డించాలని సూచించారు. పాఠశాల విద్యా ర్థులను మధ్యాహ్న భోజనం నాణ్యత గురించి విచారించారు .విద్యార్థినులు, టీచర్లు పాఠశాల అసౌకర్యంగా ఉందని ,త్వరితగతిన తొండూరు లో వున్న భవనాలను పూర్తిచేయించాలని భూమిరెడ్డి ని కోరారు .ఇటీవలనే మంత్రి సవితమ్మ దృష్టికి విషయాన్ని తీసుకుపోవడం జరిగిందని వచ్చే జూన్ కల్లా పనులు పూర్తి చేసి స్కూల్ ను తొండూరు లోకి మారుస్తామని మంత్రి హామీ ఇచ్చారని అయన తెలిపారు.హాస్టల్ గదుల ను ,టాయిలెట్స్ ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.తమ వేతన సమస్యలను పరిష్కరించాల ని టీచర్లు కోరగా మంత్రి లోకేష్ దృష్టి కి తీసుకెళ్తానన్నారు .మున్సిపల్ కమిషనర్ తో మాట్లాడి అన్ని సమస్యలను తీసుకుపోయామని వచ్చే మార్చిలో అన్ని ఆర్థికపరమైన సమస్యలన్నిటిని పరిష్కరి స్తామని ఆయన హామీ ఇచ్చారని ఆయన వారికి తెలిపారు .పిల్లలను మీ కుటుంబ సభ్యులుగా చూసుకోవాలని ,ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తేవాలని అయన టీచర్లకు సూచించారు. తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు గంగిరెడ్డి,వెంకటేశ్వర్రెడ్డి, జ్ఞానేశ్వర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన బిటెక్ రవి

ప్రజాభూమి, పులివెందుల



అనారోగ్య కారణాలతో ఇబ్బందులకు గురై ఆపద లో ఉన్నవారికి అన్ని విధాలా కూటమి ప్రభుత్వము అండగా ఉంటుందని పులివెందుల టిడిపి ఇంచార్జ్ బిటెక్ రవి పేర్కొన్నారు.మంగళవారం పులివెందుల పట్టణంలో తెలుగుదేశం కార్యాలయం లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్దిదారులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ మొత్తం 25 లక్షల రూపాయలు విలువైన చెక్కులు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో లింగాల మండల టీడీపీ అధ్యక్షులు విశ్వనాథ రెడ్డి, అజ్జుగుట్టు అమర్నాథ్ రెడ్డి, తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం స్మగ్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలి

### పులివెందుల నియోజకవర్గం రేషన్ స్మగ్లర్లకు అడ్డా

### ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి

ప్రజాభూమి పులివెందుల




పులివెందుల నియోజకవర్గంలో రేషన్ బియ్యం అక్రమ రవాణాకు కేంద్రంగా నిలిచింది,రేషన్ కార్డుదారులకు అందాల్సిన బియ్యం పక్కదారి పడుతున్నాయని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా పులివెం దుల అనంతపురం జిల్లా సరిహద్దులో ఉండటం తో ముదిగుబ్బ మీదుగా అక్రమరవాణాకు,బియ్యం నిల్వలకు వీలుగా ఉంటుందని పులివెందుల నియోజకవర్గాన్ని అడ్డాగా స్మగ్లర్లు మార్చుకున్నా రన్నారు . 2019 నుంచి గత ప్రభుత్వ కాలంలో ఎవరైతే స్మగ్లింగ్ పాల్పడ్డారో ఇప్పుడు కూడా వారే వ్యాపారం చేస్తున్నారన్నారు. అంటే వీరు ఎంత శక్తివంతులుగా ఉన్నారో అర్థమవుతుంది అని ఒక్క పులివెందుల నియోజకవర్గం లోనే స్మగ్లర్లు ప్రతినెల కోటి రూపాయలు ఆర్జిస్తున్నారు అన్నారు. ముఖ్యంగా సత్యసాయి జిల్లా, ముదిగుబ్బకు చెందిన వైయస్సార్సీపి నాయకుడు మిత్రమ నాయుడు, వేంపల్లి మండలానికి చెందిన ఒక వైయస్సార్సీపి మాజీ ప్రజా ప్రతినిధి,ముదిగుబ్బకు చెందిన శ్రీరామ్ నాయక్ ఈ రేషన్ బియ్యం దందా లో కీలక పాత్ర పోషిస్తు న్నారన్నారు. ఈ స్మగ్లర్ల విషయం అధికారి యంత్రాంగానికి తెలిసినా చిన్న చిన్న కేసులు పెట్టి వదిలివేయడం జరిగిందన్నారు . ఈ బియ్యం స్మగ్లర్లు పులివెందులలోనే కాకుండా కమలాపురం, జమ్మలమడుగు, రాయచోటి, ప్రొద్దు టూరు ప్రాంతాల నుంచి కూడా బియ్యాన్ని సేకరించి పులివెందుల కేంద్రంగా వ్యాపారం చేస్తున్నారన్నా రు.స్మగ్లర్ మిత్రమ నాయుడు సేకరించిన రేషన్ బియ్యం ఇటీవల 05-11-2024 నాడు పులివెందుల లో విజిలెన్స్ అధికారుల తనిఖీలో బియ్యం స్మగ్లర్లు దొరకడం జరిగింది అన్నారు. ఆ కేసు విషయమై కూడా పలు అనుమానాలు ఉన్నాయి అన్నారు. 12-02-2022 నాడు వేంపల్లిలో వైయస్సార్సీపి నాయకుని పై కూడా ఈస్మగ్లింగ్ పై 120%6% కేసు కూడా నమోదు చేయడం జరిగింది అన్నారు. అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకో వాలని కలెక్టర్, జాయింట్ కలెక్టర్,ఎస్పి, ఎస్పీ విజిలెన్స్, ఏ.ఎస్.పి విజిలెన్స్, అధికారులకు లేఖ ద్వారా పంపించడం కూడా జరిగిందన్నారు. అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని అలాగే పులివెందుల నుంచి అనంత పురం జిల్లా సరిహద్దుల్లో నిఘ పెంచాలని, పులివెందుల నియో జకవర్గంలో ఉన్న రైస్ మిల్లులు, గోదాములు నిరంతరం అధికారులు నిఘా పెట్టాలన్నారు. అక్రమార్కుల విషయం తెలిసిన చర్యలు చేపట్టని అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని ఆయన లేఖలో అధికారులను కోరారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ ఎన్ సి డి సర్వే త్వరగా పూర్తి చేయాలి

### జిల్లా వైద్య శాఖఅధికారి నాగరాజు

ప్రజా భూమి ముద్దనూరు

స్థానికప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య అధికారి నాగరాజు మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఎన్ సి డి సర్వే త్వరగా పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. ఆశా కార్యకర్త ల సమావేశానికి ఆకస్మికంగా ఆయన హాజరయ్యారు. ఆసుపత్రి ఆవరణం ఆసుపత్రి పరి సరాలను పరిశీలించారు. ఆసుపత్రి లోప ల ఐ ఈ సి మెటీ రియల్ ను పరిశీలించి ఇతర రికార్డ్స్ ను తనిఖీ చేశారు. ఆసుపత్రి లో జరిగే కాన్పుల విషయం గురించి వైద్యా ధికారులు కంప్యూ శ్రీకాంత్ ను అడిగి తెలుసు కొన్నారు. ఏ యన్ యమ్స్ ఆశా కార్యకర్తలు య న్ సి డి సర్వే లో రోజు కు ఏడు కుటుంబాల ను సర్వే చేయాలని, ఆన్ లైన్ లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని ఆదేశించారు. మండలం లోని 30 సంవత్సరాలు ఆయుష్మాన్ఆరోగ్య మందిరాల పరిధిలో ని ప్రజలు క్యాన్సర్ పరీక్షలు చేయించు కొనేలా ప్రజలను చై తన్య వంతులను చేయాలని ఏ యన్ యం లకు, ఆశా కార్యకర్తలను



ఆదేశించారు. అలాగే యన్ సి డి కార్యక్రమం విజయవంతం చేయాలని తెలిపారు. ఏ ఒక్కరూ అశ్రద్ధ చేయ వద్దన్నారు. వర్షాలు పడుతు న్నందున వైరల్ జ్వరాలు వచ్చే అవకాశం ఉన్నందున వైద్య సిబ్బంది తగిన జాగ్రత్త లు తీసుకోవాలన్నారు. అభా ఐడిలను పెంచాలని, ప్రస్తుతం 41శాతం మాత్రమే చేశారని కావున వెంటనే అభా ఐడి ల పైన దృష్టి పెట్టాలని దానిని 60లేదా 70శాతం పెంచాలని అన్నారు. స్కూల్ హెల్త్ ప్రోగ్రాం లో అన్ని పాఠ శాలలు, జిల్లాపరి షత్ హై స్కూల్, ఎయి డెడ్ పాఠ శాలల విద్యార్థిని, విద్యార్థులకు స్క్రీనింగ్ పరీక్షలు పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధి కారులు షేక్ కంప్యూ శ్రీకాంత్, జిల్లా అసిస్టెంట్ మలేరియా అధికారి (%్రాగామీ%)వెంకట రెడ్డి, ఖాజా మొహిద్దీన్,ఇతర జిల్లా అధికారులు, హెల్త్ సూపర్ వైజర్స్ శోభా కుమారి, రామారావు, హెల్త్ అసిస్టెంట్ ఓబులేష్, వైద్యసిబ్బంది, యం యల్ హెచ్ పీ లు, ఆశా కార్యకర్తలు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## రథం మరమ్మత్తు కు రమానందన్ రూ.1.50 లక్షల వితరణ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం లో ప్రసిద్ధిగాంచిన అది పురాతనమైన పేట వేంకటరమణస్వామి దేవాలయ రథం మరమ్మత్తులకు లేపాక్షి దుర్గాలయ ట్రస్ట్ చైర్మన్ కరణం రమానందన్ వితరణ అందించారు. రథం మరమ్మతులకు గురైన విషయాన్ని తెలుసుకున్న ఆయన తన వంతు సహాయంగా రూ.1,50,116/- విరాళాన్ని మంగళవారం అందజేశారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి నరసింహ మూర్తి,అర్చకులు రామాయణం, చరణ్, ఆలయ సిబ్బంది శివశంకర్ సమక్షంలో విరాళాన్ని అందించారు. కార్యక్ర మంలో భగీరథీ నవీన్,సూర్యనారాయణ, హనుమంతు తదితరులు పాల్గొన్నారు. రథం మరమ్మతులు చేయించేందుకు రమానందన్ ఆర్థిక సహకారం అందించడం పట్ల వారు కృతజ్ఞతలు తెలిపారు.

## పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించిన ఏవో కాత్యాయని

ప్రజా భూమి, పుట్లూరు.



పుట్లూరుమండలం లోని చింతకుంట మరియు కందికాపుల గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మండల వ్యవసాయాధికారిని కాత్యాయిని ఆద్వర్యంలో నిర్వహించడం జరి గింది. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ రబీ లో ప్రధానంగా సాగు చేసిన పప్పుశనగ పంటను పరిశీలించి. అక్కడక్కడ మొక్కలు ఎండిపోవడం గమనించారు. శాఫ్ అనే మందు ఎకరానికి 400 గ్రాముల చొప్పున పిచికారి చేసుకోవాలని రైతులకు తెలియజేసారు. అలాగే పప్పుశనగ పంటకు ఇన్సూరెన్స్ కట్టుకోవడానికి ఆఖరి తేది డిసెంబర్ 15 అని రైతులకు తెలియజేశారు.పంట వేసిన ప్రతి ఒక్కరైతు పంట నమోదు చేయించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏవోకాత్యాయిని , ఏ ఈ ఓ హరి, ఎంపీఈఓ లు సుమతి, సూర్య నారాయణరెడ్డి, నాగలింగేశ్వర్, రైతులు పాల్గొన్నారు.

## ముగ్గురు మద్యం విక్రేతలు అరెస్ట్
### -ద్విచక్ర వాహనాలు, కర్ణాటక మద్యం స్వాధీనం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం ఎక్సైజ్, ప్రొహిబిషన్ స్టేషన్ పరిధిలో ఆకస్మిక దాడులు నిర్వహించి ముగ్గురు కర్ణాటక మద్యం విక్రతలను అరెస్టు చేయడం తో పాటు వారి నుండి మూడు ద్విచక్ర వాహనాలు, కర్ణాటక మద్యం స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ లక్ష్మీ దుర్గయ్య తెలిపారు. ఇందుకు సంబంధించి ఆయన తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. హిందూపురం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల పరిగి మండలంలో ఆకస్మిక దాడులు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ దాడుల్లో కర్ణాటక మద్యం తరలిస్తున్న ఏ.వేలు, మారెప్ప, మారుతీలను అరెస్టు చేసి ద్విచక్ర వాహనాలు, 222 హైవార్డ్స్ విస్కీ కర్ణాటక రాష్ట్ర మద్యం స్వాధీనం చేసుకొని రిమాండ్ కు పంపినట్లు తెలిపారు. ఈ దాడుల్లో పుట్టపర్తికి చెందిన డి.టి.ఎఫ్.సిఐ హరికృష్ణ, ఎస్ఐలు పృథ్వీరాజ్, ఫరూక్, హెడ్ కానిస్టేబుళ్లు నరసింహ, కృష్ణయ్య,సతీష్, వెంకటేశ్వర్లు, కానిస్టేబుళ్లు ఆంజనేయులు, మల్లికార్జున,సుధాకరెడ్డి, శివ కుమార్, రవీంద్ర, కుమార్, విశాలాక్షి తదితరులు పాల్గొన్నట్లు సిఐ వివరించారు.

## వేరుశనగలో పంటకోత ప్రయోగాలు. ఏవో కాత్యాయని

ప్రజాభూమి, పుట్లూరు



పుట్లూరు మండలంలోని చింత కుంట గ్రామంలో వేరుశనగలో పంటకోత ప్రయోగాలు మంగళ వారం మండల వ్యవసాయధికారి కాత్యాయిని ఆద్వర్యంలో ప్రాథమిక కార్యకర్త (ఏ ఈ ఓ) హరి నిర్వహించడం జరిగింది. సాగుదారుడు రైతు సాంబ శివారెడ్డి పొలంలో 5మీటర్ల పొడవు, 5మీటర్ల వెడల్పులో పంటకోత చేపట్టగా నికర తూకం 2.850kg లు వచ్చింది.ఈ కార్యక్రమంలో ఏవో కాత్యాయిని, ఏ ఈ ఓ హరి, ఎంపీఈఓ సుమతి, నాగలింగేశ్వర్, సూర్య నారాయణరెడ్డి, వీఆర్ఏ నల్లప్ప మరియు రైతులు పాల్గొన్నారు.

## లేపాక్షి వీరభద్ర ఆలయంలో స్కానర్ ఏర్పాటు

**ఆలయంలో శేష వస్త్రాల లెక్కింపు.**

**ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం.**

**వీరభద్రాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ రమానందన్.**

ప్రజా భూమి ,లేపాక్షి



శిల్ప చిత్రకళలకు నిలయమైన లేపాక్షి వీరభద్రాలయంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ రామానందన్ మంగళవారం బ్యాంకు స్కానర్ ఏర్పాటు చేశారు. ఇకపై భక్తులు హుండీలోనే కాకుండా స్కానర్ ద్వారా కూడా వీరభద్రాలయానికి కానుకలను చెల్లించవచ్చు. గతంలో ఎన్నడూ లేని విధంగా స్కానర్ ఏర్పాటు చేయడం పట్ల పలువురు భక్తులు హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా దుర్గాదేవి అమ్మవారికి, వీరభద్ర స్వామికి వచ్చిన శేష వస్త్రాలైన చీరలు , పంచలను కూడా లెక్కించారు. 484 చీరలు, 197 పంచలు ఆలయంలో ఉన్నాయి. శేష వస్త్రాలు లెక్కింపు అనంతరం చైర్మన్ రమానందన్ మాట్లాడుతూ, తాను చైర్మన్గా బాధ్యతలు స్వీకరించి దాదాపు ఏడాది కాలం గడచిందన్నారు. ఏడాది కాలంలో ఆలయానికి పర్యాటకుల సంఖ్య పెంచేందుకు తన వంతు కృషి చేశానని పేర్కొన్నారు. అదేవిధంగా గత ఏడాది శివరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిపించామన్నారు. దసరా ఉత్సవాలను కూడా భక్తజన సందోహం మధ్య న కన్నుల పండుగగా సాగిందన్నారు. ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు తాను కృషి చేస్తానని రమానందన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి నరసింహమూర్తి, ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీనరసింహ శర్మ, శ్రీనివాస్ కుమార్ , దేవాదాయ శాఖ సహాయకులు మల్లికార్జున, పాల్గొన్నారు.

## బాబు షూరిటీ - వీరబాదుడు గ్యారెంటీ

**- రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలు ఉపసంహరించుకోవాలి.**

**తాసిల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిరసన**

**- తాసిల్దార్‌కి వినతి పత్రం సమర్పించిన మండల సిపిఐ కార్యదర్శి డి పెద్దయ్య.**

ప్రజాభూమి, పుట్లూరు.




పొట్లూరు మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం నందు మంగళవారం సిపిఐ మండల కార్యదర్శి డి పెద్దయ్య అధ్యక్షతన తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించడం జరిగినది. ఈ సందర్భంగా పెద్దయ్య మాట్లాడుతూఎన్నికలకు ముందు చార్జీలు పెంచనని ప్రజలకు వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చాక ఆ హామీని తుంగలోకి తొక్కిన చంద్రబాబు ఆరు నెలల్లో వరుసగా రెండుసార్లు ట్రూ అప్ చార్జీల పేరిట వడ్డన చేసారనీరెండోసారి 9412 కోట్లు కరెంటు చార్జీల పెంచి ప్రజల పైన ఈ ఆరు నెలల్లోనే 15,485.36 కోట్ల భారం మోపారు.ప్రజలను మోసం చేయడంలో బాబు బ్రాండ్ అంబాసిడర్ అధికారం చేపట్టగానే బాదుడే బాదుడు మొదలు పెట్టినటిడిపి కూటమి ప్రభుత్వం ఒక విఫల ప్రభుత్వం ,సూపర్ సిక్స్ హామీలతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు మరోసారి తన మార్కు నయవంచనతో తాను ఇచ్చిన హామీలను తూట్లు పొడుస్తూ మరోసారి ప్రజలు నడ్డి విరిచాడు.ఎన్నికల సమయంలో చెప్పిన బాబు షూరిటీ ఏమో గాని ప్రజలకు బాదుడు గ్యారెంటీ అన్నట్లుగా పరిస్థితి తయారయింది. ఎన్నికల ప్రచారంలో విద్యుత్ చార్జీలు తగ్గిస్తానని ఊరువాడ ప్రచారం చేసిన కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచబోమని ట్రూ అప్ చార్జీలు కూడా ఎత్తేస్తామని నాడు బీరాలు పోయిన బాబు కూటమి సర్కారు అధికారంలోకి రాగానే ఎడా పెడా చార్జీలతో వీరబాదుడు కార్యక్రమానికి శ్రీకారం చుట్టి అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే రెండోసారి ట్రూఫ్ ఆఫ్ చార్జీల భారం మోపారు.తాజాగా 9412. కోట్ల ఇందన సర్దుబాటు చార్జీలను ప్రభుత్వం ప్రజల నుంచి వసూలు చేయనుంది అని దీని ద్వారా ప్రతి యూనిట్ 0.92 అదనపు భారం ప్రజలపై పడుతుంది. డిసెంబర్ వినియోగం నుంచే అంటే వచ్చే ఏడాది జనవరి నుంచి ప్రభుత్వం ఈ చార్జీలు వసూలు చేస్తుంది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి ఆమోదం తెలిపింది ఇప్పటికే కూటమి ప్రభుత్వం దీపావళి పండగకే రాష్ట్ర ప్రజలపై 6072.86 కోట్ల భారం వేసింది. ఆ చార్జీలను యూనిట్ కు 1.27 చొప్పున నవంబర్ నెల నుంచి వసూలు చేస్తున్నారు. తాజా




చార్జీల కలిపి జనవరి నుంచి యూనిట్ కి రూ 2.19 అదనంగా వినియోగదారులు చెల్లించాల్సి వస్తుంది.ఎన్నికలకు ముందు చంద్రబాబు విద్యుత్ ఛార్జీల విషయంలో ప్రజలకు హామీ ఇచ్చాడు అవసరమైతే గతంలో పెంచినవి కూడా తగ్గిస్తామని చెప్పాడు ఊరువాడ ప్రజలను నమ్మించారు.పులివెందుల కడప టిడిపి మహానాడు లోనూ ,ఆగస్టులో కార్యకర్తలతో జరిగిన టెలికాన్ఫరెన్స్ లోను, పెద్దాపురంలోనూ, వైజాగ్ రీజనల్ డాక్యుమెంట్ విడుదల సమయంలోనూ ఇదే విషయం పదే పదే చెప్పి ఇప్పుడు మాట తప్పుతున్నారు .అందుకే బాబు షూరిటి వీరబాదుడకు గ్యారెంటీ అని. ప్రజలపై వేసే భారాన్ని వెంటనే తగ్గించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా కోరుతూ తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగినది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్షులు, సి పెద్దిరాజ, డిహెచ్పిఎస్ మండల అధ్యక్షుడు,పెద్దన్న, చేతి వృత్తిదారుల సంఘం మండల అధ్యక్షుడు, పి ,ఓబుళపతి తక్కలపల్లి శాఖ కార్యదర్శి కె, బాలు, శివ, సురేంద్ర, దేవరాజు, నారాయణ, ఆదెన్న యాదవ్, నడిపి నారాయణ, లక్ష్మన్న, బాలన్న, రాజు, నారాయణమ్మ, పెద్దక్క, ఓబులమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## అంగవైకల్యం లక్ష్యసాధనకు అడ్డుకారాదు..
### -ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకల్లో జూనియర్ సివిల్ జడ్జి రాజ్యలక్ష్మి

ప్రజాభూమి, హిందూపురంటౌన్




ప్రస్తుత సమాజంలో దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణిస్తుండడం ఎంతో గర్వించదగ్గ విషయమని జూనియర్ సివిల్ జడ్జి రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. అంగవైకల్యం లక్ష్యసాధనకు ఏమాత్రం అడ్డుకారాదని సూచించారు. మంగళవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని ఎంజీఎం ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న భవిత కేంద్రంలో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె పాల్గొన్నారు. ఎంఈఓ గంగప్ప అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తొలుత కేక్ కట్ చేసి దివ్యాంగ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం న్యాయమూర్తి మాట్లాడుతూ, దివ్యాంగుల పట్ల అందరూ ప్రేమాభిమానాలతో మెలగాలన్నారు. దివ్యాంగుల పట్ల జాలితో కాకుండా వారిలో ఉన్న నైపుణ్యం పెంపొందించుకునేలా ప్రోత్సహించాలన్నారు. ఎంతోమంది దివ్యాంగులు తమ తమ రంగాల్లో రాణిస్తూ ఉన్నత స్థాయిలో ఉన్నారని పేర్కొన్నారు. అంధుడైన బ్రెయిలీ తన నైపుణ్యంతో ప్రత్యేక లిపిని ఆవిష్కరించడం ఎంతో గర్వకారణమన్నారు. ముఖ్యంగా దివ్యాంగ తల్లిదండ్రులు వారి పిల్లల పట్ల బాధ్యతాయుతంగా మెలుగుతూ జాగ్రత్తగా ఆరోగ్యం, చదువుపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. విభిన్న ప్రతిభావంతుల కోసం ప్రత్యేక హక్కులు ఉన్నాయని, వాటిపై అవగాహన పెంచుకుని సద్వినియోగం చేసుకోవాలని న్యాయమూర్తి రాజ్యలక్ష్మి సూచించారు. మండల విద్యాశాఖ అధికారి గంగప్ప మాట్లాడుతూ, దివ్యాంగులు వివిధ రంగాల్లో విభిన్న ప్రతిభావంతులుగా తమ సేవలను అందిస్తున్నారని పేర్కొన్నారు. విభిన్న ప్రతిభావంతుడైన సంజీవ శర్మ గణితంలో అవధానం నిర్వహించడం గొప్ప విషయమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దివ్యాంగుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలు చేయడం జరుగుతుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా స్థానిక భవిత కేంద్రంలో శిక్షకులు అంగవైకల్యం, బుద్ధిమాంద్యం కలిగిన దివ్యాంగులను తీర్చిదిద్దుతున్న పట్ల అభినందించారు. అనంతరం దివ్యాంగ విద్యార్థులకు లోక్ అదాలత్ ఆధ్వర్యంలో నీటి వాటిళ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సామ్రాజ్యం, కౌన్సిలర్ డిఈ రమేష్ కుమార్, ప్రభుత్వ న్యాయవాది జి.శ్రీనివాసరెడ్డి , న్యాయవాది రత్నకుమార్, లోక్ అదాలత్ శారద, భవిత కేంద్రం శిక్షకులు లలిత, నందిని తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ప్రజలకు అందుబాటులో ఉండని విద్యుత్ అధికారిపై చర్యలు తీసుకోండి
### -ఎంపీడీవో విజయలక్ష్మి వినతిపత్రం అందించిన పుల్లలరేవు రైతులు ప్రజలు


ప్రజాభూమి, రాప్తాడు



మండలంలో విద్యుత్ సమస్యలతో గ్రామాల రైతులు, ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని వారి సమస్యలను చెప్పుకోవడానికి మండలంలోని విద్యుత్ కేంద్రానికి వస్తే విద్యుత్ ఏ ఈ శివ ప్రసాద్ నాయుడు అందుబాటులో లేకుండా ఉన్నారని కనీసం ఫోన్లో సమాచారం ఇచ్చేందుకు కూడా అందుబాటులోకి రాలేదని దీనివల్ల ప్రజలు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఏ ఈ పై చర్యలు తీసుకోవాలని మండలంలోని పుల్లలరేవు గ్రామానికి చెందిన రైతులు ప్రజలు మంగళవారం ఎంపీడీవో విజయలక్ష్మికి వినతి పత్రాన్ని అందించారుఈ సందర్భంగా పుల్లలరేవు గ్రామ రైతులు ప్రజలు మాట్లాడుతూ గ్రామాల్లో రైతులకు విద్యుత్ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని వాడిని పరిష్కరించేందుకు ఉన్నతఅధికారులు,ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని విన్నవించారు . అదేవిధంగా సిటీ కేబుల్ కు సంబంధించి విద్యుత్ స్తంభాల మీదుగా గ్రామాలకు వెళ్లిన తీగలకు చలనాలు కట్టాలని లేనిపక్షంలో సిటీ కేబుల్ వైర్లను తొలగిస్తామని గ్రామాల్లోనే సిటీ కేబుల్ నిర్వహకులను ఇబ్బం దులకు గురి చేస్తున్నాడని డిష్ నిర్వాహకులు వారి యాజమాన్యాలతో సంప్రదించి చలానా కడతామని తెలిపిన వారికి అధిక మొత్తంలో డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాడని లేకపోతే తీగలు తొలగిస్తామని ఇబ్బందులకు గురి చేస్తున్నాడని గ్రామస్తులు తెలిపారు. ఇలాంటి వారిపై ఉన్నత అధికారులు వెంటనే చర్యలు తీసుకుని గ్రామాల్లోని రైతులు ప్రజలకు మెరుగైన సేవలు అందించే అధికారులు నియమించాలని కోరారు . ఈ కార్యక్రమం లో పులలరేవు గ్రామ ప్రజలు రైతులు గోపాల్ ,అక్కులప్ప ,జగన్మోహన్ రెడ్డి , నరేంద్ర ,స్వామి , కృష్ణయ్య ఇతర రైతులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటాం -జిల్లా ఎస్పీ జగదీష్

ప్రజాభూమి, రాప్తాడు



జాతీయ రహదారిపై బ్లాక్ స్పాట్ ను గుర్తించి ప్రమాదాలు నివారణకు చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ జగదీష్ అన్నారు మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక జాతీయ రహదారి వద్ద ప్రమాదాలు జరిగే ప్రదేశా లను జిల్లా ఎస్పీ జగదీష్, ఆర్టిఏ అధికారులు పరిశీలించారు . ఈ సందర్భంగా వారు జాతీయ రహదారిపై మలుపుల వద్ద , చౌరస్తాల వద్ద తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని వాటిని దృష్టిలో ఉంచుకొని రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ప్రమాదాలను నివారించేందుకు కృషి చేస్తామని తెలిపారు అదేవిధంగా డ్రోన్లతో నేరాలను నియంత్రించేందుకు కృషి చేస్తున్నామని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రోన్లతో పర్యవేక్షిస్తామని సూచించారు ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి వెంకటేశ్వర్లు, డిటిసి వీర్రాజు , ఎన్ వి ఐ మనోజ్ రెడ్డి , ఎన్ హెచ్ ఐ డి ఈ చంద్రశేఖర్ రెడ్డి, సిఐ శ్రీ హర్ష సిబ్బంది పాల్గొన్నారు

## తాడిమర్రిలో ప్రత్యేక గ్రీవెన్స్ కు అనూహ్య స్పందన



ప్రజాభూమి, ముదిగుబ్బ(తాడిమర్రి)

ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కరించేందుకు మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు మంగళవారం తాడిమర్రిలో ప్రత్యేక గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రంలోని గ్రామ సచివాలయములో జరిగిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి పలు శాఖల మండల అధికారుల తోపాటు సచివాలయ సిబ్బంది, మంత్రి సత్యకుమార్ కార్యాలయ సిబ్బంది పాల్గొని ప్రజల సమస్యలు తెలుసుకొన్నారు. ఈకార్యక్రమానికి విశేషమైన స్పందన లభించింది. కూలీలు, రైతులు, చేతివృత్తుల వారు, వీధి వ్యాపారులు ఎక్కువగా హాజరై వారి సమస్యలపై వినతులు అందజేశారు. ఈప్రాంతంలోని సమస్యలన్నీ ఏకకాలంలో తమ దృష్టికి వచ్చాయని వీటన్నిటినీ త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామనిమంత్రి కార్యాలయ ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కరించేందుకే మంత్రి ఈకార్యక్రమంనిర్వహించేలా అధికారులు ఆదేశాలు ఇచ్చారన్నారు. గ్రీవెన్స్ డే కార్యక్రమం ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలు త్వరితంగా అందించడం, సమస్యలను నేరుగా సచివాలయంలో ఉన్న అధికారులతో పరిష్కరించడం కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని చెప్పారు. ప్రజల నుంచి వచ్చిన అభ్యర్థనలు, వినతులకు అత్యంత ప్రాముఖ్యత ఇచ్చి వాటి పరిష్కారానికి తగిన చర్యలుతీసుకోవడం జరుగుతోందన్నారు. ఈకార్యక్రమంలో మండలస్థాయి అధికారులు, సచివాలయాల సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కి వినతి పత్రం సమర్పించిన బిజెపి అసెంబ్లీ కో కన్వీనర్ కుందు శ్రీనివాసులు రెడ్డి



ప్రజా భూమి పుట్లూరు.

ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కి మంగళవారం భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ రెడ్డి వినతిపత్రం సమర్పించడం జరిగినది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శింగనమల నియోజకవర్గంలో ఉన్న రైతులు రబీ పంట వేశారు. వారం రోజులుగా వాతావరణం సరిగ లేక పంటలు అక్కడక్కడ శనగ పంటలు చనిపోవడం జరిగినది. వేరుశనగ మరియు టమోటా , ఉద్ది ,కంది, పెసర , మినుము పంటలు వాతావరణ ప్రభావం వలన అధిక క్రిమిసంహారక మందులు కొట్టాల్సిన పరిస్థితి ఏర్పడినది. రైతుకు ఆర్థిక భారంగా మారిన ఈ పంటలను రాష్ట్ర ప్రభుత్వమే ఇన్సూరెన్స్ రెవన్యువల్ చేసి అన్ని పంటలకు ఇన్సూరెన్స్ వర్తించే విధంగా చేయాలి. అలాగే చాలామంది పేదలకు ఇల్లు పట్టాలు లేవు. వారికి ఇళ్ల పట్టాలు ఇచ్చి ,ఇల్లు మంజూరు చేయించవలసిందిగా కోరడం జరిగినది. మరియు పుట్లూరు మండలంలోని హై స్కూల్ ,మోడల్ స్కూల్ ,కస్తూర్బా స్కూల్ కి పోయే దారిలో హెచ్ఎల్ సీ కెనాల్ మీద ఉన్న బ్రిడ్జిని పునః నిర్మించవలసిందిగా, అలాగే నార్పల మండలంలో బొంద లేడు బైపాస్ మార్గంలో ఉన్న, గూగుడు దారిలో ఉన్న హెచ్ ఎల్ సి కాలువ మీద ఉన్న, బ్రిడ్జిని డబుల్ బ్రిడ్జిగా నిర్మాణం చేయాలని ఎమ్మెల్యేని భారతీయ జనతా పార్టీ నాయకులు కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు రాంరెడ్డి నర్సింహారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు రామ శేఖర్ రెడ్డి మూలి హరినాథ్ రెడ్డి, బొంత రామాంజనేయరెడ్డి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

v Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677